జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 11 అక్టోబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 215 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , భాద్రపద మాసము , తిథి: అమావస్య - 21:20:56 వరకు నక్షత్రంహస్త - 21:42:57 వరకు కరణంచతుష్పాద - 09:25:49 వరకు, నాగవ - 21:20:56 వరకు పక్షంకృష్ణ యోగంఐన్ద్ర - 22:01:52 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


### ఏసీబీ వలలో అవినీతి తిమింగలం

**సస్పెన్షన్ అయినా మారని తీరు**

**వెలుగులోకి 40 కోట్ల అక్రమార్జన**

**7 చోట్ల ఏసీబీ మెరుపు దాడులు**

హైదారాబాద్, అక్టోబర్ 10(ప్రజాజ్యోతి): పేదల కడుపు నింపాల్సిన పౌర సరఫరాల శాఖలో ఉంటూ అక్రమార్జనతో అపర కుబేరుడిగా మారిన

మిగతా 2లో..

### ఎన్వోసీ నిబంధనల్లో కీలక సవరణలు

హైదారాబాద్, అక్టోబర్ 10(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన, అగ్నిమాపక, ఎమర్జెన్సీ సర్వీసెస్, పౌర రక్షణ శాఖ తాత్కాలిక అగ్నిమాపక నిరభ్యంతర ధ్రువపత్రాల (ఎన్వోసీ) జారీకి సంబంధించిన నిబంధనల్లో కీలక సవరణలు చేపట్టింది. గత నెల 21న పురపాలక శాఖ జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుకు అనుగుణంగా ఈ సవరణలు అమలు చేసింది. ఈ ప్రక్రియలో భాగంగా ఆ శాఖ డైరెక్టర్ జనరల్ విక్రమ్‌సింగ్ మాన్ గత నెల 23న

మిగతా 2లో..



**ఉద్రిక్తతకు దారితీసిన సీజేపీ నిరసన**

**పోలీసుకు గాయాలు.. అదుపులో సీజేపీ నేతలు**

**ల్యాండ్ అవ్వగానే అదుపులోకి నేతలు**

**ఎయిర్‌పోర్టులోనే సీజేపీ నేతల అరెస్ట్!**

**4గురు మాజీ సీఎంలు, 7వేల మంది అరెస్ట్**

**పోలీసుల అదుపులో మమతా, కేజ్రీవాల్**

**నేతల అరెస్టుతో మరింతగా ఆందోళనలు**

**పీటీ) కార్యాలయం సమీపంలో రాళ్లదాడి**

**ఢిల్లీ సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రత**

**సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్**

# ఢిల్లీలో రణరంగం..

న్యూఢిల్లీ, అక్టోబర్ 10(ప్రజాజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిరసనల నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, సభ్యులు సౌరవ్ దాస్, ఆశుతోష్ రాంకాలను అదుపులోకి తీసుకున్న కొద్దిసేపటికే ఆందోళనలు మరింత వేడెక్కాయి. కనాట్ ప్లేస్ ప్రాంతంలో ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా (పీటీఐ) కార్యాలయం సమీపంలో రాళ్లదాడి ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఓ పోలీసు సిబ్బంది గాయపడినట్లు సమాచారం. మరోవైపు, పార్టీ అగ్రనేతలు నిర్బంధంలో ఉ ండటంతో నిరసనలకు నాయకత్వం వహించే బాధ్యతను సంస్థాగత వ్యవహారాల ఇన్‌ఛార్జి అజింక్య శిందేకు అప్పగించినట్లు వెల్లడైంది. ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి అదుపులోకి తీసుకున్న అనంతరం అభిజీత్ దీప్కే, సౌరవ్ దాస్, ఆశుతోష్ రాంకాలను గుర్తుతెలియని ప్రాంతానికి తరలించినట్లు సీజేపీ ఎక్స్ వేదికగా తెలిపింది. నిర్బంధంలో ఉన్న తమ నాయకులకు న్యాయవాదులను కలిసే అవకాశం ఇవ్వడం లేదని, ఇతరులతో సంప్రదింపులు జరపకుండా అడ్డుకుంటున్నారని పార్టీ ఆరోపించింది. ఇలాంటి పరిస్థితుల్లో అత్యవసర పరిస్థితిని ప్రకటించకుండా ఎందుకు ఉన్నారంటూ తన పోస్టులో ప్రశ్నించింది. నిరసనల దృష్ట్యా ఢిల్లీ సరిహద్దుల్లో భద్రతను పెంచారు. రాజధానిలోకి ప్రవేశించే వాహనాలను తనిఖీ చేస్తూ, వాటిపై నిఘా కొనసాగిస్తున్నారు. హోటళ్లు, అతిథి గృహాలు, వసతి గృహాలు, ధర్మశాలల్లో పోలీసులు తనిఖీలు చేపడుతున్నారు. బస్సు టెర్మినళ్లు, ఇతర రవాణా కేంద్రాల వద్ద కూడా అప్రమత్తత పెంచారు. సామాజిక మాధ్యమాలపై నిఘా ముమ్మరం చేయడంతో పాటు, నిరసనల కోసం జన సమీకరణకు సంబంధించి 200 మందికి పైగా కంటెంట్ సృష్టికర్తలను విచారణ పరిధిలోకి తీసుకున్నట్లు సమాచారం. ముందస్తు జాగ్రత్తగా శనివారం ఢిల్లీ అంతటా మద్యం దుకాణాలను మూసివేయనున్నారు.

మిగతా 2లో..



## ఇది డిక్టేటర్‌షిప్

- ఇది పౌరు హక్కుల ఉల్లంఘన
- శాంతియుత నిరసన మా హక్కు
- కేంరంపై అభిజీత్ తీవ్ర విమర్శలు
- సీజేపీ నేతల అరెస్టు సరైనదికాదు
- విడుదల చేయకపోతే నిరాహార దీక్ష
- పాదయాత్ర చేయడానికి కూడా సిద్ధం
- కేంద్రానికి సోనమ్ వాంగ్‌చుక్ వార్నింగ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 10(ప్రజాజ్యోతి): సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముంబయి నుంచి ఢిల్లీ విమానాశ్రయం చేరుకున్న ఆయన్ను విమానంలోనే

మిగతా 2లో..

## మేం వెనక్కి తగ్గబోం..

- ఎంతమంది పోలీసులనైనా తెచ్చుకోండి
- రాజ్యాంగాన్ని ఖచ్చితంగా కాపాడుకుంటాం
- లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ
- సీజేపీ నిరసనలకు రాహుల్ మద్దతు

న్యూఢిల్లీ, అక్టోబర్ 10(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీకి సవాల్ విసిరారు. నిరసనలు చేస్తున్న నాయకులు, యువత సహా ఎంతమందినైనా అరెస్టు చేసుకోవచ్చని అన్నారు. అయినా తమ పోరాటం ఆగదని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. గత పదేళ్లకు పైగా ప్రధాని మోదీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్)తో తాను పోరాడుతున్నానని పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఎక్స్ వేదికగా ఓ వీడియోను విడుదల చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో

మిగతా 2లో..



## హైదరాబాద్ నుంచి మూడు బుల్లెట్ ట్రైన్ల కారిడార్లు

- అధ్యయన ప్రక్రియ పూర్తైన తర్వాత భూసేకరణ
- కీలక ప్రకటన చేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌తో కిషన్ రెడ్డి భేటీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 10(ప్రజాజ్యోతి): భవిష్యత్తులో రానున్న బుల్లెట్ ట్రైన్లకు హైదరాబాద్ పెద్ద హబ్‌గా మారనుంది. ఎందుకంటే హైదరాబాద్ నుంచి ఏకంగా మూడు బుల్లెట్ ట్రైన్ల కారిడార్లను నిర్మించాలని రైల్వేశాఖ నిర్ణయం తీసుకుంది. ఇందులో హైదరాబాద్–చెన్నై, హైదరాబాద్–బెంగళూరు, హైదరాబాద్–పుణె కారిడార్లు ఉ న్నాయి. అయితే తాజాగా ఈ కారిడార్లకు సంబంధించి కీలక అప్డేట్ వచ్చింది. అలైన్‌మెంట్, భూసేకరణపై కేంద్రమంత్రులు అశ్విని వైష్ణవ్, కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. అలైన్‌మెంట్లపై అధ్యయనాలు జరుగుతున్నాయని, ఈ ప్రక్రియ పూర్తైన తర్వాత భూసేకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. ఇప్పటివరకు భూసేకరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి ప్రతిపాదనలు పంపలేదని తెలిపారు. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే తన ఎక్స్‌లో కేంద్రమంత్రుల భేటీకి సంబంధించి ఒక పోస్ట్ చేసింది. ఢిల్లీలో రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో కిషన్ రెడ్డి తాజాగా భేటీ అయ్యారు. హైదరాబాద్ నుంచి బుల్లెట్ ట్రైన్ల ప్రాజెక్టులపై ప్రధానంగా చర్చించారు. హైదరాబాద్ నుంచి చెన్నై, బెంగళూరు, ముంబైలకు కనెక్టివిటీ కల్పిస్తూ ప్రతిపాదించిన హైస్పీడ్ బుల్లెట్ రైళ్ల కారిడార్లకు సంబంధించి అలైన్‌మెంట్లపై చర్చించారు. ఈ సందర్భంగా అలైన్‌మెంట్ ఖరారు కోసం చర్యలు తీసుకుంటామని, ఆ తర్వాత భూసేకరణ

మిగతా 12లో..

## ఎల్‌నినోతో తీవ్ర సంక్షోభం



- కొవిడ్ తరహాలో యాక్షన్ ప్లాన్ అవసరం
- ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి
- వచ్చే జూన్ వరకు ప్రణాళిక రూపొందించాలి
- చుక్క నీరు కూడా వృథా కాకుండా చూడాలి
- అత్యంత కీలకం కానున్న రాబోయే 8 నెలలు
- విద్యుత్ కొరత రాకుండా ముందస్తు చర్యలు
- విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలి
- అన్నదాతల చేతికొచ్చే పంటలను కాపాడాలి
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరిక
- అధికారులకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు
- ఎల్‌నినో పరిస్థితులపై సీఎం రేవంత్ సమీక్ష
- త్వరలో మంత్రులతో సిఎం ప్రత్యేక సమావేశం
- కరవు మండలాలను వెంటనే గుర్తించండి
- కలెక్టర్లకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు

హైదారాబాద్, అక్టోబర్ 10(ప్రజాజ్యోతి): ఎల్‌నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్ రంగాల్లో తీవ్ర సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ సంక్షోభాన్ని ముందుగానే గుర్తించి, ఎదుర్కొనేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో పరిస్థితులు చేయిదాటకుండా పకడ్బందీ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. శనివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో ఎల్‌నినో ప్రభావం, రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై చర్చించారు. ఎల్‌నినో సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో రాబోయే ఎనిమిది నెలలు కీలకమని సీఎం పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రజలను అప్రమత్తం చేసి, నీటి వినియోగం, విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలను భాగస్వాములను చేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. సినిమా, మీడియా, కళాజాతలు, ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా ఎల్‌నినో ప్రభావంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.రాబోయే రోజుల్లో విద్యుత్ సమస్య తీవ్రతరం అయ్యే

మిగతా 2లో..



## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ

**రాష్ట్రంలో మొదలైన సంబురాలు**

**పూలను పేర్చి ఆటపాటలతో సందడి**

హైదారాబాద్, అక్టోబర్ 10(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో బతుకమ్మ సంబురాలు మొదలయ్యాయి. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి వైభవంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. రకరకాల పూలతో, సాంప్రదాయ దుస్తులతో మహిళలు, చిన్నారులు బతుకమ్మను పేర్చి ఆడిపాడారు. మహిళలు సహజసిద్ధమైన తీరొక్క పూలతో ఇంటింటా బతుకమ్మను పేర్చి పసుపు, కుంకుమలతో గౌరమ్మను చేసి భక్తిశ్రద్ధలతో కొలుస్తారు. తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ ఆ తర్వాత వరుసగా అటుకుల బతుకమ్మ, ముద్ద పప్పు బతుకమ్మ, నానబియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయల బతుకమ్మ, వెన్నముద్దల బతుకమ్మ ఉత్సవాలు జరుగుతాయి. ఇలా రోజుకొక్క పేర్లతో పిలుచుకుంటూ బతుకమ్మలు తయారు చేసి గౌరీ దేవికీ రోజుకొక రకంగా పిండివంటలు నైవేద్యంగా సమర్పిస్తారు. చివరిరోజు సద్దుల బతుకమ్మను రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. తంగేడు, గునుగు, కట్ల, గుమ్మడి మొదలైన పూలతో చేసిన బతకుమ్మలు నేటి నుంచి ఇంటింటా

మిగతా 12లో..

### కిటకిటలాడుతున్న బస్టాండ్‌లు

**సొంతూళ్లకు పయనమైన ప్రజలు**

**బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు**

హైదారాబాద్, అక్టోబర్ 10(ప్రజాజ్యోతి): పండుగ నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే వారితో హైదరాబాద్‌లోని బస్టాండ్లు కిటకిటలాడు తున్నాయి. ప్రజలు ఇబ్బందులు లేకుండా 7వేల ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు టీజీఎస్ఆర్టీసీ ప్రకటించింది. జేబీఎస్, ఎంజీబీఎస్‌తో పాటు ఉ ప్పల్, ఎల్బీనగర్, ఆరాంఘర్ తదితర కూడళ్ల నుంచి కూడా ప్రత్యేక బోర్డింగ్ పాయింట్లను ఏర్పాటు చేసింది. రద్దీ దృష్ట్యా శనివారం నుంచి ఈ నెల 22 వరకు 1300 బస్సులను వివిధ జిల్లాలకు నడిపేలా గ్రేటర్ ఆర్టీసీ ప్రణాళిక రూపొందించింది. శుక్రవారం 50 అదనపు బస్సులను పంపినట్టు గ్రేటర్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.శ్రీధర్ పేర్కొన్నారు. పండుగ

మిగతా 12లో..

# సంపాదకీయం

## మరింత బలపడుతున్న బీజేపీ!!

ఎన్నికలు ఏవైనా తన సత్తాను నిరూపించుకొంతోంది కమలదళం. అధికారం మారిన తర్వాత ప్రజల తీర్పు ఎలా ఉండబోతోంది..? కొత్త ప్రభుత్వాలపై ఓటర్లకు నమ్మకం పెరిగిందా..? ప్రతిపక్షాలు తమ బలాన్ని నిరూపించుకున్నాయా..? నాలుగు రాష్ట్రాల్లో జరిగిన ఉపఎన్నికల ఫలితాలు ఇప్పుడు ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇస్తున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీకి బలమైన ఆధిక్యం.. తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని టీవీకేకు కీలక పరీక్ష.. అస్సాంలో లోక్‌సభ స్థానంపై బీజేపీ పట్టు.. పుదుచ్చేరిలో అధికార కూటమి బలం.. ఇలా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రాజకీయ లెక్క కనిపిస్తోంది. అయితే ఇవి కేవలం కొన్ని స్థానాల ఫలితాలే అయినా.. కొత్తగా అధికారంలోకి వచ్చిన పార్టీల బలాబలాలను అంచనా వేయడానికి కీలకంగా మారాయి. ఆరు సీట్లు.. నాలుగు రాష్ట్రాలు.. అధికారపార్టీలదే హవా కనిపించింది. పశ్చిమబెంగాల్ నందిగ్రామ్‌లో బీజేపీ అభ్యర్థి హిరణ్మయీ రథ్ భారీ ఆధిక్యంతో విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి మిలన్ ప్రధాన్‌పై లక్షా 22 వేలకుపైగా ఓట్ల తేడాతో గెలిచారు. ముర్షిదాబాద్ జిల్లా జనాభా అధికంగా ఉన్న రెజినగర్‌లోనూ బీజేపీ అభ్యర్థి శంకరరావ్ సర్కార్ ఆధిక్యంలో నిలిచారు. బెంగాల్‌లో 15 ఏళ్ల తృణమూల్ కాంగ్రెస్ పాలనకు ముగింపు పలికి బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న ఈ ఉపఎన్నికలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అయితే, ఓటర్లను బెదిరించారంటూ ఆరోపణలు, పోలింగ్ కేంద్రాల్లో అక్రమాలు జరిగాయన్న ఫిర్యాదులు, రీపోలింగ్ కోరుతూ కాంగ్రెస్ చేసిన డిమాండ్లు కూడా ఈ ఎన్నికల చుట్టూ వివాదాన్ని రేపాయి. ఇక తమిళనాడులో ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని టీవీకే రెండు స్థానాల్లోనూ సత్తా చాటింది. ధర్మాపురంలో టీవీకే అభ్యర్థి పి. సత్యభామ 66,841 ఓట్లు సాధించి 9,471 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. మదురాంతకంలో టీవీకే అభ్యర్థి మరగతం కుమరవేల్ 70,916 ఓట్లు సాధించి డీఎంకే అభ్యర్థి వరదమానప్‌పై 19,421 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఈ రెండు స్థానాలు గతంలో అన్నాడీఎంకే తరఫున గెలిచిన ఎమ్మెల్యేలు రాజీనామా చేసి టీవీకేలో చేరడంతో ఖాళీ అయ్యాయి. అందుకే ఈ ఫలితాలు సాధారణ ఉపఎన్నికలకే పరిమితం కావడం లేదు. మేలో అధికారంలోకి వచ్చిన విజయ్ ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న ఆదరణకు ఇవి ఒక పరీక్షగా మారాయి. రెండు స్థానాలనూ గెలుచుకోవడం టీవీకేకు రాజకీయంగా ఊతమిచ్చినట్టైంది. ఇక, అస్సాంలో నాగావ్ లోక్‌సభ ఉపఎన్నికలో బీజేపీ అభ్యర్థి దేబాశిష్ శర్మ ఆధిక్యంలో నిలవగా, ఏఐయూడీఎఫ్ అభ్యర్థి బద్రుద్దీన్ అజ్మల్, కాంగ్రెస్ అభ్యర్థి శివమోని బోరా వెనుకబడ్డారు. కాంగ్రెస్ ఎంపీ ప్రద్యుత్ బోర్దోలోయ్ రాజీనామా చేసి బీజేపీలో చేరి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడంతో ఈ ఉపఎన్నిక అనివార్యమైంది. పుదుచ్చేరిలో తట్టాంచావడి స్థానాన్ని ఎన్‌ఆర్ కాంగ్రెస్ అభ్యర్థి అశోక్ ఆనంద్ 8,474 ఓట్ల ఆధిక్యంతో గెలుచుకున్నారు. ముఖ్యమంత్రి ఎన్. రంగసామి ఈ స్థానానికి రాజీనామా చేయడంతో ఉపఎన్నిక జరిగింది. మొత్తంగా చూస్తే, బెంగాల్‌లో బీజేపీ బలాన్ని చాటుకుంటుండగా.. తమిళనాడులో టీవీకే తన విజయ పరంపరను కొనసాగించింది. పుదుచ్చేరిలో అధికార కూటమికి ఊరట లభించింది. మరోవైపు సీఎం విజయ్ పాలనకు రాలిన రెండు ఓట్లు రాలాయి. తమిళనాడు రాజకీయాల్లో అంతా అనుకున్న ఫలితాలే వచ్చాయి. రాజకీయాల్లో అంతగా అనుభవం లేకున్నప్పటికీ టీవీకే అధినేత విజయ్ తన పొలిటికల్ పవర్‌ను మరోసారి ఘనంగా చాటుకున్నారు. 2 కీలక స్థానాలకు జరిగిన ఉపఎన్నికల్లోనూ విజయ్ టీవీకే పార్టీ ఘన విజయం సాధించింది. ధర్మపురం, మధురాంతకం నియోజకవర్గాలకు అక్టోబర్ 6న తేదీన పోలింగ్ నిర్వహించారు. శుక్రవారం (అక్టోబర్ 9న) ఓట్ల లెక్కింపు జరగగా.. ఈ ఉప ఎన్నికల్లో టీవీకే అభ్యర్థులు గట్టి పోటీ ఎదుర్కొన్నా ఘన విజయం సాధించారు. అసెంబ్లీ ఎన్నికల్లో నెల కిందట అన్నాడీఎంకే తరఫున పోటీ చేసి విజయం సాధించిన ఇద్దరు ఎమ్మెల్యేలు, ఆ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి సీఎం విజయ్ టీవీకే పార్టీలో చేరారు. మధురాంతకం నుంచి మరకతం కుమారవేల్, ధర్మపురం నియోజకవర్గం నుంచి సత్యభామ గెలుపొందారు. వారు అన్నాడీఎంకేను వీడటంతో పాటు తమ ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేశారు. ఖాళీ అయిన ఆ 2 స్థానాలకు ఈసీ ఉపఎన్నికలు నిర్వహించింది. ప్రతిపక్ష డీఎంకే ఈ రెండు నియోజకవర్గాల్లోనూ గట్టి పోటీ ఇచ్చినా ప్రయోజనం లేకపోయింది. అన్నాడీఎంకే మూడో స్థానానికి పరిమితం అయింది. దాంతో రాష్ట్ర ప్రజలు విజయ్ నాయకత్వానికే మరోసారి జై కొట్టారని చెప్పవచ్చు. 4 నెలల కిందట జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే తరఫున పోటీ చేసి మదురాంతకం ఎమ్మెల్యేగా మరకతం కుమారవేల్, ధర్మపురం ఎమ్మెల్యేగా సత్యభామ గెలిచారు. వారు పదవికి రాజీనామా చేయడంతో పాటు పార్టీ నుంచి బయటకొచ్చారు. ఇప్పుడు ఆ అభ్యర్థులనే విజయ్ మళ్లీ టీవీకే పార్టీ బీ-ఫామ్‌పై బరిలో నిలిపారు. ధర్మపురం నుంచి సత్యభామ, మధురాంతకం నుంచి కుమారవేల్‌ను అభ్యర్థులుగా విజిల్ గుర్తు నుంచి పోటీ చేశారు. సీఎం విజయ్ నాలుగు నెలల నాయకత్వంపై ఉన్న నమ్మకంతో వారిని ప్రజలు తిరిగి అసెంబ్లీకి పంపించారు. ఈ 2స్థానాల్లో తమిళగ వెట్రి కళగం విజయం సాధించడంతో తమిళనాడు శాసనసభలో విజయ్ పార్టీ సంఖ్యాబలం మరింత పెరిగింది. ధర్మపురం నుంచి 23 రౌండ్ల తరువాత టీవీకే నుంచి సత్యభామ 66 వేల ఓట్లు సాధించగా, డీఎంకే అభ్యర్థి సుకన్య 56 వేల ఓట్లు రాగా, అన్నాడీఎంకే అభ్యర్థి భానుమతికి 44 వేల పైచిలుకు ఓట్లు పోలయ్యాయి. మధురాంతకం నుంచి టీవీకే అభ్యర్థి కుమారవేల్ విజయం సాధించగా.. డీఎంకే అభ్యర్థి రెండో స్థానంలో, అన్నాడీఎంకే అభ్యర్థి కవిత సంపత్ మూడో స్థానంలో నిలిచినా భారీగానే ఓట్లు పోలయ్యాయి. ఉపఎన్నికల విజయంతో టీవీకే శ్రేణుల సంబరాల్లో మునిగిపోయాయి. తమిళనాడు అసెంబ్లీలో మొత్తం 7 స్థానాలు ఖాళీలు ఉన్నాయి. విజయ్ 2 చోట్ల గెలవడంతో ఖాళీ అయిన తిరుచ్చి ఈస్ట్ ఉపఎన్నికలు జరగాల్సి ఉంది. కానీ 5 చోట్ల ఖాళీ ఉన్నప్పటికీ కోర్టు కేసుల వల్ల ఆ స్థానాల్లో ఉపఎన్నికలు జరగలేదు. కరూర్, విరాలిమలై, అంబసముద్రం, పెరుందురై నియోజకవర్గాల్లో అన్నాడీఎంకే పోటీ చేసి నెగ్గిన ఎమ్మెల్యేలు సైతం రాజీనామా చేసి టీవీకేలో చేరారు. ప్రస్తుతం ఉప ఎన్నికల్లో ప్రజలు విజయ్ పాలనకు పట్టం కట్టడంతో టీవీకే చేరిన తాజా మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు సి. విజయభాస్కర్, ఎమ్.ఆర్. విజయభాస్కర్ సహా ఇతర నేతలు హ్యాపీగా ఉన్నారు. బై ఎలక్షన్స్‌లో తమదే విజయం అని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, వివిధ రాష్ట్రాల ఉప ఎన్నికల ఫలితాలపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. బీజేపీ, ఎన్డీయే కూటమి అందిస్తున్న సుపరిపాలన అజెండాతో దేశ ప్రజలకు ఎంతటి బలమైన, లోతైన అనుబంధం ఉందో ఈ ఫలితాలు మరోసారి రుజువు చేశాయని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం అవిశ్రాంతంగా పనిచేయడానికి, వారి ఆకాంక్షలను నెరవేర్చడానికి ఈ ప్రజా తీర్పు తమకు మరింత నూతన ఉత్తేజాన్ని, బలాన్ని ఇస్తుందని వెల్లడించారు. ఏది ఏమైనా ఇంత వ్యతిరేక పరిస్థితుల్లోనూ కమలం వికసించడం ఆ పార్టీ బలాన్ని తెలుపుతుందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

## మేం వెనక్కి తగ్గబోం..

మొదటిపేజీ తరువాయి..

నిరసనలు జరుగుతున్న నేపథ్యంలో రాహుల్ ఆ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. నిరసనల్లో పాల్గొంటున్న యువతకు మద్దతు ప్రకటించిన ఆయన, ఆందోళనలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగంపై దాడి చేసిన వారిని ఓడించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. ప్రధాని మోదీ, ఆరెస్సెస్‌తో తనకు సుదీర్ఘకాలంగా రాజకీయ పోరాటం కొనసాగుతోందని రాహుల్ గాంధీ చెప్పారు. ప్రత్యర్థుల ఆలోచనా విధానాన్ని పూర్తిగా అర్థం చేసుకున్నానని పేర్కొన్నారు. మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్‌ల పేర్లను ప్రస్తావించారు. వీరికి రాజకీయంగా పరిస్థితులు కష్టంగా మారుతున్నాయని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం నిరసనలను అడ్డుకునేందుకు పోలీసులను రంగంలోకి దించినా తమ పోరాటం ఆగదని రాహుల్ అన్నారు. ““మోదీ జీ మీకు నచ్చినట్లు చేసుకోండి. 10 వేల మంది, 20 వేల మంది, 50 వేల మంది పోలీసులను రంగంలోకి దించండి. నాయకులను అరెస్టు చేయండి. యువతను అరెస్టు చేయండి. మమ్మల్ని అందరినీ అరెస్టు చేయండి. అయినా మేం వెనక్కి తగ్గబోం” అని స్పష్టం చేశారు. తమ వద్ద ఇప్పటికే అవసరమైన సమాచారం ఉందని రాహుల్ పేర్కొన్నారు. దేశ రాజ్యాంగాన్ని కాపాడటంతోపాటు ప్రజల గొంతుకను రక్షించేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. గత పదేళ్ల నుంచి 15 ఏళ్ల కాలంలో దేశానికి జరిగిన నష్టం మళ్లీ జరగకుండా చూస్తామని అన్నారు. రాజ్యాంగంపై దాడి చేసిన వారిని, ప్రస్తుత ప్రభుత్వాన్ని ఓడించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. నిరసనల్లో పాల్గొంటున్న యువతను రాహుల్ గాంధీ అభినందించారు. యువత పోరాటం కొనసాగించాలని కోరారు. “దేశ యువతను చూసి గర్విస్తున్నాను. మీరు నిరసనలు కొనసాగించండి. మేం మీకు అండగా ఉంటాం. రాజ్యాంగంపై దాడి చేసిన వారిని ఓడించేలా కృషి చేస్తాం” అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం చెన్నైలో ఉన్న రాహుల్ గాంధీ, ఛాత్రోన్ కీ గూంజ్ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

# ఎల్‌నినోతో తీవ్ర సంక్షోభం



మొదటిపేజీ తరువాయి..

అవకాశం ఉందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి అవసరమైన విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉందని, అయితే మార్కెట్‌లో విద్యుత్ అందుబాటులో ఉండటం సవాలుగా మారుతోందని తెలిపారు. అందుబాటులో ఉన్న విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్‌పై ఆధారపడే పనులను సాధ్యమైనంత వరకు తాత్కాలికంగా వాయిదా వేసుకునే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. విద్యుత్ సరఫరాను సీఎం కార్యాలయ ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. రైతులు ఇప్పటికే సాగు చేసిన పంటలను కాపాడటంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రేవంత్ రెడ్డి సూచించారు. పంటల ప్రస్తుత పరిస్థితులను అంచనా వేసి, పంట చేతికొచ్చే వరకు నీటి కొరత రాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో తాగునీరు, సాగునీటి సమస్యలు తీవ్రం కాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, చుక్క నీరు కూడా వృథా కాకుండా చూడాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంపై త్వరలో మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. దాదాపు 215 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కరువు మండలాల ప్రకటన, ఆర్థిక సాయం తదితర అంశాలపై చర్చించనున్నారు. రూ.20 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని కేంద్రాన్ని కోరిన విషయాన్ని సీఎం గుర్తుచేశారు. 125 రోజుల ఉపాధికి అదనంగా మరో 50 రోజుల పని కల్పించాలని కేంద్రాన్ని కోరే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. అదనపు పని దినాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. దసరా తర్వాత గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు వారరూమ్, ప్రజల సమస్యల పరిష్కారానికి టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైతే అఖిలపక్ష సమావేశం నిర్వహించే అంశాన్ని కూడా పరిశీలించనున్నారు. ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ముందస్తు సన్నద్ధతకు ప్రాధాన్యం ఇస్తోంది. రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఏర్పడిన వర్షాభావ పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. మంత్రులతో ఆదివారం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి వర్షాభావ ప్రాంతాల్లో పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై చర్చించనున్నారు. వ్యవసాయం, సాగు నీరు, పెరిగిన విద్యుత్ డిమాండ్, తాగునీటి సరఫరా తక్షణ అవసరాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ కేబినెట్ సమావేశంలోనూ వర్షాభావ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో సాధారణం కన్నా 17 శాతం తక్కువ వర్షపాతం నమోదైనట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. దాదాపు 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు ఉన్నట్లు కూడా సర్కారు అంచనా వేస్తోంది. కరవు మండలాల ప్రకటనతో పాటు తగినంత ఆర్థిక సాయాన్ని అందించాలని ఇప్పటికే శాసనసభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. రూ.20 వేల కోట్ల స్పెషల్ ప్యాకేజీని కేటాయించాలని కూడా కోరింది. ఈ క్రమంలో వర్షాభావ ప్రాంతాల్లో చేపట్టాల్సిన సహాయక చర్యలు, ఇప్పటికే కేబినెట్ సబ్ కమిటీ రూపొందించిన కార్యాచరణ, అఖిలపక్ష సమావేశం, రైతు సంఘాలు, పలు రంగాలకు చెందిన నిపుణుల సలహాలు, సూచనలపై రేవంత్ రెడ్డి నిర్వహించనున్న సమావేశంలో చర్చకు వచ్చే అవకాశం కనిపిస్తోంది. క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేసి, కరవు ప్రభావిత మండలాలపై ప్రాథమిక నివేదికలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ సంజయ్ జాజు ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులపై సమీక్షించేందుకు శుక్రవారం సెక్రటేరియట్‌లో ఉన్నతాధికారులతో కలిసి ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులతో సమావేశమైన అనంతరం సచివాలయం నుంచి శాస్త్రవేత్తలు, అధికారులతో వీడియో సమావేశం నిర్వహిస్తారని, అందులో రైతు వేదికల ద్వారా రైతులు పాల్గొంటారని జిల్లా కలెక్టర్లకు తెలిపారు. వ్యవసాయ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజాప్రతినిధులను కూడా భాగస్వాములను చేయాలని సూచించారు. లోటు వర్షపాతం కారణంగా ప్రస్తుతం నెలకొన్న పరిస్థితి, వచ్చే ఏడాది మధ్యకాలం వరకు కొనసాగేందుకు అవకాశముందని తెలిపారు. ఈ ప్రతికూల పరిస్థితుల ప్రభావం నుంచి రైతులను కాపాడేందుకు పంటల వైవిధ్యం, ముందస్తు ప్రణాళికలు చాలా అవసరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఆయా జిల్లాల్లో కరవు ప్రభావిత మండలాలను గుర్తిస్తూ ప్రాథమిక నివేదికలను సమర్పించాలని సూచించారు.

## ఇది డిక్టేటర్‌షిప్

మొదటిపేజీ తరువాయి..

పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీప్కేతో పాటు సౌరవ్ దాస్, అశుతోశ్ రంకాను సైతం అదుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించిన ఓ వీడియోను సీజేపీ మాధ్యమాల్లో పోస్టు చేసింది. మోదీ ప్రభుత్వం నియంతృత్వ పోకడతో ప్రవర్తిస్తోందని, ఇది డిక్టేటర్‌షిప్ అని అభిజీత్ దీప్కే విమర్శించారు. మోదీ నియంతలా వ్యవహరిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. జెన్ జీ అంటే ప్రధాని మోదీకి ఎందుకంత భయమో అర్థం కావడం లేదని అన్నారు. రైళ్లు, మెట్రో సేవలను నిలిపివేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఆర్టికల్ 19 ప్రకారం ప్రజాస్వామ్య, శాంతియుత మార్గంలో ఆందోళన చేసే హక్కు తమకుందని అన్నారు. అరెస్టుకు సిద్ధంగా ఉన్నామని, తమపై ఉపా, ఎన్ఎస్ఏ లాంటి చట్టాలు ప్రయోగించినా లెక్కచేయమని తేల్చి చెప్పారు. దేశంలో స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికల కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తాము అరెస్టు కావడానికి వచ్చామని, తమను అరెస్టు చేయండని దీప్కే పోలీసులతో అన్నట్లు వీడియోలో ఉంది. దీప్కే సహా ఇతర నేతల నిర్బంధాన్ని సీజేపీ తీవ్రంగా ఖండించింది. జంతర్‌మంతర్ వద్దకు తమ నేతలు వెళ్లకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం తమ నేతలను అదుపులోకి తీసుకున్నారని ఆరోపించింది. ఇది పౌర హక్కుల ఉల్లంఘన అని మండిపడింది. అదుపులోకి తీసుకున్న తమ ముగ్గురు నేతలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. అటు దిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయ పరిసరాల్లో భారీగా కేంద్ర బలగాలను మోహరించారు. సర్ ప్రక్రియలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, కేంద్ర ఎన్నికల సంఘం తీరుకు నిరసనగా దిల్లీలో శనివారం జంతర్ మంతర్ 2.ఀ పేరుతో ప్రతిపక్షాలు, కాక్రోచ్ జనతా పార్టీ నిర్వహించిన ఆందోళన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. అనుమతి లేదనే కారణంతో దిల్లీ పోలీసులు దాదాపు 7000 మంది నిరసనకారులను, సీజేపీ నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలోనే సీజేపీ, ప్రతిపక్ష నేతలు చేపట్టిన నిరసనలపై పోలీసుల చర్యలను ప్రముఖ సామాజిక కార్యకర్త, విద్యావేత్త సోనమ్ వాంగ్‌చుక్ తీవ్రంగా విమర్శించారు. నిరసనల్లో అరెస్ట్ అయిన సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే సహా ఇతరులను ఆదివారం నాటికి విడుదల చేయకపోతే తాను నిరాహార దీక్ష లేదా పాదయాత్ర చేపట్టాల్సి వస్తుందని, ఆ విషయాన్ని పరిశీలిస్తానని హెచ్చరించారు. దేశంలో ప్రస్తుతం అప్రకటిత ఎమర్జెన్సీ (అన్‌డిక్లేర్డ్ ఎమర్జెన్సీ) పరిస్థితులు నెలకొన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో అవకతవకలు జరిగాయని, దీనిపై చర్యలు తీసుకోవాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ అక్టోబర్ 10న దిల్లీ జంతర్ మంతర్ వద్ద సీజేపీ నిరసనలకు పిలుపునిచ్చింది. అయితే ఇక్కడ దిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించడంతో రాజధానిలో ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలోనే నిరసనకు తాను హాజరుకాకపోవడంపై గతంలో ఇచ్చిన వివరణను వాంగ్‌చుక్ తాజాగా ప్రస్తావించారు. శుక్రవారం తాను శాంతి, ఐక్యతతో నిరసన నిర్వహించాలని కోరానని, అయితే ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుందని అప్పుడు ఊహించలేదని అన్నారు. ‘దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ పరిస్థితులు నెలకొన్నాయి’ అని వాంగ్‌చుక్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. నిరసనకారుల్ని పెద్ద సంఖ్యలో అదుపులోకి తీసుకోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే వారిని రేపటిలోగా విడుదల చేయాలని హెచ్చరించారు.

తకుముందు నీట్ యూజీ 2026 పేపర్ లీక్ సమయంలో జంతర్ మంతర్ వద్ద చేపట్టిన నిరసనలో వాంగ్‌చుక్ సీజేపీ ముఖచిత్రంగా నిలిచారు. అప్పట్లో వాంగ్‌చుక్ 21 రోజుల పాటు నిరాహార దీక్ష చేపట్టారు. జులై 20న భారీ పాదయాత్ర జరగ్గా, ఆరోగ్యం క్షీణించగా ఆస్పత్రిలో చేరిన ఆయన జులై 23న దీక్ష విరమించారు. అనంతరం జులై 25న ధర్మేంద్ర ప్రదాన్ కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఇదిలా ఉండగా ప్రస్తుత నిరసనల్లో పాల్గొనకపోవడానికి కారణాల్ని గతంలోనే వాంగ్‌చుక్ వివరించారు. లద్దాఖ్‌లో తనకు ఇతర ముఖ్యమైన పనులు ఉన్నాయని తెలిపారు. కృత్రిమ హిమనీనదాలు నిర్మాణం, గ్లేసియర్ల వల్ల సరస్సులు ఉప్పొంగి వరదలు సంభవించే ప్రమాదాల్ని తగ్గించడానికి సంబంధించి ప్రయోగాలు చేస్తున్నట్లు వివరించారు. హిమాలయాల్లో ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్న 200కుపైగా హిమసరస్సుల ముప్పును తగ్గించడమే తమ లక్ష్యమని తెలిపారు.

# ఢిల్లీలో రణరంగం..

మొదటిపేజీ తరువాయి..

అనవసర ప్రయాణాలు మానుకోవాలని పోలీసులు ప్రజలకు సూచించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై సీజేపీ ఆరోపణలు చేస్తోంది. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో జాబితాల్లో అవకతవకలకు పాల్పడుతున్నారని, ఓటరు నమోదు పత్రం ఫారం-6లో మార్పులపై ఇద్దరు సహాయ ఎన్నికల కమిషనర్లు వ్యక్తం చేసిన అభ్యంతరాలను పక్కనపెట్టారని ఆరోపిస్తోంది. ఈ అంశాలపై ప్రశ్నించేందుకే నిరసనలు చేపడుతున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తన నివాసం నుంచి



జంతర్‌మంతర్‌కు బయలుదేరగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఈ సమయంలో ఆప్ కార్యకర్తలు పోలీసులను అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు కేజ్రీవాల్‌ను ఎత్తుకుని బస్సు వద్దకు తీసుకెళ్లారు. ఆప్ ఎంపీ సంజయ్ సింగ్, దిల్లీ పార్టీ విభాగం అధ్యక్షుడు సౌరభ్ భరద్వాజ్ సహా పలువురు నేతలను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మాట్లాడుతూ, ఎన్నికల్లో ఓట్ల చోరీ జరుగుతోందని ప్రధాని మోదీపై ఆరోపణలు చేశారు. దేశ యువత మేల్కొందని, అన్యాయానికి భయపడబోరని అన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని సౌత్ అవెన్యూ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జంతర్‌మంతర్‌కు వెళ్లకుండా అడ్డుకోవడంతో ఆమె పార్టీ నేతలతో కలిసి అక్కడే బైఠాయించారు. ఈ నిరసనలో డెరెక్ ఓబ్రియన్, దోలా సేన్ సహా పలువురు తృణమూల్ నేతలు పాల్గొన్నారు. మమతా బెనర్జీ నోటికి బ్యాండేజ్ వేసుకుని నిరసన తెలిపారు. దేశంలో పరిస్థితి ఎమర్జెన్సీని మించిపోయిందని, ఇది సూపర్ ఎమర్జెన్సీలా ఉందని ఆమె విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని, దేశాన్ని కాపాడాలన్నదే తమ సందేశమని పేర్కొన్నారు. రళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, త్రిపుర మాజీ సీఎం మాణిక్ సర్కార్, సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ. బేబీ, వామపక్ష నేత బృందా కారత్‌లను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేరళ భవన్ బయట నుంచి జంతర్‌మంతర్‌కు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో వారిని అడ్డుకున్నారు. పోలీసుల చర్యకు వ్యతిరేకంగా నేతలు నినాదాలు చేశారు. విజయన్ ఈ ఘటనపై సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందించారు. ప్రతిపక్ష నేతలను చూసి భయపడుతున్నందుకే పోలీసులు ప్రజాప్రతినిధులను అదుపులోకి తీసుకుని, గంటపాటు వాహనాల్లో తిప్పారని విమర్శించారు. ప్రజాస్వామ్య హక్కులపై ఇలాంటి చర్యలతో తమను భయపెట్టలేరని పేర్కొన్నారు. సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, సామాజిక కార్యకర్త యోగేంద్ర యాదవ్, సుప్రీంకోర్టు న్యాయవాది ప్రశాంత్ భూషణ్‌లను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దిల్లీని పోలీసు శిబిరంగా మార్చినప్పటికీ నిరసనల్లో పాల్గొనేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చారని దీపాంకర్ భట్టాచార్య అన్నారు. ఒక ప్రాంతంలో నిరసనను అడ్డుకున్నా, ఉద్యమ స్ఫూర్తిని ఆపలేరని వ్యాఖ్యానించారు.

ఢిల్లీలో భారీ భద్రతా ఏర్పాట్లు, ఆంక్షలపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. నగరంలో ప్రతి కొన్ని వందల మీటర్లకో తనిఖీ కేంద్రం, కాంక్రీట్ బారికేడ్లు, రోడ్లపై ముళ్ల అడ్డంకులు కనిపిస్తున్నాయని ఎక్స్‌లో పేర్కొన్నారు. సుమారు 22 వేల మంది పోలీసులు, పారామిలటరీ సిబ్బందిని మోహరించారని, 250 రైళ్లు రద్దయ్యాయని, 45 మెట్రో స్టేషన్లు మూసివేశారని ఆయన ఆరోపించారు. యువకులను ఇళ్ల నుంచి, వీధుల నుంచి అదుపులోకి తీసుకుంటున్నారనే వార్తలను కూడా ప్రస్తావించారు. రాజధాని నడిబొడ్డున ఇంటర్నెట్ నిలిపివేయడం, జంతర్ మంతర్‌కు వెళ్లే మార్గాలను మూసివేయడం ప్రజల స్వేచ్ఛను పరిమితం చేయడమేనని వ్యాఖ్యానించారు. ఎన్నికల సంఘంపై ప్రజలకు ఉన్న సందేహాలకు సమాధానాలు ఇవ్వడం ద్వారానే ప్రశాంతతను పునరుద్ధరించవచ్చని అన్నారు.

## ఎన్‌వోసీ నిబంధనల్లో కీలక సవరణలు

మొదటిపేజీ తరువాయి..

భారతీయ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ల సమాఖ్య (క్రెడాయ్), జాతీయ రియల్ ఎస్టేట్ అభివృద్ధి మండలి (నరెడ్కో)తో పాటు తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ సహా ప్రముఖ నిర్మాణ పరిశ్రమ సంఘాల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారు. భవనాల ఎత్తు, ఫైర్ టవర్లు, ఫైర్ కమాండ్ సెంటర్లు, బేస్‌మెంట్లలోని జనరేటర్ గదులకు వెంటిలేషన్ ఏర్పాట్ల లాంటి పలు అగ్ని, ప్రాణ భద్రతా నిబంధనలు అమలు చేయడంలో ఎదురయ్యే ఆచరణాత్మక సవాళ్లపై డైరెక్టర్ జనరల్ విక్రమ్‌సింగ్ మాన్ విస్తృతంగా చర్చించారు. అనంతరం సవరించిన నిబంధనలు జారీ చేశారు. టెంపరరీ ఫైర్ ఎన్‌వోసీల కోసం వచ్చిన దరఖాస్తులు పరిశీలించేటప్పుడు అగ్ని, ప్రాణ భద్రతా చర్యలను అమలు చేయడానికి స్పష్టమైన, ఏకరీతి, ఆచరణాత్మక విధానాన్ని ఏర్పాటు చేయడమే ఈ సవరణల ప్రధాన లక్ష్యమని ఆయన వెల్లడించారు. కొత్త నిబంధనలు ఈ నెల 7వ తేదీ నుంచే అమల్లోకి వచ్చాయని ఆయన స్పష్టం చేశారు. గతంలో 18 మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ ఎత్తు ఉన్న అపార్ట్‌మెంట్ భవనాలకు ఫైర్ నిరభ్యంతర ధ్రువపత్రం పొందడం తప్పనిసరి. అయితే తాజాగా ఈ పరిమితిని 24 మీటర్లకు పెంచారు. ఇతర రకాల భవనాల నిబంధనల్లో ఎలాంటి మార్పులు లేవు. 24 మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ ఎత్తు ఉన్న ఏ భవనానికైనా దాని వినియోగంతో సంబంధం లేకుండా ఫైర్ టవర్, ఫైర్ కమాండ్ సెంటర్ రూమ్ ఏర్పాటు చేయడం తప్పనిసరి. బేస్‌మెంట్లలో ఉన్న డీజిల్ జనరేటర్ గదుల వెంటిలేషన్‌కు సంబంధించి ప్రత్యేకంగా నిర్దిష్ట సవరణలు చేశారు. కనీసం ఒక మీటరు ఎత్తు ఉన్న అగ్ని నిరోధక గోడ పైన లూవర్లను ఏర్పాటు చేయడానికి అనుమతి ఇచ్చారు. అయితే ఈ గోడలు కచ్చితంగా రెండు గంటల పాటు మంటలను ఆపగలిగే సామర్థ్యం ఉండాలి.

## ఏసీబీ వలలో అవినీతి తిమింగలం

మొదటిపేజీ తరువాయి..

మహబూబాబాద్ జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ (డీఎం) వాసంశెట్టి నరసింహారావును అవినీతి నిరోధక శాఖ (అనిశా) అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారన్న పక్కా సమాచారంతో ఏకకాలంలో ఏడు చోట్ల సోదాలు నిర్వహించి, భారీగా అక్రమాస్తులను వెలికితీశారు. అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ రమేశ్ పర్యవేక్షణలో ఏడు ప్రత్యేక బృందాలు శుక్రవారం తెల్లవారుజాము నుంచే విస్తృత సోదాలు చేపట్టాయి. ఖమ్మంలోని నరసింహారావు స్వగృహంతో పాటు మహబూబాబాద్, నేలకొండపల్లి, గరిడేపల్లి, హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ సహా మొత్తం ఏడు కీలక ప్రాంతాల్లోని ఆయన బంధువులు, కుటుంబ సభ్యులు, బినామీల ఇళ్లపై ఏకకాలంలో దాడులు జరిగాయి. ఈ తనిఖీల్లో వెలుగుచూసిన ఆస్తుల పత్రాలు, విలువైన వస్తువులను చూసి అధికారులే విస్తుపోయారు. అధికారిక లెక్కల ప్రకారం ప్రభుత్వ రిజిస్ట్రేషన్ విలువే రూ.9.41 కోట్లుగా తేలగా, బహిరంగ మార్కెట్లో దీని విలువ సుమారు రూ.40 కోట్లకు పైగా ఉంటుందని అనిశా అధికారులు అంచనా వేశారు. సోదాల్లో భాగంగా ఒక ఖరీదైన కారు, 331.58 గ్రాముల బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, అలాగే రూ.15,600 నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో బయటపడిన స్థిరాస్తుల చిట్టా భారీ స్థాయిలో ఉంది. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం బల్లేపల్లి, వెలుగుమట్ల ప్రాంతాల్లో మొత్తం 1,230.16 చదరపు గజాల విస్తీర్ణంలో 5 నివాస స్థలాలు ఉన్నాయి. ఖమ్మం నగరంలో జీ౦2, జీ౦4 బహుళ అంతస్తుల భారీ భవనాలు నిర్మించగా, హైదరాబాద్ నగర శివారులోని ఎల్బీనగర్ బైరామల్‌గూడలో మరో జీ౦2 విలాసవంతమైన భవనం ఉన్నట్లు గుర్తించారు. సూర్యాపేట జిల్లా మోతె



మండలం సిరికొండ పరిధిలో ఏకంగా 21.30 ఎకరాలు, నామవరం పరిధిలో 5.31 ఎకరాలు, అలాగే గరిడేపల్లి మండలం కల్మలచెరువులో 1.08 ఎకరాల వ్యవసాయ భూములను కొనుగోలు చేసినట్లు పత్రాలు లభ్యమయ్యాయి. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలానికి చెందిన నరసింహారావు 2011లో సివిల్ సప్లైస్ సంస్థలో విధుల్లో చేరారు. గత ఆరు నెలల నుంచి ఆయన మహబూబాబాద్ జిల్లాలో అసిస్టెంట్ టెక్నికల్ మేనేజర్, జిల్లా మేనేజర్ (డీఎం) బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. అయితే గతంలో ఖమ్మం, నిర్మల్, వరంగల్ జిల్లాల్లో పని చేసిన సమయంలోనూ ఆయనపై పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాల ఆరోపణలు వెల్లువెత్తాయి. విధి నిర్వహణలో తీవ్ర అక్రమాలకు పాల్పడటంతో గతంలోనే ఉన్నతాధికారులు ఆయనను రెండుసార్లు ఉద్యోగం నుంచి సస్పెండ్ కూడా చేశారు. అయినప్పటికీ ఆయన తన అవినీతి దందాను ఆపలేదు. తాజాగా బాధితులు, సమాచారకర్తల నుంచి బలమైన ఆధారాలతో ఫిర్యాదులు రావడంతో ఏసీబీ పక్కా వ్యూహంతో వలపన్నింది. ఈ తనిఖీల్లో నరసింహారావుతో పాటు ఆయన భార్య, మామ పేర్ల మీద, ఇతర బినామీల పేర్ల మీద పెద్ద ఎత్తున స్థిర, చరాస్తులను కూడబెట్టినట్లు వెల్లడైంది. నిందితుడైన డీఎం వాసంశెట్టి నరసింహారావును అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించామని డీఎస్పీ రమేశ్ తెలిపారు. ఈ అక్రమాల్లో భాగస్వాములైన బినామీలు, ఇతర సహకారులపైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అనిశా అధికారులు హెచ్చరించారు.

# సర్ ప్రక్రియను రద్దు చేయాలి

– సీఈసీ జ్ఞానేష్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలి
– మంచిర్యాలలో ప్రజా సంఘాల నిరసన ప్రదర్శన



**మంచిర్యాల, 10, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** ఓట్ల ప్రక్షాళన పేరుతో చేపట్టిన సర్ ప్రక్రియలో జరిగిన తప్పులను సరిదిద్దాలని, ఈ ప్రక్రియను పూర్తిగా రద్దు చేయాలని ప్రజాసంఘాల జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మంచిర్యాల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికగా కొనసాగుతున్న యువత ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల మంది సామాన్య ప్రజల ఓట్లను తొలగించారన్న ఆరోపణల నేపథ్యంలో సర్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సహచర ఎన్నికల కమిషనర్లకు తెలియకుండానే ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ నిర్ణయాలు తీసుకున్నారంటూ పత్రికల్లో వచ్చిన కథనాలను ప్రస్తావిస్తూ, ఆయనపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. చొరబాటుదారులను ఏరివేస్తామనే పేరుతో ప్రారంభించిన సర్ ప్రక్రియలో అసలైన భారతీయుల ఓటు హక్కును తొలగించడం అన్యాయమని నాయకులు పేర్కొన్నారు. అధికార పక్ష నాయకులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికల కమిషన్‌ను వినియోగించుకున్నారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయని అన్నారు. ఎన్నికల కమిషన్ తొలగించిన ఓటర్ల పేర్లను సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన ట్రిబ్యునళ్లు తిరిగి పునరుద్ధరించడం ద్వారా ప్రక్రియలోని లోపాలు బయటపడ్డాయని తెలిపారు. ఫారం-6లో ఎన్నికల కమిషన్ చేసిన మార్పులపైనా సుప్రీంకోర్టు ప్రశ్నలు లేవనెత్తిందన్నారు . ప్రజాధనాన్ని భారీగా ఖర్చు చేస్తూ సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం తగదని నాయకులు హితవు పలికారు. సాంకేతికంగా అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. అధికార పీఠాలపై ఉన్న పాలకులు తాము ప్రజాసేవకులమనే విషయాన్ని గుర్తుంచుకోవాలని, ప్రజలపై అధికార దుర్వినియోగానికి పాల్పడటం సరికాదని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, ఓటు హక్కును పరిరక్షించేందుకు ప్రజాసంఘాలు ఐక్యంగా పోరాడుతాయని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పౌర స్పందన వేదిక కన్వీనర్ క్యాతం రవికుమార్, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, బీసీ మేధావుల ఫోరం జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ శ్రీరామోజు కొండయ్య, జైభారత్ జిల్లా కన్వీనర్ కాసిపేట రాజేశం, తెలంగాణ జన సమితి నాయకులు ప్రదీప్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాయకులు జైపాల్ సింగ్, జై భారత్ మహిళా కమిటీ కన్వీనర్ హసీనా, రజియా, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు దేవి పోచయ్య, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి డూర్కె మోహన్, విద్యార్థి జేఏసీ నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్, సింగరేణి జేఏసీ నాయకులు పెద్దపల్లి కోటలింగం, బీసీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక ఉద్యమకారులు కలవేని సతీష్ కుమార్, శ్రీమన్నారాయణ, మంతెన రాయమల్లు, పురంశెట్టి శ్రీధర్, మొగిలి లక్ష్మణ్, బుస్స యాదగిరి, సముద్రాల బుచ్చన్న, సమ్మ రాజయ్య, జుమ్మిడి గోపాల్, బచ్చలి అభిరాం, పెద్దపల్లి పోచన్న, లతీఫ్, మోతె రామదాసు, వేముల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నొప్పి ఉపశమనంతో జీవన నాణ్యతకు భరోసా

– ప్రపంచ పాలియేటివ్ కేర్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం
– దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు సమగ్ర వైద్య సేవలు
– ఇంటి వద్దకే వెళ్లి చికిత్సలు



**మంచిర్యాల, 10, అక్టోబర్ (ప్రజాజ్యోతి):** ప్రపంచ పాలియేటివ్ కేర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం మంచిర్యాల మాతా శిశు సంరక్షణ కేంద్రంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. "ప్రపంచ నొప్పి నియంత్రణ -- జీవన నాణ్యతకు భరోసా" అనే నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సంచాలకులు డాక్టర్ అశోక్ కుమార్, పాలియేటివ్ కేర్ వైద్యులు డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ శ్రీనివాస్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సంచాలకులు డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ, దీర్ఘకాలిక, ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు వ్యాధి చివరి దశలోనే కాకుండా, ప్రారంభ దశ నుంచే అవసరమైన ఉపశమన వైద్య సేవలు అందించడం పాలియేటివ్ కేర్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రోగుల శారీరక, మానసిక, సామాజిక, ఆధ్యాత్మిక అవసరాలను గుర్తించి, నొప్పి, ఇతర బాధలను తగ్గిస్తూ మెరుగైన జీవన నాణ్యతను కల్పించేందుకు ఈ సేవలు దోహదపడతాయని వివరించారు. క్యాన్సర్, గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కాలేయ సంబంధిత దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారితో పాటు వయోవృద్ధులు, జన్యుపరమైన లోపాలు, మెదడుకు సంబంధించిన వ్యాధులు, ఇతర దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి పాలియేటివ్ కేర్ ద్వారా ఉపశమన చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సేవలు కేవలం వైద్య చికిత్సలకే పరిమితం కాకుండా, రోగుల జీవన నాణ్యతను మెరుగుపరచడం, కుటుంబ సభ్యులకు అవసరమైన సలహాలు ఇవ్వడం, మానసిక ఆందోళనను తగ్గించడం వంటి అంశాలకు కూడా ప్రాధాన్యతనిస్తాయన్నారు. వైద్యులు, నర్సింగ్ అధికారులు, సామాజిక కార్యకర్తలు, మనస్తత్వ నిపుణులు, ఫిజియోథెరపిస్టుల సమన్వయంతో రోగులకు చికిత్సలు, కౌన్సెలింగ్ అందిస్తున్నట్లు వివరించారు. అవసరమైన వారికి వారి ఇళ్ల వద్దకే వెళ్లి వైద్య సేవలు అందించడం ద్వారా వయోవృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఎంతో ఉపశమనం కలుగుతోందన్నారు. కరుణతో కూడిన సంరక్షణ ప్రతి రోగికి గౌరవప్రదమైన జీవితాన్ని అందించడంలో కీలకమని తెలిపారు . జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. పాలియేటివ్ కేర్ ఆలన బృందం ద్వారా ఇప్పటివరకు ఇంటి వద్దకు వెళ్లి వైద్యులు, నర్సింగ్ అధికారులు, ఫిజియోథెరపీ సిబ్బంది సుమారు 600 మందికి చికిత్సలు అందించినట్లు వెల్లడించారు. అదేవిధంగా పాలియేటివ్ కేర్ ఓపీ, ఐపీ సేవల ద్వారా సుమారు 1,500 మందికి వైద్య సేవలు అందించినట్లు వివరించారు. ప్రజలు పాలియేటివ్ కేర్ సేవలపై అవగాహన పెంచుకొని, అవసరమైనప్పుడు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని అధికారులు కోరారు. ఈ సేవలకు సంబంధించిన సమాచారం, సలహాల కోసం 79898 92078 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ అధికారులు, పాలియేటివ్ కేర్ సిబ్బంది, డాక్టర్ వీణ, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, సీహెచ్‌ఓలు కాకిరాల వెంకటేశ్వర్లు, నాందేవ్, వైద్యులు డాక్టర్ పూర్ణ, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచే శ్రీ శరన్నవరాత్రుల వైభవం

**శక్తి ఆరాధనతో ఆధ్యాత్మిక చైతన్యం.. విజయదశమితో ధర్మానికి విజయకేతనం**

**శ్రీ వైష్ణవ సంప్రదాయంలో శ్రీ మహాలక్ష్మి ఆరాధనకు విశిష్ట స్థానం**

**మూల నక్షత్రం రోజున సరస్వతీ పూజ.. దుర్గాష్టమి, మహానవమి, విజయదశమికి ప్రత్యేక ప్రాధాన్యం**









**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10, (ప్రజాజ్యోతి) :** సనాతన ధర్మంలో అత్యంత పవిత్రమైన పర్వదినాలుగా భావించే శ్రీ శరన్నవరాత్రులు నేటి నుంచి ప్రారంభమవుతున్నాయని ప్రముఖ జ్యోతిష్యులు, పురోహితులు, అధ్యాపకులు ఇందూర్తి ఆచార్య కళ్యాణ్ తెలిపారు. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి తొమ్మిది రోజులపాటు నిర్వహించే దేవీ నవరాత్రులు భక్తి, శక్తి, జ్ఞానం, ధర్మాచరణలకు ప్రతీకలని పేర్కొన్నారు. శ్రీ వైష్ణవ సంప్రదాయంలో శ్రీమన్నారాయణుని దివ్యపత్నియైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి అనుగ్రహాన్ని కోరుతూ, భగవన్నామస్మరణ, దివ్యప్రబంధ పారాయణం, ప్రత్యేక పూజలతో నవరాత్రులను ఆచరించడం విశిష్టమైనదని వివరించారు.

**శరన్నవరాత్రులు.. శక్తి ఆరాధనకు పవిత్ర సమయం :**

శరదృతువులో వచ్చే ఈ పర్వదినాలు భారతీయ ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాల్లో విశిష్ట స్థానాన్ని పొందాయి. తొమ్మిది రోజులపాటు అమ్మవారి వివిధ రూపాలను ఆరాధించి, పదవ రోజున విజయదశమిని జరుపుకోవడం ఆనవాయితీ. దుర్గాదేవి శక్తికి, శ్రీ మహాలక్ష్మి ఐశ్వర్యానికి, సరస్వతీ దేవి విద్యాజ్ఞానాలకు ప్రతీకలుగా భక్తులు కొలుస్తారు. దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయాన్ని స్మరించుకుంటూ, మనలోని అహంకారం, అసూయ, కోపం వంటి దుర్గుణాలను జయించాలనే సందేశాన్ని నవరాత్రులు అందిస్తాయి.

**దేవీ మహాత్మ్యంలో అమ్మవారిని స్తుతిస్తూ.. :**

యా దేవీ సర్వభూతేషు శక్తిరూపేణ సంస్థితా।
నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః॥

అని ప్రార్థిస్తారు. సమస్త ప్రాణుల్లో శక్తి స్వరూపంగా కొలువై ఉన్న జగన్మాతకు నమస్కరిస్తున్నామని ఈ శ్లోకం తెలియజేస్తుంది.

శ్రీ వైష్ణవ సంప్రదాయంలో మహాలక్ష్మి ఆరాధన

శ్రీ వైష్ణవ సంప్రదాయంలో శ్రీ మహాలక్ష్మిని శ్రీమన్నారాయణుని దివ్యపత్నిగా, భక్తులపై కరుణ చూపే తల్లిగా ఆరాధిస్తారు. అమ్మవారి అనుగ్రహం ద్వారా భగవంతుని కృపను పొందవచ్చనే విశ్వాసం శ్రీవైష్ణవ సిద్ధాంతంలో విశిష్టమైనది. నవరాత్రుల సమయంలో శ్రీ మహాలక్ష్మి ఆరాధనతోపాటు విష్ణు సహస్రనామ పారాయణం, దివ్యప్రబంధ పఠనం, భగవన్నామస్మరణ చేయడం ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తుందని ఆచార్య కళ్యాణ్ వివరించారు.

**అక్టోబర్ 16 నుంచి అమ్మవారి విశేష అలంకారాలు :**

నవరాత్రుల సందర్భంగా ఆయా తిథులు, సంప్రదాయాలకు అనుగుణంగా అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి పూజిస్తారు. అక్టోబర్ 16, శుక్రవారం ఆశ్వయుజ శుద్ధ షష్ఠి సందర్భంగా శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకారంతో అమ్మవారిని ఆరాధిస్తారు. అక్టోబర్ 17, శనివారం ఆశ్వయుజ శుద్ధ సప్తమి, మూల నక్షత్రం సందర్భంగా శ్రీ సరస్వతీ దేవి పూజకు విశేష ప్రాధాన్యం ఉంటుంది. అక్టోబర్ 18, ఆదివారం ఆశ్వయుజ శుద్ధ అష్టమి, దుర్గాష్టమి సందర్భంగా శ్రీ దుర్గాదేవి ఆరాధన నిర్వహిస్తారు. అక్టోబర్ 19, సోమవారం ఆశ్వయుజ శుద్ధ నవమి, మహానవమి సందర్భంగా శ్రీ మహిషాసురమర్ధిని దేవి ని పూజిస్తారు. అక్టోబర్ 20, మంగళవారం ఆశ్వయుజ శుద్ధ దశమి, విజయదశమితో శరన్నవరాత్రులు ముగుస్తాయి.

**మూల నక్షత్రం.. సరస్వతీ పూజకు ప్రత్యేకత :**

మూల నక్షత్రం సందర్భంగా విద్యాదేవి సరస్వతిని ఆరాధించడం అనేక ప్రాంతాల్లో ఆనవాయితీగా వస్తోంది. విద్యార్థులు పుస్తకాలు, కలాలు, సంగీత వాయిద్యాలను అమ్మవారి సన్నిధిలో ఉంచి పూజిస్తారు. విద్య, కళలు, జ్ఞానాభివృద్ధి కోసం ప్రార్థిస్తారు. విద్యారంభ సమయంలో పఠించే ప్రసిద్ధ శ్లోకం..

సరస్వతి నమస్తుభ్యం వరదే కామరూపిణి।
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మే సదా॥

విద్యను ప్రారంభిస్తున్నానని, తన ప్రయత్నాలు సఫలీకృతం కావాలని సరస్వతీ దేవిని ప్రార్థించే ఈ శ్లోకం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని ఆచార్య కళ్యాణ్ తెలిపారు.

**దుర్గాష్టమి, మహానవమి.. దుష్టశక్తులపై దైవశక్తి విజయం :**

దుర్గాష్టమి రోజున దుర్గాదేవిని భక్తిశ్రద్ధలతో ఆరాధించి, మహానవమి రోజున మహిషాసురమర్ధిని స్వరూపాన్ని పూజిస్తారు. మహిషాసురుడిపై అమ్మవారు సాధించిన విజయాన్ని స్మరించుకుంటూ ధర్మం, ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని ఈ పర్వదినాలు సందేశమిస్తాయి. ఆలయాల్లో ప్రత్యేక అర్చనలు, కుంకుమార్చనలు, పారాయణాలు నిర్వహించడంతోపాటు ఇళ్లలోనూ భక్తులు అమ్మవారిని పూజిస్తారు.

**విజయదశమి.. ధర్మవిజయానికి ప్రతీక :**

అక్టోబర్ 20న జరుపుకునే విజయదశమి పర్వదినం దుష్టశక్తులపై దైవశక్తి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీక. మహిషాసురుడిపై దుర్గాదేవి విజయం, రావణాసురుడిపై శ్రీరాముని విజయం ఈ పండుగ ప్రాశస్త్యాన్ని తెలియజేస్తాయి. నూతన విద్యాభ్యాసం, అక్షరాభ్యాసం, వృత్తి సంబంధిత కార్యక్రమాలు ప్రారంభించేందుకు ఈ రోజును శుభప్రదంగా భావిస్తారు.

**శమీవృక్ష పూజ.. విజయానికి శుభసంకేతం :**

విజయదశమి రోజున శమీవృక్షాన్ని పూజించడం, శమీ ఆకులను బంగారానికి ప్రతీకగా భావించి పెద్దలకు అందించి ఆశీర్వాదాలు పొందడం అనేక ప్రాంతాల్లో సంప్రదాయంగా కొనసాగుతోంది. పాండవులు తమ ఆయుధాలను శమీ వృక్షంపై భద్రపరిచిన ఇతిహాస గాథ ఈ ఆచారంతో ముడిపడి ఉంది.

శమీ శమయతే పాపం శమీ లోహితకంటకా।
ధారిణ్యర్జునబాణానాం రామస్య ప్రియవాదినీ॥

అనే శ్లోకంతో శమీ వృక్షాన్ని ప్రార్థిస్తారు. శమీపూజ శుభానికి, విజయానికి సంకేతంగా భావించబడుతుందని ఆయన వివరించారు.

**భక్తి, జ్ఞానం, ధర్మాచరణే నవరాత్రుల సందేశం :**

నవరాత్రులు కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా ఆధ్యాత్మిక చింతనకు, సేవాభావానికి, సత్ప్రవర్తనకు మార్గం కావాలని ఇందూర్తి ఆచార్య కళ్యాణ్ సూచించారు. భగవన్నామస్మరణ, దానధర్మాలు, గురువుల పట్ల గౌరవం, పెద్దల ఆశీర్వాదాలు, విద్య పట్ల ఆసక్తి మనిషి జీవితాన్ని సార్థకం చేస్తాయని తెలిపారు. శ్రీమన్నారాయణుని అనుగ్రహం, శ్రీ మహాలక్ష్మి కటాక్షం, సరస్వతీ దేవి జ్ఞానప్రసాదంతో ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, విజయాలు కలగాలని ఆకాంక్షించారు.

## బతుకమ్మ, దుర్గా నవరాత్రుల ఉత్సవాలు

# సంప్రదాయంగా, నిర్వహించుకోవాలి











**ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్**



**ఖానాపూర్ అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** ఆడపడుచులకు అత్యంత ప్రీతిపాత్రమైన బతుకమ్మ ఉత్సవాలను సంప్రదాయంగా నిర్వహించుకోవా లని నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్ అన్నారు భగవంతుని ఆరాధించే పువ్వులను సైతం పూజించే సంప్రదాయం ఒక్క (హిందువుల) హైందవ మతంలోనే ఉందని ప్రకృతిని ఆరాధిస్తూ ప్రకృతిలో పూసిన తీరొక్క పూలను ఒకటిగా చేర్చి మమ్మల్ని ఆరోగ్యంగా సుఖశాంతులతో బతికించు అంటూ జరుపుకునే పండగే బతుకమ్మ అని అన్నారు ఆడపడుచులు ప్రత్యేకంగా అత్తవారింట్లో ఉన్నవారు తల్లి గారి ఇంటికి అంటే అమ్మ వాళ్ళ ఇంటికి వచ్చి బతుకమ్మ ఆడుకోవడం సాంప్రదాయం. తెలంగాణ సంస్కృతిని అద్దం పట్టేలా పల్లె ప్రాంతాల నుండి ప్రపంచ దేశ విదేశాల్లో ఈ తెలంగాణ సంస్కృతి సంప్రదాయ పండగను జరుపుకునే ఈ పండగ మన ప్రాంతంలో ఘనంగా జరుపుకోవాలని చైర్ పర్సన్ అంకం మౌనిక అన్నారు అదేవిధంగా భక్తి శ్రద్ధలతో దసరా నవరాత్రుల్లో వచ్చే బతుకమ్మతో పాటు మరో కోరికలు తీర్చే దుర్గమ్మ దేవి నవరాత్రులు సైతం జరుపుకోవాలని దీంతో ఆడపడుచులకు బతుకమ్మ దుర్గమ్మల ఆశీస్సులు మెండుగా కలుగుతాయని, ఖానాపూర్ పట్టణంలో దుర్గా నవరాత్రులకు మండపాలు వేసి దుర్గా దీక్షలు చేపట్టి నవరాత్రుల్లో రోజుకొ విధంగా వాడవాడల్లో ప్రత్యేక పూజలతో పాటు కుంకుమార్చనలు అన్నదానాలు భక్తి భావాలతో భజనలు జరుపుకుంటూ అమ్మవారిని సైతం నిమజ్జనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించుకొని తమ సౌభాగ్యాలకు మేలు కలగాలని కోరుకోవాలన్నారు బతుకమ్మ,దుర్గ ఉత్సవాల సందర్భంగా పట్టణంలో మున్సిపల్ శాఖ పరంగా తగు విధమైన సదుపాయాలను ఏర్పాటు చేస్తామని పండగలను అత్యంత వైభవంగా ప్రశాంతంగా నిర్వహించుకొని ఖానాపూర్ మున్సిపల్ పట్టణానికి వన్నె తేవాలని ఈ సందర్భంగా బతుకమ్మ దుర్గ నవరాత్రుల శుభాకాంక్షలు మున్సిపల్ చైర్పర్సన్ అంకం మౌనిక మహేందర్లు తెలిపారు.

# సీడీఓలు, టెక్ టీమ్ రైటర్లతో వీడియో కాన్ఫరెన్స్ జిల్లా

**ఎస్పీ డా. జి. జానకి షర్మిల**

**ఖానాపూర్ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్, ఆదేశాలుమేరకు జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడంపై నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, పోలీసు అధికారులతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించా లని నాణ్యమైన దర్యాప్తు చేపట్టడం, కోర్టు విచారణలను వేగవంతం చేయడం, నేరాల్లో దోషులకు శిక్షలు పడేలా సమన్వయంతో పనిచేయడంపై వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.

**దర్యాప్తును పకడ్బందీగా పూర్తి చేయాలి :**

ప్రతి కేసులో ఎఫ్ఐఆర్ నమోదు నుంచి చార్జిషీట్ దాఖలు వరకు దర్యాప్తును నాణ్యతతో పూర్తి చేయాలి. కేసులకు సంబంధించిన సాక్ష్యాధారాలను సేకరించి, కోర్టులో సమర్థవంతంగా ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకోవాలి. దర్యాప్తులో నిర్లక్ష్యం, జాప్యం లేకుండా ప్రతి కేసు పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు.

**పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి :** చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి. విచారణ ప్రారంభం కాని కేసుల ట్రయల్స్ త్వరగా మొదలయ్యేలా చర్యలు తీసుకోవాలి. పీటీ కేసులు, పెండింగ్‌లో ఉన్న ఈ-సమ్మన్లు, చిన్నచిన్న




కేసులు, మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులను త్వరగా పరిష్కరించాలని అన్నారు. దర్యాప్తు అధికారులు, కోర్టు విధులు నిర్వహించే సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ నేరస్తులకు శిక్షలు పడే శాతం పెంచేందుకు కృషి చేయాలని తెలిపారు

**సీసీటీన్స్ లో కేసుల వివరాలు సకాలంలో నమోదు చేయాలి :**

కేసులు, కోర్టు విచారణలకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో, సీసీటీన్స్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలి. కోర్టు ప్రక్రియల్లో అవసరమైన సీసీ నంబర్లను త్వరగా పొందేలా చర్యలు చేపట్టాలి. ప్రతి కేసులో బాధితులకు సత్వర న్యాయం అందేలా అధికారులు చొరవ తీసుకోవాలని ఎస్పీ జానకి షర్మిల సూచించారు.

**విధుల నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి :**

నేరాల నియంత్రణ, నాణ్యమైన దర్యాప్తు, కేసుల త్వరిత పరిష్కారం, ప్రజల భద్రత విషయంలో ప్రతి పోలీసు అధికారి బాధ్యతతో పనిచేయాలి. పోలీసులు సాధించిన విజయాలు, చేపట్టిన మంచి పనులను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ పోలీసు శాఖపై నమ్మకాన్ని మరింత పెంచాలని ఎస్పీ జానకి షర్మిల కోరారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, నిర్మల్ డీఎస్పీ పి. శ్రీనివాస్, సీఐలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌హెచ్‌ఓలు, సీసీటీఎన్ఎస్ రైటర్లు, టెక్ టీమ్, సీడీఓలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పేదరికం గెలిచింది.. రైతు కూతురు డాక్టర్ అయ్యింది!

వర్షను సన్మానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నేరడిగొండ, అక్టోబరు 10 (ప్రజాజ్యోతి) :** కష్టపడి చదివితే ప్రతిభకు పేదరికం అడ్డంకి కాదని నిరూపించింది బుగ్గారం గ్రామానికి చెందిన గిరిజన బిడ్డ రాథోడ్ వర్ష. నిరుపేద గిరిజన రైతు రాథోడ్ బలిరాం కుమార్తె అయిన వర్ష, ఆదిలాబాద్ పట్టణంలోని రిమ్స్ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించి తన కుటుంబంతో పాటు గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఆమె సాధించిన విజయంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ సందర్భంగా శనివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వర్షతో పాటు ఆమె తండ్రి రాథోడ్ బలిరాంను ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తూ, ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ కుమార్తెను ఉన్నత చదువులు చదివిస్తున్న రాథోడ్ బలిరాం కృషి అభినందనీయమని పేర్కొన్నారు. వర్ష వైద్య విద్యలో మరింత రాణించి, తనను ఉన్నత స్థాయికి చేర్చేందుకు కష్టపడిన తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గిరిజన ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించడం సంతోషకరమని, వర్ష విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కృష్ణ, యువ నాయకులు రాథోడ్ సురేందర్, పాండు, నకులుడు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్



**నేరడిగొండ అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా గోవింద్ పూర్ గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హెల్త్ సూపర్‌వైజర్ ఎ. సంతోష్ మాట్లాడుతూ.. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు వహించాలని సూచించారు. గ్రామీణులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కాచి వడబోసిన నీటిని మాత్రమే తాగాలని ఆయన కోరారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న ఏఎన్ఎమ్ భారతి, ఆశా కార్యకర్త కౌసల్యలు గ్రామస్తులకు ఉచితంగా రక్తపోటు , మధుమేహం తదితర ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం మరియు ఆరోగ్య సలహాలను ఈ సందర్భంగా అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు.

# ఐబీ చౌరస్తా నుంచి ఎర్రవెల్లి వరకు పాదయాత్ర

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన మంచిర్యాల యువ నాయకులు



**మంచిర్యాల, 10, అక్టోబర్ (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా నుంచి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, తెలంగాణ రాష్ట్ర ఫిల్మ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పుస్కూర్ రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ఎర్రవెల్లి వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో కాంపెల్లి విజయ్, శనిగరపు శ్రీకాంత్, కుంటాల కార్తీక్ పాల్గొన్నారు. ఎర్రవెల్లికి చేరుకున్న వారు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మంచిర్యాల నుంచి ఎర్రవెల్లి వరకు పాదయాత్రగా వెళ్లి కేసీఆర్‌ను కలవడం ద్వారా ఆయన పట్ల తమకున్న అభిమానాన్ని వ్యక్తం చేశారు.

## తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మ

### సాహితి వొకేషనల్ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు
### కాలేజ్ ఇంచార్జి సనాతన రమాదేవి, ప్రిన్సిపాల్ రవి

నాగర్ కర్నూల్ అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి బ్యూరో)
తెలుగు రాష్ట్రాల్లో సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగను మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో చేసుకుంటారని కళాశాల ఇంచార్జ్ సనాతన రమాదేవి స్పష్టం చేశారు. శనివారం సాహితి వొకేషనల్ జూనియర్ కాలేజ్ అచ్చంపేట లో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరిగాయని కళాశాల ఇంచార్జి సనాతన రమాదేవి, కళాశాల ప్రిన్సిపాల్ రవి అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవి మాట్లాడుతూ విదార్థులకు చదువుతో పాటు



ఆటపాటలు ఉంటేనే మనోధైర్యం, అన్ని రంగాల్లో ముందుకు వెళ్లే విధంగా సంకల్పం ఏర్పడుతుందని అభివృధి చెందుతుందని , అన్ని రంగాల్లో ముందుకు వెళ్లే విధంగా దృఢ సంకల్పం ఏర్పడుతుందన్నారు..కాలేజ్ ఇంచార్జి సనాతన రమాదేవి మాట్లాడుతూ పసుపుతో గౌరమ్మని చేసి, ప్రకృతి సిద్ధమైన రంగురంగుల పూలతో బతుకమ్మ ను పేర్చి మన తెలంగాణ ఆడపడుచుల తరతరాల సంప్రదాయము ముందుతరాలకు అందిస్తూ, బతుకమ్మను ఆట పాటలతో చిన్న పెద్ద తారతమ్యం తేడా లేకుండా అందరం సంబరాలలో పాల్గొనడం అభినందనీయమని అన్నారు , అదేవిధంగా అచ్చంపేట ప్రజలకు శ్రేయోభిలాషులకు రాజకీయ నాయకులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కాగా జిల్లా వ్యాప్తంగా మొదటి రోజు ఎంగలి బతుకమ్మను పేర్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు సయ్యద్, సీ పి ఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి, కళాశాల సిబ్బంది ప్రసాద్, దీక్ష, రమ్య, మనీషా, కంప్యూటర్ ఆపరేటర్ ప్రసాద్ , అటెండర్ అలివేల తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందువాసి గ్రామ వలస కూలీలపై ఘోర రోడ్డు ప్రమాదం..

### ఒకరు మృతి, పలువురికి గాయాలు

ఆలంపూర్ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి):
జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం ఇందువాసి గ్రామానికి చెందిన కూలీలు ఘోర రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో ఏసేపు (48) అక్కడికక్కడే మృతి



చెందగా, నాగన్న (40) కోమాలోకి వెళ్లినట్లు సమాచారం. మరో ఇద్దరికి తీవ్ర గాయాలవడంతో పాటు, మొత్తం 32 మంది గాయపడినట్లు తెలిసింది. వివరాలకు వెళితే ఇందువాసి గ్రామానికి చెందిన సుమారు 35 దళిత కుటుంబాలు ఉపాధి కోసం మూడు రోజుల క్రితం కర్ణాటక రాష్ట్రంలోని యాదగిరి జిల్లాకు పత్తి ఏరేందుకు వలస వెళ్లారు శనివారం ఉదయం సుమారు 5 గంటల సమయంలో కూలీలు ట్రాక్టర్‌పై పనులకు జాతీయ భారత్ మాల రోడ్డుపై వెళ్తుండగా,ఎదురుగా వచ్చిన ట్రిప్పర్ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో గాయపడిన వారిని బళ్లారి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.

(బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించాలి):



ఈ ప్రమాద ఘటనపై జోగులాంబ గద్వాల జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యుడు కురుమన్న స్పందించారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద దళిత కుటుంబాలు పొట్టకూటి కోసం వలస వెళ్లిన సమయంలో ఇలాంటి ఘోర ప్రమాదం జరగడం తీవ్రంగా బాధించిందన్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా ప్రమాదంలో గాయపడిన బాధితులు త్వరగా కోలుకునేలా కర్ణాటక ప్రభుత్వం తగిన వైద్య సహాయం అందించాలని కోరారు. మృతుడి కుటుంబంతో పాటు గాయపడిన బాధితుల కుటుంబాలను ఆదుకునేందుకు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## జోగులాంబ గద్వాల జిల్లా చరిత్రలోనే మొట్టమొదటిసారిగా మాస్టర్ మెన్స్ ఫిజిక్స్ లో సత్తా చాటిన బాడీ బిల్డర్ ప్రభాకర్‌ను ఘనంగా సన్మానించిన మిత్రబృందం

ఆలంపూర్ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి):
జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణానికి చెందిన ఆర్.ఎస్ .జిమ్ ట్రైనర్ ప్రభాకర్ బెంగళూరులో నిర్వహించిన బాడీ బిల్డింగ్ పోటీల్లో టైటిల్ విన్నర్‌గా నిలిచిన సందర్భంగా






ఆయన మిత్రబృందం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ప్రభాకర్‌కు మిత్రులు శుభాకాంక్షలు తెలియజేసి, శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించారు. బాడీ బిల్డింగ్ రంగంలో ప్రతిభ కనబరిచి టైటిల్ విజేతగా నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి అయిజ పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాల మల్లికార్జున్, 14వ వార్డు కౌన్సిలర్ డా. ఎం. కృష్ణ, మాజీ కౌన్సిలర్ మహేందర్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌కు చెందిన సూరిబాబు, ప్రవీణ్ రమేష్, విజయ్ భాస్కర్, ఆర్‌ఎంపీ డాక్టర్ వీరేష్, ఆనంద రాజు, విజన్ ఆంధ్ర రిపోర్టర్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చింతరేవుల ఆంజనేయ స్వామి ఆలయంలో మహాలయ అమావాస్య ప్రత్యేక పూజలు

### వేలాదిగా తరలివచ్చిన భక్తులు,అన్నప్రసాదం పంపిణీ

ధరూర్ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల




పరిధిలోని పెద్ద చింతరేవుల గ్రామంలో వెలసిన 15వ,శతాబ్దానికి చెందిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మహాలయ అమావాస్య సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.తెల్లవారుజామున బ్రహ్మముహూర్తంలో స్వామివారికి పంచామృత అభిషేకం,ఆకు పూజ తదితర విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఆద్య చక్రవర్తి కేశవాచార్యులు తెలిపారు.
మహాలయ అమావాస్యను పురస్కరించుకుని వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.దర్శనానికి వచ్చిన భక్తులందరికీ పెద్ద చింతరేవుల అన్నప్రసాద ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.భక్తులు దాసంగం రూపంలో స్వామివారికి భక్తిశ్రద్ధలతో అన్నప్రసాదాన్ని సమర్పించారు.
వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తమ వాహనాలకు ప్రత్యేక పూజలు



చేయించుకున్నారు.భక్తులు భజనలు,కీర్తనలు ఆలపిస్తూ స్వామివారి నామస్మరణ చేశారు.కర్ణాటక ప్రాంతం నుంచి వచ్చిన భక్తులు,భజన మండలి సభ్యులు ఆలయంలో ప్రత్యేక భజనలు నిర్వహించారు.రాత్రి వేళ కూడా పలువురు భక్తులు స్వామివారి సన్నిధిలో బస చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆద్య వామనాచారి,ఆద్య కిష్టాచారి,ఆద్య మధ్వాచారి,పెద్ద చింతరేవుల అన్నప్రసాద ట్రస్ట్ సభ్యులు,వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు,మహిళలు,చిన్నారులు వేలాదిగా పాల్గొన్నారు.

## కన్నవారు దూరమైనా.. వారి ఆశీస్సులు శాశ్వతం!

### తల్లిదండ్రుల ఆశీస్సులే కొండంత బలం!
### పెత్తర మాసం సందర్భంగా శాంతమ్మ, నారాయణ గౌడ్‌లను స్మరించుకున్న మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి బ్యూరో ):
కన్నవారు కంటికి కనిపించకపోయినా.. వారు నేర్పిన విలువలు జీవితాంతం వెన్నంటే ఉంటాయి! వారి ప్రేమానురాగాలు



కాలగర్భంలో కలిసిపోవు.. వారి జ్ఞాపకాలు మనసులో చెరిగిపోవు! తల్లిదండ్రుల అనుబంధంలోని మధురిమను గుర్తుచేసుకుంటూ పెత్తర మాసం పుణ్యదినం సందర్భంగా మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ తన తల్లిదండ్రులు శాంతమ్మ, నారాయణ గౌడ్‌లను స్మరించుకున్నారు. తనను ఈ లోకంలోకి తీసుకువచ్చి, జీవితంలో ప్రతి అడుగులోనూ మార్గదర్శకులుగా నిలిచిన తల్లిదండ్రులు భౌతికంగా తన మధ్య లేకపోయినా, వారు నేర్పిన విలువలు, చూపిన ప్రేమ, అందించిన స్ఫూర్తి ఎల్లప్పుడూ తనకు దిక్సూచిగా నిలుస్తాయని ఆయన గుర్తుచేసుకున్నారు. మనిషి జీవితంలో ఎంతటి ఉన్నత స్థానానికి చేరుకున్నా, ఆ ఎదుగుదలకు పునాది వేసిన తల్లిదండ్రుల ఋణాన్ని మరచిపోలేరనే భావనను ఈ సందర్భంగా ఆయన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు అందించిన సంస్కారం, నేర్పిన క్రమశిక్షణ, చూపిన జీవిత మార్గం ప్రతి ఒక్కరికి అమూల్యమైన సంపద అని గుర్తుచేసుకున్నారు. పెత్తర మాసం సందర్భంగా తన తల్లిదండ్రుల పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ తనపై ఉండాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు మనకు జన్మనివ్వడమే కాదు.. మన జీవితానికి అర్థాన్ని, మన ప్రయాణానికి దిశను, మన ఎదుగుదలకు పునాదిని అందిస్తారు. వారు భౌతికంగా దూరమైనా.. వారి జ్ఞాపకాలు మన హృదయంలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. తల్లిదండ్రులను స్మరించుకోవడం అంటే గతాన్ని గుర్తుచేసుకోవడం మాత్రమే కాదు.. వారు మనకు నేర్పిన విలువలను ఆచరణలో పెట్టడం కూడా! పెత్తర మాసం పవిత్ర సందర్భంలో తల్లిదండ్రుల స్మృతులను నెమరువేసుకుంటూ, వారి ఆశీస్సులే తనకు కొండంత బలమనే భావనను మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ చాటుకున్నారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని బాధితురాలి వేడుకోలు

### ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చినా ఫలితం లేదని ఆవేదన

కేటీ దొడ్డి అక్టోబర్ 10(ప్రజా జ్యోతి):
జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండలం గువ్వలదిన్నె గ్రామానికి చెందిన టి.గోవిందమ్మ, తన భర్త టి.మాశప్పతో కలిసి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.తాము ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవారమని,వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్నామని ఆమె తెలిపారు.తమకు ప్రస్తుతం పూరిగుడిసె,ఖాళీ స్థలం మాత్రమే ఉన్నాయని,ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను కోరినట్లు గోవిందమ్మ పేర్కొన్నారు.అధికారులు సైతం తమ నివాస స్థలాన్ని వచ్చి పరిశీలించారని తెలిపారు.ఈ విషయమై జోగులాంబ గద్వాల జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో కూడా వినతిపత్రం సమర్పించినట్లు చెప్పారు.తమకు ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా మంజూరు చేస్తామని అధికారులు హామీ ఇచ్చినప్పటికీ,ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన సమాచారం ఇవ్వడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.నిరుపేదలమైన తమ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని,తమ ఖాళీ స్థలాన్ని పరిశీలించి,అర్హత మేరకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి,సంబంధిత అధికారులకు టి.గోవిందమ్మ విజ్ఞప్తి చేశారు.



## గద్వాల జిల్లా కలను ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత కెసిఆర్ దే..

ఆలంపూర్ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)
గద్వాల జిల్లా కేంద్రంలోని శనివారం బీరెల్లి చౌరస్తా నందు SVS బ్యాంక్వెట్ హాల్ లో తెలంగాణలో కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా ★కేసీఆర్ గద్వాల జిల్లాను ఏర్పాటు చేసి పదేళ్లు పూర్తయిన సందర్భంగా బిఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గద్వాల జిల్లా ఏర్పాట్లు పాల్గొన్న జేఏసీ, ఉద్యమకారులను బాసు హనుమంతు నాయుడు శాలువాతో ఘనంగా సత్కరించారు అంతక ముందు ప్రాణాలు కోల్పోయిన ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించి,రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గద్వాల జిల్లాను ఏర్పాటు చేసి ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి,సంక్షేమం,మౌలిక వసతులను ప్రజలకు చేరువ చేసేందుకే కేసీఆర్ మహత్తర నిర్ణయం తీసుకున్నారని గుర్తుచేశారు. తెలంగాణలో అధికార వికేంద్రీకరణ, పాలనా సంస్కరణల ద్వారా ప్రజలకు ప్రయోజనాలు.. వారి జీవితాల్లో వచ్చిన మార్పులను గుర్తుచేయాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉన్నది' అని పేర్కొన్నారు.. అదేవిధంగాగద్వాల జిల్లా కలను ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత కెసిఆర్ దే అని అన్నారు.గద్వాల జిల్లా సాధన కోసం జేఏసీలు,ఉద్యమకారులు చేసిన పోరాటం మరువలేనిది అని అన్నారు.. జేఏసీలు,ఉద్యమకారులు చేసిన పోరాటాన్ని చూసే కెసి.ఆర్ గద్వాల జిల్లాను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.. కెసిఆర్ గద్వాల జిల్లాను ఏర్పాటు చేసి జిల్లా స్థాయిలో మౌలిక వసతులు కల్పించి అద్భుతమైన కలెక్టరేట్, ఎస్పీ ఆఫీస్, మెడికల్ నర్సింగ్ కళాశాలలు రూపదిద్దుకున్నాయని గుర్తు చేశారు...ఈ పదేండ్ల కాలంలో కెసిఆర్ గద్వాల జిల్లా అభివృద్ధికి వేసిన బాటలు నేటికీ చిరస్థాయిగా నిలిచిపోయాయని అని అన్నారు.
ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి,అంగడి బసవరాజ్,కౌన్సిలర్లు సంటెన్న,గువ్వల గోపాల్,నరసింహులు,మోహన్ యాదవ్,చిత్తరి కిరణ్,కమ్మరి రాము,కోటేష్,ఆతుకూరి రెహమాన్, చక్రిధర్ రెడ్డి,ప్రతాప్,బీచుపల్లి,యూసఫ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ నాయుడు,లక్ష్మారెడ్డి,రఘు నాయుడు,తిమ్మప్ప గౌడ్,అక్బర్ భాష,మాలిక్,నరసింహులు, గోవిందు, అంజి, వెంకటేష్, రాము, మరియు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, జేఏసీ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు విజయుడుకి ఆహ్వానం

### అక్టోబర్ 12 నుంచి 14 వరకు రాష్ట్రస్థాయి హాకీ పోటీలు,

ఆలంపూర్ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి):
జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గంలో అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు విజయుడుకి70వ రాష్ట్రస్థాయి పాఠశాలల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) అండర్–17 బాలుర హాకీ టోర్నమెంట్ ఎంపిక పోటీలకు



సంబంధించిన ఆహ్వాన పత్రికను సంబంధిత అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి హాకీ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి యువ క్రీడాకారులను ప్రోత్సహించాలని అధికారులు అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు విజయుడుని కోరారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి హైస్కూల్‌లో అక్టోబర్ 12 నుంచి 14వ తేదీ వరకు ఈ పోటీలు నిర్వహించనున్నారు. అదేవిధంగా అక్టోబర్ 12వ తేదీ సోమవారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొననున్నారు. అని అధికారులు తెలిపారు.

## నిబంధనలు ఉల్లంఘించి నడుపుతున్న ప్రైవేట్ స్కూల్ మూసివేత.. అధికారుల కొరడా!

ఆలంపూర్ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి):
గద్వాల పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా సెలవు రోజుల్లో కూడా తరగతులు కొనసాగిస్తున్నారన్న సమాచారం జిల్లా





విద్యాశాఖ అధికారి , మండల విద్యాశాఖ అధికారులకు దృష్టికి వచ్చింది. దీనిపై తక్షణమే స్పందించిన అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.
ఈ క్రమంలో పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న 'అగస్త్య లోక ముద్ర' ప్రైవేట్ పాఠశాలను అధికారులు నేరుగా పరిశీలించి, వెంటనే మూసివేయించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా సెలవు రోజుల్లో స్కూళ్లు నడిపితే గుర్తింపు రద్దు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు హెచ్చరించారు.

## జిల్లా జూనియర్స్ బాలబాలికల ఖో-ఖో ఎంపికలు

### –సామ రమేష్ కుమార్

నాగర్ కర్నూల్, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):
నాగర్ కర్నూల్ జిల్లా ఖో– ఖో అసోసియేషన్ ఆధ్వ ర్యంలో జిల్లా అధ్యక్షుడు శీర్ణం నిరంజన్ యాదవ్ అధ్యక్షతన జూనియర్స్ బాలబాలికల జిల్లా జట్టు 11–10–2026న,ఎంపికలు నిర్వహించి జూనియ ర్స్ బాల బాలికల జట్టుకు ఎంపికైన వారు ఈ నెల 15–10–2026 నుండి 17–10–2026 వరకు రం గారెడ్డి జిల్లాలోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం ఖో–ఖో గ్రౌండ్ లో జరిగే 45వ,రాష్ట్ర స్థాయి ఖో–ఖో జూనియర్స్ ఇంటర్ డిస్ట్రిక్ పోటీలో పాల్గొంటారని జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధానకార్యదర్శి సామ రమేష్ కుమార్ తెలిపారు. ఈ ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు జనవరి 1–2009 తరువాత పుట్టిన రై ఉండాలనీ,ఈ ఎంపికలకు కుహాజరయ్యే క్రీడా కారులు తమవెంట ఒరిజినల్ ఆధార్ కార్డు,బోన ఫైడ్ తో హాజరుకావాలని అన్నారు.ఈ ఎంపికలో నాగర్ కర్నూల్ జిల్లా వారికిమాత్రమే వకాశం ఉం టుందని,ఇతర వివరాలకు కృష్ణ,రవికుమార్,యా దయ్యలను నేరుగా లేదా నెం : 9133148136 –9100607060 లో సంప్రదించాలని, జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సామ రమేష్ తెలిపారు.

## ఘనంగా గడ్డం కేశవమూర్తి జన్మదిన వేడుకలు

- ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం..
- జర్నలిస్టుల సేవలు అభినందనీయం..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** టీయూడబ్ల్యూజే ఐజేయు హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి జన్మదిన వేడుకలను శనివారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం గడ్డం కేశవమూర్తి చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. జర్నలిస్టుల ఐక్యతకు పెద్దపీట వేస్తూ, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజలకు, జర్నలిస్టులకు మధ్య వారధిగా నిలుస్తూ వార్తా రంగంలో తనదైన పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకుంటూ, జర్నలిస్టుల సంక్షేమానికి మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా కార్యదర్శి ఉటుకూరు సాయిరాం, కోశాధికారి విష్ణు వర్ధన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకణాల సంతోష్, తోట సుధాకర్, రాష్ట్ర హౌసింగ్ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, తెలంగాణ డిజిటల్ మీడియా ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన నాగరాజు, సీనియర్ జర్నలిస్టులు వేముల రాజేశ్వర్ రావు, దండు మోహన్, రజాక్, పాషా, సోమనర్సయ్య, దాసరి ధనుంజయ, సలెందర్ రవీందర్, చెలిక రాజేంద్ర ప్రసాద్, సిద్దోజు రాకేష్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొని గడ్డం కేశవమూర్తికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కాన్షీరాం బాటలోనే తీన్మార్ మల్లన్న అడుగులు!

- బీసీల రాజ్యాధికారమే లక్ష్యం..
- బీసీ ముఖ్యమంత్రి సాధనకు ఉద్యమిద్దాం
: కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి



**జనగామ, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** సమాజంలో శతాబ్దాలుగా అణచివేతకు గురైన బహుజన వర్గాలను చైతన్యపరిచి, వారిని రాజకీయ అధికారంలో భాగస్వాములను చేయడానికి మన్యవర్ కాన్షీరాం అనుసరించిన ఉద్యమ మార్గంలోనే తెలంగాణలో తీన్మార్ మల్లన్న ముందుకు సాగుతున్నారని మాచర్ల కల్నల్ డాక్టర్ బిక్షపతి అన్నారు. నాడు కాన్షీరాం సైకిల్ యాత్రలు, పాదయాత్రల ద్వారా గ్రామగ్రామాన పర్యటిస్తూ బహుజనుల్లో రాజకీయ చైతన్యం నింపారని పేర్కొన్నారు. అధికారానికి దూరంగా ఉన్న బహుజనులే దేశ పాలకులు కావాలనే లక్ష్యంతో ఆయన చేసిన కృషి సామాజిక, రాజకీయ రంగాల్లో కొత్త ఆలోచనలకు మార్గం చూపిందన్నారు. అదే స్ఫూర్తితో నేడు తెలంగాణ గడ్డపై తీన్మార్ మల్లన్న చేపడుతున్న పాదయాత్రలు, ప్రజా చైతన్య కార్యక్రమాలు బీసీల్లో రాజకీయ చైతన్యాన్ని పెంపొందిస్తున్నాయని బిక్షపతి అభిప్రాయపడ్డారు. గోల్కొండ కోట నుంచి ప్రారంభమైన బీసీ రాజ్యాధికార యాత్ర ద్వారా గ్రామగ్రామాన ప్రజలను కలుస్తూ, బీసీ వర్గాలకు ఎదురవుతున్న అన్యాయాలు, సమస్యలపై ప్రశ్నిస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజా చైతన్యమే ప్రధాన లక్ష్యం కాన్షీరాం తన సైకిల్ యాత్రల ద్వారా అణగారిన వర్గాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి, రాజకీయ అధికారంపై అవగాహన కల్పించారని బిక్షపతి పేర్కొన్నారు. తీన్మార్ మల్లన్న ప్రజల వద్దకు నేరుగా వెళ్లి, బీసీల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం వంటి అంశాలపై చైతన్యం కల్పిస్తున్నారని అన్నారు. బీసీలు కేవలం ఓటు బ్యాంకుగా మిగిలిపోకుండా, పాలనలో కీలక భాగస్వాములుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీల ఐక్యత, సంఘటిత పోరాటం, రాజకీయ భాగస్వామ్యంతోనే రాజ్యాధికార లక్ష్యాన్ని సాధించగలమని పేర్కొంటూ, బీసీ రాజ్యాధికారం, తెలంగాణకు బీసీ ముఖ్యమంత్రి లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని మాచర్ల కల్నల్ డాక్టర్ బిక్షపతి పిలుపునిచ్చారు.

## అక్రమ అరెస్టులతో, రవాణా వ్యవస్థను స్తంభింపజేసినా ఉద్యమం ఉధృతం

- మోది పోలీస్ బలగాలను తుపాకులతో భారత పౌరులపైకి పంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం - డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



**వరంగల్, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఓట్ చోరీకి వ్యతిరేకంగా నిరసన తెలిపేందుకు వెళ్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్, మమతా బెనర్జీ, అభిజిత్ దీప్కేతో పాటు కాంగ్రెస్, ఇండియా కూటమి కార్యకర్తలను అరెస్టు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. మోదీ చెర నుండి రాజ్యాంగాన్ని కాపాడాలని కోరారు. విమానాల్లోనే నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేయడం, ఢిల్లీకి వెళ్లే రైళ్లను నిలిపివేయడం, మెట్రో సేవలకు ఆటంకం కలిగించడం, రవాణా వ్యవస్థను స్తంభింపజేయడం ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడమేనని బీజేపీ ప్రభుత్వంపై మండిపడ్డారు.

అరెస్టులతో, రవాణా వ్యవస్థను స్తంభింపజేసి, పోలీసు బలగాలను తుపాకులతో ప్రజలపైకి పంపి ఉద్యమాన్ని అణచివేయాలని చూడటం దుర్మార్గమైన చర్య అని డాక్టర్ రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాయడం సరికాదని, ఇలాంటి చర్యలకు పాల్పడినంత మాత్రాన ప్రజల పోరాటాన్ని ఆపలేరని స్పష్టం చేశారు.

రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్, ఇండియా కూటమి కార్యకర్తలు, దేశ ప్రజలు ఓటు హక్కుల పరిరక్షణ కోసం పోరాటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎన్ని అరెస్టులు చేసినా, రైళ్లు, మెట్రోలను నిలిపివేసినా ఉద్యమం మరింత ఉధృతమవుతుందని, ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి, బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

"మోదీ, అమిత్ షా.. అరెస్టులతో ప్రజలను భయపెట్టలేరు. పోలీసు బలగాలను తుపాకులతో ప్రజలపైకి పంపడం, రవాణా వ్యవస్థను స్తంభింపజేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. 'మోదీ హటావో.. దేశ్ కో బచావో' నినాదంతో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్, ఇండియా కూటమి కార్యకర్తలు, దేశ ప్రజలు తమ పోరాటాన్ని కొనసాగిస్తారు" అని డాక్టర్ రామకృష్ణ హెచ్చరించారు.

# రెచ్చిపోతున్న మద్యం మాఫియా.. ఏరులై పారుతున్న మద్యం!

**స్టిక్కరే అనధికారిక లైసెన్స్.. సామాన్యుడి నడ్డి విరుస్తున్న దోపిడీ**

**క్వార్టర్ బాటిల్‌పై వైన్స్ వాళ్లకు రూ.15, బెల్ట్ షాపుల్లో మరో రూ.15 అదనం**

**ఆటోల్లో విచ్చలవిడిగా డోర్ టూ డోర్ మద్యం సరఫరా**

**(డ్రై డే) రోజున సైతం ఆగని అక్రమ విక్రయాలు**

**మామూళ్ల మత్తులో చూసీచూడనట్లుగా ఎక్సైజ్, పోలీసు అధికారులు**



**దేవరుప్పుల, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** దేవరుప్పుల మండలంలో మద్యం మాఫియా ఆగడాలకు అంతులేకుండా పోతోంది. నిబంధనలను తుంగలో తొక్కుతూ అక్రమార్కులు విచ్చలవిడిగా రెచ్చిపోతున్నారు. మండల కేంద్రంతో పాటు మారుమూల గ్రామాల్లో సైతం బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ప్రధాన వైన్ షాపుల నిర్వాహకులు, దళారులు సిండికేట్‌గా ఏర్పడి అక్రమ దందాకు తెరలేపారు.

**స్టిక్కర్ల దందా.. నిలువు దోపిడీ! :**

వైన్స్ నిర్వాహకులు బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేసే క్రమంలో ప్రతి క్వార్టర్ బాటిల్‌పై అదనంగా రూ.15 వసూలు చేస్తున్నారు. ఇందుకు ప్రతిఫలంగా బాటిళ్లపై ఓ ప్రత్యేక 'స్టిక్కర్' అంటించి పంపిణీ చేస్తుండటం గమనార్హం. ఈ స్టిక్కరే బెల్ట్ షాపులకు అనధికారిక 'లైసెన్స్'గా చెలామణి అవుతోంది. ఇదే అదనుగా భావిస్తున్న బెల్ట్ షాపుల నిర్వాహకులు.. గ్రామాల్లో విక్రయించేటప్పుడు ఆ క్వార్టర్ బాటి ల్‌పై మరో రూ.15 అదనంగా (మొత్తంగా రూ.30) పెంచి అమ్ముతున్నారు. ఇలా వైన్స్ యజమానులు, బెల్ట్ షాపుల నిర్వాహకులు కుమ్మక్కై నిలువుదోపిడీకి పాల్పడుతూ కూలీనాలీ చేసుకునే సామాన్య జనం నడ్డి విరుస్తున్నారు.

**ఆటోల్లో డోర్ టూ డోర్ డెలివరీ :** కిరాణా షాపులు, పాన్ డబ్బాలు అనే తేడా లేకుండా ఎక్కడ పడితే అక్కడ మద్యం దొరుకుతుండటంతో పల్లెల్లో మద్యం ఏరులై పారుతోంది. ఏకంగా ఆటోల్లో డోర్ టూ డోర్ మద్యాన్ని సరఫరా చేస్తూ హోమ్ డెలివరీ చేస్తున్నారు. నిబంధనల ప్రకారం జాతీయ పండుగలు, ముఖ్యమైన దినాల్లో మద్యం విక్రయాలు పూర్తిగా నిలిపివేయాలి.

కానీ (డ్రై డే) రోజున సైతం మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా సాగాయంటే పరిస్థితి ఎంతలా దిగజారిందో అర్థం చేసుకోవచ్చు.

**చోద్యం చూస్తున్న అధికారులు :**

ఈ అక్రమాలపై పత్రికలు, స్థానిక మీడియాలో ఎన్ని వరుస కథనాలు ప్రచురితమైనా సంబంధిత ఎక్సైజ్, పోలీసు శాఖల అధికారుల్లో ఏమాత్రం చలనం కరువైంది. అధికారుల నిర్లక్ష్యం వెనుక భారీగా మామూళ్ల బాగోతం ఉందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. నెలనెలా ముడుపులు అందుతుండటంతోనే అధికారులు పరోక్షంగా ఈ దోపిడీకి సహకరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. అధికారుల తీరుతో మండలంలో అనేక నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి గ్రామాల్లో విస్తృతంగా దాడులు నిర్వహించాలని, సామాన్యులను నిలువునా దోచుకుంటున్న అక్రమ మద్యం దందాను అరికట్టాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఉమ్మడి వరంగల్ విభజనతో పదేళ్లుగా ప్రజలకు ఇబ్బందులు..

- అశాస్త్రీయ విభజనతో చారిత్రక నగర అస్తిత్వానికి నష్టం..
- డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ధ్వజం..







**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** ఉమ్మడి వరంగల్ జిల్లాను అశాస్త్రీయంగా విభజించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నేతృత్వంలో నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు నిరసన ర్యాలీ చేపట్టి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలనా వికేంద్రీకరణ పేరుతో చేపట్టిన అశాస్త్రీయ జిల్లాల విభజనతో ఉమ్మడి వరంగల్ జిల్లా అస్తిత్వం దెబ్బతిన్నదని విమర్శించారు. ఒకే భౌగోళిక ప్రాంతంగా, ఒకే సంస్కృతితో అభివృద్ధి చెందిన చారిత్రక నగరాన్ని విడగొట్టడం వల్ల ప్రజలు పదేళ్లుగా అనేక పరిపాలనా సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు.

**జయశంకర్ సార్ పేరు విషయంలోనూ చారిత్రక తప్పిదం :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ పేరు విషయంలోనూ గత పాలకులు అనాలోచితంగా వ్యవహరించారని ఇనగాల విమర్శించారు. జయశంకర్ సార్ జన్మస్థలం అక్కంపేట గ్రామం ఆత్మకూరు మండలంలో ఉండగా, ఆయన పేరును భూపాలపల్లి జిల్లాకు పెట్టారని గుర్తుచేశారు. మహనీయుల పేర్లను జిల్లాలకు పెట్టడాన్ని తాము స్వాగతిస్తామని, అయితే వారి జన్మస్థలం, జీవితంతో ముడిపడిన ప్రాంతాల చారిత్రక ప్రాధాన్యాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు.

**ఒకే నగరంలో రెండు జిల్లాల పాలనతో గందరగోళం :** గ్రేటర్ వరంగల్ పరిధిలో నివసిస్తున్న ప్రజలు రెండు వేర్వేరు జిల్లాల పరిపాలన కిందకు రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రేషన్ కార్డులు, రెవెన్యూ రికార్డులు, భూముల రిజిస్ట్రేషన్లు, కుల ధ్రువీకరణ పత్రాలు వంటి పనుల కోసం ఏ జిల్లా కార్యాలయానికి వెళ్లాలో తెలియక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కొత్త జిల్లాలకు అవసరమైన మౌలిక వసతులు, ప్రభుత్వ కార్యాలయాల భవనాలను సకాలంలో ఏర్పాటు చేయడంలో గత ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.

ఉమ్మడి జిల్లా విభజనతో స్థానికత, ఉద్యోగ నియామకాలు, ఉద్యోగుల సర్దుబాటులో సమస్యలు తలెత్తాయని, స్థానిక యువతకు దక్కాల్సిన అవకాశాలపై ప్రభావం పడిందని విమర్శించారు. వరంగల్ ప్రాంతంలో కొత్త భారీ పరిశ్రమలు ఆశించిన స్థాయిలో రాకపోవడంతో నిరుద్యోగ సమస్య కొనసాగుతోందని అన్నారు.

**సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం పూర్తి చేస్తాం :**

వరంగల్ సెంట్రల్ జైలును తొలగించి భారీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మిస్తామని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, పనులు పూర్తి చేయడంలో జాప్యం జరిగిందని ఇనగాల ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో నిధులు కేటాయించి, ఆస్పత్రి నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టారని తెలిపారు. అధునాతన వైద్య సదుపాయాలు, అవసరమైన సిబ్బందితో ఆస్పత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ విభజనతో నగర అస్తిత్వానికి, ప్రజల భవిష్యత్తుకు జరిగిన నష్టాన్ని సరిదిద్దాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అన్నారు. చారిత్రక వరంగల్ ప్రాధాన్యాన్ని కాపాడుతూ ప్రజలకు మెరుగైన పరిపాలన అందించే దిశగా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, ఛైర్మన్లు, కుడా ఛైర్మన్, పీసీసీ సభ్యులు, జిల్లా కమిటీ ప్రతినిధులు, డివిజన్, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలి

**టిజిఎస్ఆర్టిసి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు కె.వెంకట చంద్రకళ!**



**వరంగల్, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :**

తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ నెలలో ఖాళీ కానున్న గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా ప్రజా వైద్యుడు, ఉన్నత విద్యావంతుడు, సామాజిక కార్యకర్త, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు గజ్వేల్ డిపో రిటైర్డ్ డిప్యూటీ సూపరింటెండెంట్ కె.వెంకట చంద్రకళ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ఆమె మాట్లాడుతూ.. వైద్యరంగంలో సుదీర్ఘ అనుభవం కలిగి నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వడం ద్వారా మాదిగ కులానికి రాజకీయ ప్రాతినిధ్యం పెంచినట్లు అవుతుందని తద్వారా దళిత సామాజిక వర్గానికి న్యాయం జరుగుతుందని, గౌరవం లభిస్తుందని అన్నారు. డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అనేక ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ అభివృద్ధికి పాటుపడుతునే వరంగల్, ఖమ్మం, కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, నల్గొండ ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా దళితులు, బహుజనులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతో పాటు సామాజిక న్యాయం కోసం పనిచేస్తూ అణగారిన వర్గాల గొంతుకగా నిలిచినాడని ఆమె తెలిపారు. విద్య, వైద్య, సామాజిక అభివృద్ధికి సేవలందించిన అర్హులైన వ్యక్తులకు మాత్రమే గవర్నర్ కోటాలో ప్రాధాన్యత ఇవ్వాలని, ఈ అర్హతలన్ని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు ఉన్నాయని, ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ పార్టీ పెద్దలు సానుకూలంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

## గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి అక్టోబర్ 10 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎనబోతుల దేవేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు అయిన ఎండీ అంకుశావళి, షరీఫ్ అబ్దుల్ రెహమాన్, శంషుద్దీన్, అబ్బాస్ అలీ ముస్తఫా, రజాక్, అలీ జాన్, బషీరుద్దీన్, రజాక్ గుమ్మావలి, షరీఫ్, హుస్సేన్ అక్బర్, యాకుబ్ పాషా, గుంశవలి, సాదవాలి, మహమూద్ భాష, అఖిన్ బాషా శని వారం బీఆర్ఎస్ పార్టీ లో చేరగా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర మాజీ మంత్రిపాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు.జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి. ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ ముఖ్య నాయకులు, కొండూరు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జనగామ మండలంలోని షామీర్‌పేటలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోమ్



**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** జనగామ మండలంలోని షామీర్‌పేట గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం,జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్‌షాలోమ్ సందర్శించి, ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు ప్రక్రియలో ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ, పారదర్శకంగా ధాన్యం సేకరించాలన్నారు. కొనుగోలు కేంద్రంలో అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో తేమ శాతం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని, కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం, డీటీ సీఎస్ లు, గ్రామ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు రూ.45 వేల విలువైన పుస్తకాల పంపిణీ చేసిన అభిగౌడ్



**జనగామ, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు సహాయం అందించాలనే ఉద్దేశంతో రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ సభ్యుడు, మాజీ ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభి గౌడ్ చొరవ తీసుకున్నారు. గతంలో విద్యార్థులకు అందించిన సహాయాన్ని తెలుసుకున్న పలువురు అభ్యర్థులు తమకు కూడా సహకరించాలని కోరగా, రాచకొండ ప్రశాంత్ సహకారంతో దాదాపు రూ.45 వేల విలువైన పుస్తకాలు, స్టడీ మెటీరియల్‌ను ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అందజేశారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అవసరమైన పుస్తకాలు అందించడం ద్వారా వారి ప్రిపరేషన్‌కు తోడ్పాటు అందించామని అభి గౌడ్ తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలి

- జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్
- కాటారం పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



**కాటారం, అక్టోబర్ 10, ప్రజా జ్యోతి:** ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలను అందించడమే లక్ష్యంగా పోలీస్ అధికారులు, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ అన్నారు. శనివారం కాటారం పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, ప్రతి కేసును నాణ్యతతో దర్యాప్తు చేయాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను శ్రద్ధగా విని పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటూ, శాంతిభద్రతల పరిరక్షణకు సమర్థవంతంగా విధులు నిర్వహిం చాలని పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, ఎస్సై శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## బతుకమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

- కాటారం మాజీ సర్పంచ్ తోట రాధమ్మ
- రంగురంగుల పూలతో సాంప్రదాయబద్ధంగా బతుకమ్మ అలంకరణ



**కాటారం, అక్టోబర్ 10, ప్రజా జ్యోతి:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని కాటారం మాజీ సర్పంచ్ తోట రాధమ్మ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం ఎంగిలిపూల బతుకమ్మను సంప్రదాయబద్ధంగా తయారు చేశారు. వివిధ రకాల రంగురంగుల పూలను సేకరించి, వాటిని అందంగా పేర్చి బతుకమ్మను అలంకరించారు. కుటుంబ సభ్యులంతా కలిసి ఉత్సాహంగా బతుకమ్మను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా తోట రాదమ్మ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. మహిళలందరూ ఐకమత్యంతో బతుకమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. పూల పండుగ విశిష్టతను భావితరాలకు తెలియజేస్తూ, మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మహిళలందరూ బతుకమ్మ వేడుకల్లో పాల్గొని పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే బిఎల్ఆర్ విన్నపానికి సై అన్న సర్కార్..!

## ఆయకట్టు రైతాంగానికి తీపికబురు చెప్పిన ప్రభుత్వం- ఈనెల 12న ఎడమ కాలువకు సాగర్ జలాలు విడుదల

మిర్యాలగూడ, అక్టోబర్ 10,( ప్రజాజ్యోతి ): సాగునీరు లేక నెర్రెలు వారి ఎండుతున్న పొలాలు... చెరువుల్లో కుంటల్లో నీరు లేక అడుగంటిపోతున్న భూగర్భ జలాలతో ఒట్టిపోతున్న బోర్లు... ఎల్ నినో ప్రభావంతో చలి పుట్టాల్సిన శీతాకాలంలో ఎండాకాలన్ని తలపిస్తున్న మండుతున్న ఎండలు... ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజల ఇక్కట్లను గమనించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) ప్రభుత్వానికి పరిస్థితిని విన్నవించడంతో... స్పందించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేయడంతో ఈ నెల 12న, సాగర్ ఎడమ కాలువకు కృష్ణా జలాలను విడుదల చేయాలంటూ నీటిపారుదల శాఖ మంత్రి, ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇ ఎన్ సి అధికారులను ఆదేశించారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలోని పంటలు ఎండిపోకుండా కాపాడేందుకు, తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా ఆయకట్టు రైతాంగం పేరుగాంచింది. కానీ ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జలాశయాల్లో సాగునీరు తగినంత లేకపోవడంతో పరిస్థితి భిన్నంగా మారింది. ముందుగానే సాగులోకి దిగిన రైతాంగం కళ్ళముందే పంటలు ఎండిపోతుంటే



దిక్కుతోచని స్థితిలో అన్నదాత ఆవేదన వ్యక్తం చేస్తుండగా, భూగర్భ జలాలు అడుగంటిపోయి తాగునీటికి కటకట లాడాల్సిన దుస్థితి అనేక గ్రామాల్లో నెలకొంది. క్షేత్రస్థాయిలో నిత్యం పర్యటించే ఎమ్మెల్యే బిఎల్ఆర్ పరిస్థితిని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, ప్రభుత్వానికి విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసేందుకు సుముఖత వ్యక్తం చేసింది.

నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలి :- తన అభ్యర్థనకు సానుకూలంగా స్పందించి నీటి విడుదలకు సుముఖత తెలిపిన ప్రభుత్వానికి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



కృతజ్ఞతలు తెలిపారు. విడుదలైన నీటితో ముందుగా చెరువులు కుంటలు నింపుకోవాలని తద్వారా భూగర్భ జలాలు పెరిగి బోర్లు రీఛార్జ్ అవుతాయని, నీటి వృధాను అరికట్టేందుకు రైతులు ప్రజలు కృషి చేయాలని ఎమ్మెల్యే బిఎల్ఆర్ కోరారు.

## అమ్మమ్మ జ్ఞాపకార్ధం భోజనశాల

### పూర్వ విద్యార్థి ఉదార సాయం

గరిడేపల్లి,అక్టోబర్ 10(ప్రజా జ్యోతి): ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేం దుకు పూర్వ విద్యార్థి తీగల నర్సిరెడ్డి ముందుకొచ్చారు.తన అమ్మమ్మ దొంతిరెడ్డి నరసమ్మ జ్ఞాపకార్థం జిల్లా



పరిషత్ ఉన్నత పాఠశాల కల్మలచెరువులో రూ.3 లక్షల వ్యయంతో పాత భవనా న్ని భోజనశాలగా పునర్నిర్మించా రు.భవనానికి రంగులు వేయడం తోపాటు కిటికీలు,తలుపులు ఏర్పాటు చేసి,విద్యార్థులు సౌక ర్యవంతంగా కూర్చొని భోజనం చేసేందుకు సీటింగ్ వసతిని కల్పించారు.విద్యార్థుల కు బ్యాగులను సైతం పంపిణీ చేశారు.ఈ భోజనశాలను దాత తీగల నర్సిరెడ్డి,దొంతి రెడ్డి పెదరా మిరెడ్డి,రమణరావు ప్రారంభించా రు.విద్యార్థుల సౌకర్యం కోసం దాత ముందు కొచ్చి ఆదర్శంగా నిలిచారని,ఇలాంటి సేవలు మరెందరికో స్ఫూర్తినిస్తాయని సర్పంచ్ బచ్చలకూరి శ్రీను కొనియాడారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిడమర్తి వీరబాబు,ఉపాధ్యా యులు,విద్యార్థులు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పాశం అరుణ ఉప సర్పంచ్ కందుకూరి కృష్ణారెడ్డి తదితరు లు దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామపంచాయతీకి ఎల్ఈడీ లైట్లు అందజేత

వలిగొండ అక్టోబర్ 10(ప్రజాజ్యోతి న్యూస్): వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో తల్లి జ్ఞాపకార్థంగా ఎల్ఇడి లైట్లను అందజేయడం జరిగింది. అందులో భాగంగా తమ తల్లిదండ్రులైన పాలేర్ల రాజయ్య కీ శే పాలేర్ల అంజమ్మ జ్ఞాపకార్ధంగా వారి కుమారులు పాలేర్ల వెంకటేష్, పాలేర్ల



నరసింహ లు ఏడు ఎల్ఈడి బల్బులను గ్రామపంచాయతీకి విరాళంగా అందజేయడం జరిగింది. అంతేకాకుండా వాటిని అమర్చడానికి సైతం ఖర్చును వారే భరించారు. ఇంతటి మంచి పనిని చేసిన వారికి ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న పాలేర్ల వెంకటేష్, నరసింహులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడ్డేమాన్ దేవేందర్, సెక్రటరీ సైదులు, వేముల మల్లేష్,జక్క దామోదర్ రెడ్డి, వాకిటి సంజీవరెడ్డి, కనుగొంటి పాండు నక్కలు నరేందర్ రెడ్డి,కటిక శ్రీనివాస్, వడ్డేమాన్ మధు,పర్వతం రాజు, పైల గణపతి రెడ్డి బుగ్గ మల్లయ్య, కళ్లెం జంగారెడ్డి, అలేటి పెద్దులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలి: సిపిఎం

**సీపీఎం జాతీయ నాయకుల అరెస్టుకు నిరసనగా వలిగొండలో ఆందోళన**

వలిగొండ, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి న్యూస్): సీపీఎం జాతీయ కార్యదర్శి ఎంఏ బేబీతో పాటు జాతీయ నాయకత్వాన్ని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సీపీఎం వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు




మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఓట్ల తొలగింపుపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకో కుండా ఆందోళనకారులపై నిర్బంధం ప్రయోగించడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని విమర్శించారు. నిరసన తెలిపే హక్కును అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్‌ను రాజ్యాంగబద్ధంగా నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కూర శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు కల్కూరి రామచంద్రం, కవిడే సురేష్, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, సహాయ కార్యదర్శి నానాచర్ల రమేష్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రభ డివిజన్ రిపోర్టర్ గుండెపూరి వెంకన్నకు మాతృవియోగం

### మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సంతాపం

త్రిపురారం అక్టోబర్ 10( ప్రజా జ్యోతి ): మండల కేంద్రంలో అంజనపల్లి గ్రామానికి చెందిన మిర్యాలగూడ డివిజన్ ఆంధ్రప్రభ





రిపోర్టర్ గుండెపూరి వెంకన్న తల్లి గారైన గుండెపూరి రాములమ్మ గారు అనారోగ్యంతో కన్నుమూశారు. రాములమ్మ మృతి పట్ల పలువురు నేతలు సంతాపం వ్యక్తం చేస్తూ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలతో కలసి మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమల్ల బుచ్చి రెడ్డి మరియు మాజీ యం.పి.పి గౌ సలహాదారులు అనుముల శ్రీనివాస్ రెడ్డి గార్లు భౌతికాయాన్ని సందర్శించి పూలమాల మాల వేసి ఘన నివాళులు ఘటించి మాతృమూర్తిని కోల్పోయిన గుండెపూరి వెంకన్నకు,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంజనపల్లి గ్రామ సర్పంచ్ కందుల వెంకటేశ్వర్లు గారు మాజీ సర్పంచ్ అవురేండ్ల వీరయ్య గారు గ్రామ పార్టీ అధ్యక్షులు పల్లపు ఎల్లయ్య గారు అరూరు సైదులు మండల యువ నాయకులు మజ్జిగపు శ్రీనివాస్ రెడ్డి, పడిశాల శేఖర్ అనుముల మట్టయ్య,గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు మడుపు బంగారు ,గ్రామ పార్టీ సోషల్ మీడియా మడుపు మహేష్ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

### సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య; దాయం ఝాన్సీ రాజిరెడ్డి

### గ్రామంలో బతుకమ్మ విగ్రహాల ఆవిష్కరణ

తుంగతుర్తి, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి): తెలంగాణలో పకృతిని ఆరాధించే సంస్కృతి ఒక్క తెలంగాణలోనే ఉందని గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ



నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి అన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని వెంపటి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి ఆర్థిక సహకారంతో తన తండ్రి మాజీ సర్పంచ్ దాయం విక్రమ్ రెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహాలను శనివారం ఎంగిలిపూల బతుకమ్మ రోజు గ్రామ సర్పంచ్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎల్లయ్య, ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ఆడపడుచులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రకృతిని పూజిస్తూ, పూలను దేవతగా



కొలిచే బతుకమ్మ పండుగ మహిళల్లో ఐక్యతను పెంపొందించ డంతో పాటు తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటుతుందని అన్నారు.బతుకమ్మ పండుగను గ్రామంలోని ప్రజలందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలని, పండుగ ద్వారా గ్రామంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి మంజుల రామచంద్రు,గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అంగడి పేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

### క్రీడలు యువతలో ఐక్యత, క్రమశిక్షణను పెంపొందిస్తాయి: వద్త్య రమేష్

దేవరకొండ, అక్టోబర్10, (ప్రజా జ్యోతి) : యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికి క్రికెట్ టోర్నమెంట్లు ఎంతగానో దోహదపడతాయని బీఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకుడు వద్త్య రమేష్ అన్నారు. పీ ఏ పల్లి మండలం అంగడిపేట స్టేజ్ వద్ద అంగడిపేట యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగడిపేట ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్)





క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు.
ఈ సందర్భంగా టోర్నమెంట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులను ఆయన అభినందించారు. క్రీడలు యువతలో ఐక్యత, క్రమశిక్షణ, పట్టుదల, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. అంగడి పేట యూత్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ నిర్వహణకు ఏర్పాట్లు చేయగా, స్థానిక యువత, క్రీడాభిమానులు పాల్గొన్నారు. ఈ పోటీల ద్వారా యువ క్రీడాకారులకు తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం లభించనుంది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రామావత్ చిరంజీవి, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, పెద్దిశెట్టి సత్యం, రామకృష్ణ, అమ్రు నాయక్, పాండు నాయక్, రజినీకాంత్, జాగ్రూ బావోజీ, విజయ్ నాయక్, ఘనపురం శంకర్, వెంకటయ్య, బాలు, కొండపల్లి శ్రీను, కొండలు, మురళి, జవహర్ లాల్ నాయక్, చింటూ నాయక్, కోటేష్ తదితరులు, టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గ అమ్మవారికి తొలి చీర సమర్పణ

చిట్యాల అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి): చిట్యాల పట్టణంలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయానికి స్థానిక భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి కులస్తులు శనివారం చేనేత పట్టుచీరను సమర్పించారు. ఈ నెల 11 నుండి జరుగుచున్న దేవి దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొలి రోజు పసుపు, ఎరుపు రంగులో ఉన్న చేనేత పట్టుచీరతో అమ్మవారిని అలంకరించనున్నారు. ముందుగా పట్టణంలోని హనుమాన్ ఆలయంలో చీరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చేనేత పట్టుచీర దాత చేపూరి శ్రీనివాస్ శోభ దంపతులను ఈ సందర్భంగా సత్కరించారు. అక్కడి నుండి వాహనంపై ఉంచిన వ్రతం పీటపై అమ్మవారి చిత్రపటాన్ని, చీరను కోలాటం ప్రదర్శనలతో ఊరేగింపు జరిపారు. ఉత్సాహంగా భక్తి పాటలు పాడుతూ అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. చీర దాత చేపూరి శ్రీనివాస్, సంక్షేమ సంఘం ఛైర్మెన్ జెల్లా మనోహర్ చీరను అమ్మవారి గుడి ఛైర్మెన్ మారగోని ఆంజనేయులు గౌడ్ కు అందించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్ పర్సన్ పందిరి గీతా రమేష్, వైస్ ఛైర్ పర్సన్ గుండెబోయిన శ్రీలక్ష్మీ సైదులు ను భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గంజి వెంకటేశం సన్మానించారు.ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు నాగిల్ల సుధాకర్, జెర్రిపోతుల సత్యనారాయణ, శివాలయ కమిటీ ఛైర్మెన్ రంగా వెంకటేశ్వర్లు, కనకదుర్గ దేవాలయ కమిటీ డైరెక్టర్లు బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్టా సాయిలు, ఏళ్ల మాధవి బయ్యన్న, కుమ్మరి దేవి రవి, చేనేత సహకార సంఘం అధ్యక్షులు గంజి సుధాకర్, ప్రధాన కార్యదర్శి చెరుపల్లి శ్రీనివాస్, డైరెక్టర్ మిర్యాల ప్రకాశ్, పద్మశాలి కుల పెద్దలు... జెల్లా సత్తయ్య, వలకీర్తి రమేష్, గంజి కృష్ణయ్య, గంజి గోవర్ధన్, గంజి యాదగిరి, తడక మురళి, గంజి కనకయ్య, గంజి అంజయ్య, గంజి కృష్ణయ్య, కోట రాంబాబు, కస్తూరి కృష్ణమోహన్, రాపోలు లక్ష్మయ్య, చెరుపల్లి గోవర్ధన్, గంజి యాదగిరి, మిర్యాల రామాంజనేయులు, పిల్లలమర్రి కృష్ణ, గంజి తులసి, గుజ్జరి యాదగిరి, సంగిశెట్టి నరసింహ, వనం దశరథ, గంజి శ్రీనివాస్, గుజ్జరి వెంకన్న, గందూరి శ్రీనివాస్, తాటి సాయి వర్ధన్, తడక



సాయి, మిర్యాల గణేష్, గంజి యాదగిరి, మిర్యాల గోవర్ధన్, రచ్చ దామోదర్, సూరేపల్లి సత్యనారాయణ, గుర్రం బిక్షపతి, సంగిశెట్టి మనోహర్, మిర్యాల యాదగిరి, పద్మశాలి మహిళలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ పందిరి గీత రమేష్, వైస్ ఛైర్ పర్సన్ గుండెబోయిన శ్రీలక్షి సైదులు, అమ్మవారి గుడి ఛైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ కోలాటం ఆటలో పాలుపంచుకొని అందరికీ ఉత్సాహాన్ని ఇచ్చారు. మొత్తానికి ఈ కార్యక్రమంతో పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## మానవత్వం చాటుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం

### కార్యకర్త కుమార్తె ఎంబీబీఎస్ చదువుకు రూ.1.20 లక్షల ఫీజు అందజేత

నల్లగొండ అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి ప్రతినిధి) అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అండగా



నిలిచి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మానవత్వాన్ని చాటుకున్నారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డుకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త బూడిద శేఖర్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే వేముల వీరేశం, శేఖర్ కుమార్తె సాద్విక ఎంబీబీఎస్ చదువు ఖర్చులను తానే భరిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం సాద్విక మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ ఫీజు రూ.1,20,000ను ఈరోజు ఆమెకు అందజేశారు. మిగిలిన నాలుగు సంవత్సరాల చదువు ఫీజులను కూడా తానే చెల్లిస్తానని హామీ ఇచ్చారు. దీంతో విద్యార్థిని కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, తన కుమార్తె విన్నుత్న కూడా ఎంబీబీఎస్ చదువుతోందని తెలిపారు. చదువులో ఏవైనా సందేహాలు ఉన్నా, ఇతర సహాయం అవసరమైనా తన కుమార్తెను సంప్రదించాలని సాద్వికకు సూచించారు. అనంతరం తన కుమార్తె విన్నుత్నను సాద్వికకు పరిచయం చేశారు. సాద్విక బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి అండగా నిలవడంతో పాటు, కుమార్తె వైద్య విద్యకు అయ్యే ఖర్చును భరించేందుకు ముందుకు వచ్చిన ఎమ్మెల్యే వేముల వీరేశం తీరుపై పలువురు అభినందనలు వ్యక్తం చేశారు.

## పూల సోయగాల నడుమ.. సంస్కృతి సంప్రదాయాల వైభవం!

### తెలంగాణ ఆడపడుచుల ఆటపాటలతో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ

తుంగతుర్తి, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి): తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఎంగిలిపూల బతుకమ్మ పండుగను ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో శనివారం తుంగతుర్తి మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో మహిళలు, యువతులు ఒక్కచోట చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ పండుగ సంబరాల్లో మునిగిపోయారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర రకరకాల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, వాటి చుట్టూ వలయాకారంగా చేరి మహిళలు చేసిన సందడి అందరినీ ఆకట్టుకుంది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, ప్రకృతితో ముడిపడిన జీవన విధానానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలిచింది. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను కాపాడుకుంటూ, భావితరాలకు తెలంగాణ సంస్కృతిని పరిచయం చేయడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తోందని మహిళలు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కలిసి పండుగలో పాల్గొనడంతో పల్లెల్లో పండుగ శోభ సంతరించుకుంది. పూలను పూజిస్తూ.. ప్రకృతిని ఆరాధిస్తూ.. తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటుతూ సాగిన ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ఆడపడుచుల్లో నూతనోత్సాహాన్ని నింపాయి.





## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థినుల ఎంపిక



**సిరికొండ, ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండలం తొర్లికొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 11, 12 తేదీలలో నిర్వహించనున్న 11వ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్-13 మినీ సబ్-జూనియర్ అంతర్‌జిల్లా సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ 2026--27 బాలికల విభాగం పోటీలకు సత్యశోధక్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఏ. యుగేశ్వరి, ఎం. మేఘన ఎంపికయ్యారు. ఈనెల 4న జక్రాన్‌పల్లి మండలం తొర్లికొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరిగిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య శనివారం విద్యార్థినులను అభినందించి, రాష్ట్రస్థాయి పోటీలలో ఆత్మవిశ్వాసంతో పాల్గొని, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిస్తూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. విద్యార్థినులు తమ ప్రతిభతో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు అనికేత్, అనిల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పీయం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల, సిరికొండలో దసరా ఇంటర్న్‌షిప్ కార్యక్రమాలు

**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని పీయం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల & జూనియర్ కళాశాల, సిరికొండలో వృత్తి విద్యా విభాగాల ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు పది రోజుల దసరా ఇంటర్న్‌షిప్ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా అగ్రికల్చర్ మరియు మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ విభాగాల విద్యార్థులు ఆయా రంగాలకు సంబంధించిన ప్రాయోగిక పరిజ్ఞానాన్ని, క్షేత్రస్థాయి అనుభవాన్ని పొందుతున్నారు. అగ్రికల్చర్ విభాగం విద్యార్థులు ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి, ఎరువుల వినియోగం, వ్యవసాయ ఉత్పత్తులు, రైతులకు అందించే సేవలు, వ్యవసాయ రంగంలో ఉపాధి మరియు స్వయం ఉపాధి అవకాశాల గురించి అవగాహన పెంపొందించుకుంటున్నారు. మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ విభాగం విద్యార్థులు స్థానిక ఫ్రెండ్స్ ఫోటో స్టూడియోను సందర్శించి, ఫోటోగ్రఫీ, ఫోటోషూట్, కెమెరా వినియోగం, లైటింగ్ పద్ధతులు, ఫోటో ఎడిటింగ్, డిజిటల్ మీడియా సాంకేతికతలు, స్టూడియో నిర్వహణ తదితర అంశాలపై ప్రాయోగిక పరిజ్ఞానాన్ని పొందుతున్నారు. అలాగే ఈ రంగంలో ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాల గురించి తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి గారు ఇంటర్న్‌షిప్ కార్యక్రమాలను





పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాస పురోగతిని తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ, వృత్తి విద్య ద్వారా పుస్తక పరిజ్ఞానంతో పాటు క్షేత్రస్థాయి అనుభవాన్ని పొందడం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. వ్యవసాయం, మీడియా వంటి రంగాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, ఇంటర్న్‌షిప్ ద్వారా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉద్యోగ, స్వయం ఉపాధి రంగాల్లో స్థిరపడేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాలు విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యాలు, సృజనాత్మకత, సాంకేతిక పరిజ్ఞానం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు వారిని భవిష్యత్తులో ఉపాధికి సిద్ధం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ కార్యక్రమాల్లో వృత్తి విద్య – – అగ్రికల్చర్ అధ్యాపకుడు జాడి సాయి వినయ్, మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ అధ్యాపకురాలు ఆసం ఓమ్ని శ్రీ నయని, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ప్రొప్రైటర్ నీరటి ప్రశాంత్, ఫ్రెండ్స్ ఫోటో స్టూడియో ప్రొప్రైటర్ దర్శనం రంజిత్, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి బట్టలు పంపిణీ చేసిన సర్పంచ్



**రెంజల్, అక్టోబర్ 10(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో సర్పంచ్ సుహాసినినితిన్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందికి బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దసరా పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి బట్టలు మరియు పారిశుధ్య కార్మికులకు యూనిఫాంలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ ఏకార్ పాషా, పంచాయతీ కార్యదర్శి రాంరెడ్డి, వార్డు మెంబెర్స్ విజయలక్ష్మి, అశోక్, సాయిద్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోటగిరి మండల సిపిఐ అధ్యక్షులు విట్టల్ గౌడ్ తల్లి మృతి చెందడంతో పరామర్శన



**కోటగిరి, అక్టోబర్ 10, ప్రజా జ్యోతి.** కోటగిరి మండల కేంద్రంలోని సిపిఐ మండల అధ్యక్షులు అంబటి విట్టల్ గౌడ్ తల్లి మరణించడంతో శనివారం బాన్సువాడ నియోజకవర్గం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, తనయుడు పోచారం సురేందర్ రెడ్డి, అంబటి లచ్చవ్వ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోటగిరి సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బర్ల మధుకర్, సిపిఐ నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఈ సెలవుల్లో పిల్లలకు ఇవి నేర్పించండి



**ప్రజాజ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 10** తెలంగాణ రాష్ట్రంలో నేటి నుండి దసరా సెలవులు ప్రారంభమయ్యాయి పిల్లలకు ఈ సెలవు దినాలలో మంచి అలవాట్లు నేర్పడానికి ఇది సరైన సమయం, పుస్తకాలు చదవడం, డ్రాయింగ్, పెయింటింగ్స్, చిన్నగా, క్రాఫ్ట్ పని చేయించడం నేర్పిస్తే పిల్లలకి బాగుంటుంది, అలాగే అమ్మమ్మ, నాన్నమ్మ, తాతయ్యలతో ఎక్కువగా సమయం గడిపేలా చూడండి, వారితో కవితలు, కథలు చెప్పేటట్టు చూసుకోవాలి, దీనివల్ల వారి మధ్య బంధం మంచిగా ఏర్పడుతుంది కుటుంబ విలువలు తెలుస్తాయి ఇది సరైన సమయం అని నిపుణులు చెప్తున్నారు.

## లింగంపల్లి గ్రామానికి రూ. 3.37 కోట్లతో సబ్ స్టేషన్ మంజూరు



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 10** లింగంపేట మండలంలోని లింగంపల్లి గ్రామానికి రూ.3.37 కోట్ల వ్యయంతో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరైనట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాయిరాం యాదవ్ తెలిపారు, సబ్ స్టేషన్ ఏర్పాటుతో లో-వోల్టేజి సమస్య తీరి రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందని అన్నారు, నిధుల మంజూరుకు కృషి చేసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం

● ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు(ప్రజాజ్యోతి)** సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం బండలగూడలోని మార్క్స్



నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, అనారోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య చికిత్స పొందాలని సూచించారు. సామాజిక బాధ్యతతో ముందుకొచ్చి ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ సభ్యులను ఆయన అభినందించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, చంద్రశేఖర్, అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరం

● ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్




**పటాన్‌చెరు (ప్రజాజ్యోతి)** ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్, బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ అన్నారు. బండ్లగూడలోని మార్క్స్ నగర్ కాలనీలో పటాన్‌చెరు క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్స్ సహకారంతో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ శిబిరంలో ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు, వైద్య సేవలను ఉచితంగా అందించారు. గుండె సంబంధిత సమస్యలు, జనరల్ మెడిసిన్, గైనకాలజీ, కంటి పరీక్షలతో పాటు రక్తపరీక్షలు, ఈసీజీ, 2డీ ఎకో, ఆర్థోపెడిక్ విభాగాల్లో వైద్య సేవలు అందుబాటులో ఉంచారు. వైద్య నిపుణులు ప్రజలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంపై తగిన సూచనలు అందించారు. ఈ సందర్భంగా మాద్రి పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయడంలో ఇలాంటి శిబిరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సామాజిక బాధ్యతతో ముందుకొచ్చి ఉచిత వైద్య సేవలు అందిస్తున్న పటాన్‌చెరు క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ నిర్వాహకులను ఆయన అభినందించారు. భవిష్యత్తులోనూ ప్రజా సంక్షేమానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.



## విద్యుత్ కోతలు లేకుండా నాణ్యమైన కరెంట్ సరఫరా చేయాలి

● లోవోల్టేజీ సమస్యతో బోర్ మోటార్లు చెడిపోతున్నాయి

● రైతుల ఇబ్బందులను పరిష్కరించాలని ట్రాన్స్‌కో అధికారులకు వినతి

**కొండాపూర్ ప్రజాజ్యోతి** వ్యవసాయ రంగానికి విద్యుత్ కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు పుప్పాల అనిల్ కుమార్, మాజీ ఎంపీటీసీ ప్రకాశం ట్రాన్స్‌కో అధికారులను కోరారు. లోవోల్టేజీ సమస్య కారణంగా బోర్ మోటార్లు తరచూ చెడిపోతున్నాయని, విద్యుత్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన రైతులు తమ పంట పొలాలకు విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న సమస్యలను ట్రాన్స్‌కో అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. లోవోల్టేజీ కారణంగా బోర్ మోటార్లు సరిగా పనిచేయడం లేదని, తరచూ మరమ్మతులు చేయించుకోవాల్సి రావడంతో



ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని రైతులు వివరించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాల వల్ల పంటలకు నీరందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు పుప్పాల అనిల్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేయాలని కోరారు. లోవోల్టేజీ సమస్యను తక్షణమే పరిష్కరించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. విద్యుత్ సమస్యల కారణంగా పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కొండాపూర్ ట్రాన్స్‌కో ఏడీఏ దృష్టికి తీసుకెళ్లగా, లోవోల్టేజీ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు అనిల్ కుమార్ తెలిపారు. అధికారులు స్పందించి సమస్యను త్వరితగతిన పరిష్కరించి రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన మండల ఏర్పాటుతో అభివృద్ధికి బాటలు

● కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకుల పాలాభిషేకం

● బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్



**గుమ్మడిదల (ప్రజాజ్యోతి)** నూతన మండలంగా ఏర్పాటై పదేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా గుమ్మడిదలలో బీఆర్ఎస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మండల ఏర్పాటుతోనే ప్రాంత అభివృద్ధికి బలమైన పునాది పడిందని నాయకులు పేర్కొన్నారు. బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2016లో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గుమ్మడిదలను ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక ప్రజలకు పరిపాలన మరింత చేరువైందన్నారు. మండల కేంద్రం ఏర్పాటుతో ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుబాటులోకి రావడంతో పాటు అభివృద్ధి పనులకు ఊతం లభించిందని తెలిపారు. గతంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితులు ఉండేవని, మండల ఏర్పాటు అనంతరం స్థానికంగా పరిపాలనా సౌలభ్యం మెరుగుపడిందని పేర్కొన్నారు. మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రాంత అభివృద్ధికి మండల ఏర్పాటు దోహదపడిందని అన్నారు. గుమ్మడిదల ప్రగతిలో కేసీఆర్ తీసుకున్న నిర్ణయం కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, వార్డు కౌన్సిలర్ లు రాజశేఖర్, చక్రపాణి, విజయ భాస్కర్‌రెడ్డి, నాయకులు నంద్యాల విష్ణువర్ధన్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహేష్, శేఖర్‌రెడ్డి, సదానందరెడ్డి, మొగులయ్య, అంజనేయులు యాదవ్, వినోద్ గౌడ్, రమేష్, సత్యనారాయణ, ప్రకాష్, రాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయంతో రైతులకు తప్పని తిప్పలు

● రైతు గోస వినబడుతలేదా? రైతు బాధ కనబడత లేదా?

● ప్రభుత్వ వైఖరి పై బండారి పాండు ధ్వజం!

**మునిపల్లి అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** మునిపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బండారి పాండు ప్రభుత్వ వైఖరి పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విద్యుత్తు కోతలు రైతుల పాలిట శాపంగా మారాయని రైతు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అయినా అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో అన్నదాతలో ఆందోళన మొదలైందని మండలంలోని అన్ని గ్రామాలలో వ్యవసాయ రైతులు కూలీలు కరెంటు సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని మునిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బండారి పాండు ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ సారు రైతుకు ఇచ్చిన గౌరవాన్ని గుర్తు చేశారు రైతు కంట్లో కన్నీరు కారిస్తే రాజ్యానికే శాపమని కెసిఆర్ పాలనలో రామరాజ్యం చూసామని ఇప్పుడు రావణ రాజ్యం కనిపిస్తుందని ప్రభుత్వాన్ని విమర్శించారు ప్రజలు అన్ని గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో కర్రు కాల్చి కాంగ్రెస్సు ఇంటికి పంపుతారని జోస్యం చెప్పారు. గ్రామాలలో రాత్రిపూట కరెంటు అంతరాయంతో పిల్లలు విద్యార్థులు, వృద్ధులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విద్యుత్ సరఫరా సక్రమంగా అందించి రైతులకు సహకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## అంబిటస్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

**సిద్ధిపేట,అక్టోబర్ 10 ,(ప్రజాజ్యోతి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు సిద్దిపేటలోని అంబిటస్ హైస్కూల్‌లో ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయబద్ధమైన ఆటపాటలు, కోలాటాలు, నృత్యాలతో సందడి చేశారు. చిన్నారుల ఉత్సాహం,







పూల బతుకమ్మల అందాలతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు, మన సంస్కృతీ సంప్రదాయాల వైభవానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. విద్యార్థులకు చిన్ననాటి నుంచే తెలంగాణ పండుగల విశిష్టతను తెలియజేయడం ద్వారా సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పూల పండుగకు కాకతీయ విద్యార్థుల స్వాగతం

**సిద్ధిపేట,అక్టోబర్ 10 ,(ప్రజాజ్యోతి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ వేడుకలు సిద్దిపేటలోని కాకతీయ టెక్నో హైస్కూల్‌లో ముందస్తుగా ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు









ఆటపాటలు, కోలాటాలు, నృత్యాలతో వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిద్దిపేట జిల్లా ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుడు జగ్గు మల్లారెడ్డి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులకు చిన్ననాటి నుంచే మన సంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందించేలా ఇటువంటి వేడుకలను పాఠశాలల్లో నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులు కోమటి చెరువు వద్ద బతుకమ్మలతో సందడి చేస్తూ సంప్రదాయబద్ధంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపల్ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇటీవల మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**దౌల్తాబాద్, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి)** అనారోగ్యంతో ఇటీవల మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. శనివారం దౌల్తాబాద్ మండల పరిధిలోని ముబారస్పూర్,, అహ్మద్‌నగర్ గ్రామాల్లో





బాధిత కుటుంబాలకు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలం ముబారస్పూర్ గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోటుక రామచంద్రం తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను తెలుసుకొని, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా, దౌల్తాబాద్ మండలం అహ్మద్‌నగర్ గ్రామంలో ఉద్యమ నాయకురాలు హిమాంబి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ మాజీ మండల అధ్యక్షుడు సయ్యద్ రహీముద్దీన్, మాజీ బి ఆర్ ఎస్ దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, బీ ఆర్ ఎస్ దౌల్తాబాద్ మాజీ పట్టణ అధ్యక్షుడు ఉమ్మడి నరసింహారెడ్డి, హమ్మద్ నగర్ సర్పంచ్ అలీ, ముబారస్పూర్ మాజీ ఎంపిటిసి బొట్క తిరుపతి తోపాటు బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు మాజీ సర్పంచ్ చింతకింది బాలమ్మ 17వ వర్ధంతి

- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు



**ములుగు, అక్టోబర్10 (ప్రజాజ్యోతి)** మండల కేంద్రమైన ములుగు మాజీ సర్పంచ్ చింతకింది బాలమ్మ గ్రామానికి చేసిన సేవలు చిరస్థాయిగా ఉన్నాయని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నరసారెడ్డి,ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి,వంటిమామిడి మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు విజయమోహన్,మాజీ చైర్మన్ లు జహంగీర్,సలీం,జిల్లా సర్పంచుల పోరం అధ్యక్షుడు బాల్రెడ్డి,స్థానిక సర్పంచ్ కనకయ్య తదితరులు పాల్గొని బాలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చింతకింది బాలమ్మ 17వ వర్ధంతి వేడుకలను కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వంటిమామిడి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ప్రభాకర్ గుప్త,ఎస్సై రఘుపతి,మాజీ ఎంపీపీ వెంకట్రాంరెడ్డి,మాజీ ఎంపీటీసీ లింగ హరిబాబు, అర్జున్ గౌడ్, జుబేర్, కుతాడి, శ్రీనివాస్, వాజీద్, వెంకటేష్ రామచంద్రం, నగేష్, శివారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి నరేందర్ రెడ్డి, వెంకటేష్, లక్ష్మణ్, రంగ సత్యనారాయణ, కుమార్, శివరాములు, చంద్రయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# బాలికే భవిష్యత్తుకు వెలుగురేఖ!

- చదువుతోనే ఎదుగుదల
- హక్కులతోనే భద్రత
- దేశభక్తితోనే సమగ్రత
- నేడు అంతర్జాతీయ బాలికా దినోత్సవం

**కొండపాక, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** ఆడపిల్ల అంటే ఇంటికి వెలుగు.. సమాజానికి బలం.. దేశానికి భవిష్యత్తు! నేటి బాలికలే రేపటి పౌరులుగా ఎదిగి దేశ అభివృద్ధికి, సమగ్రతకు, దేశభక్తి భావనకు దోహదపడాలి. అవకాశం కల్పిస్తే ఆడపిల్లలు ఏ రంగంలోనైనా రాణించగలరని ఎందరో మహిళలు తమ విజయాలతో నిరూపించారు. ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసి, కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహిళలు నేటి బాలికలకు ఆదర్శంగా నిలుస్తున్నారు.









### వివక్షను ఎదిరించి.. విజయాల బాటలో!

ఒకప్పుడు ఆడపిల్లలకు చదువెందుకనే భావనలు ఉండేవి. కానీ నేడు మహిళలు విద్య, వైద్యం, విజ్ఞానం, క్రీడలు, సైన్యం, పరిపాలనతో పాటు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతున్నారు. ఎన్నో అడ్డంకులను అధిగమించి సమాజంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. వారి స్ఫూర్తితో బాలికలు కూడా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి. పేదరికం, వివక్ష, బాల్యవివాహాలు వారి ఎదుగుదలకు అడ్డంకులు కాకూడదు.

### చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు!

ప్రతి బాలికకు నాణ్యమైన విద్య అందించడం తల్లిదండ్రులు, ప్రభుత్వంతో పాటు సమాజం బాధ్యత. బాలికలకు చదువుతోపాటు ఆరోగ్యం, భద్రత, సమాన హక్కులు కల్పించాలి. తమ లక్ష్యాలను ఎంచుకునే స్వేచ్ఛనివ్వాలి. దేశ చరిత్ర, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, జాతీయ సమగ్రత, దేశభక్తి విలువలను చిన్ననాటి నుంచే నేర్పించాలి. దేశాన్ని ప్రేమించే, సమాజానికి సేవ చేసే బాధ్యతాయుత పౌరులుగా బాలికలను తీర్చిదిద్దాలి.

### బాలిక ఎదిగితేనే దేశం ముందడుగు!

ఆడపిల్లను భారంగా కాకుండా భవిష్యత్తుకు బలంగా చూడాలి. ఆమె కలలకు అడ్డుకట్ట వేయకుండా ప్రోత్సహించాలి. మహిళలు సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకొని బాలికలు తమ లక్ష్యాల సాధనకు కృషి చేయాలి. బాలికలకు సమాన అవకాశాలు కల్పించి, వారి హక్కులను కాపాడినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుంది.దబాలిక చదివితే కుటుంబం వెలుగుతుంది.. బాలిక ఎదిగితే సమాజం బాగుపడుతుంది.. బాలికలు బాధ్యతాయుత పౌరులుగా మారితే దేశ సమగ్రత మరింత బలపడుతుంది! ఆడపిల్లకు అండగా నిలుద్దాం.. ఆమె కలలకు రెక్కలు తొడుగుదాం.. దేశ భవిష్యత్తుకు బాటలు వేద్దాం!

# సాహిత్యానికి సిద్దిపేట సలాం

- సిద్దిపేట ప్రగతి ప్రజలకే అంకితం
- కవుల కలానికి నా ప్రచురణ అండ
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్ధిపేట,అక్టోబర్ 10 ,(ప్రజాజ్యోతి):** సిద్దిపేట అంటే అభివృద్ధికే కాదు.. సాహిత్యానికీ ప్రత్యేక గుర్తింపు ఉందని మాజీ మంత్రి ,ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా ఆవిర్భావం పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం విపంచి కళానిలయంలో నిర్వహించిన కవి సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నంది పురస్కారాల నుంచి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుల వరకు సిద్దిపేటకు గౌరవాలు దక్కడం ఇక్కడి సృజనాత్మక ప్రతిభకు నిదర్శనమన్నారు. కవులు తమ కలాలకు పదును పెట్టాలని, సమాజాన్ని ఆలోచింపజేసే రచనలు చేయాలని పిలుపునిచ్చారు. వారి సాహిత్యాన్ని పుస్తకాలుగా తీసుకురావడానికి ప్రచురణ బాధ్యతను స్వీకరిస్తానని భరోసా ఇచ్చారు. ఒకప్పుడు ఎన్నికల సమయంలో గోడలపై కనిపించిన జిల్లా ఏర్పాటు, రైలు మార్గం, గోదావరి జలాల హామీలు నేడు సాకారమయ్యాయని హరీశ్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం సిద్దిపేటలో అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం లభించిందన్నారు. గోదావరి జలాలు, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీటి వసతులు మెరుగుపడటంతో వరి ధాన్యం ఉత్పత్తి 50 వేల మెట్రిక్ టన్నుల నుంచి ఐదు లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగిందని వివరించారు. ఒకప్పుడు పెద్దగా పరిచయం లేని ఆయిల్ పామ్ సాగు ఇప్పుడు విస్తరిస్తూ రైతులకు ఆదాయ వనరుగా మారుతోందని తెలిపారు. సిద్దిపేటకు





రైలు మార్గం రావడం మరో కీలక మార్పుగా అభివర్ణించారు. మహిళా డిగ్రీ కళాశాల, పీజీ కళాశాల, మెడికల్ కాలేజీ, వ్యవసాయ, పశువైద్య విద్యాసంస్థలు, పాలిటెక్నిక్ కళాశాలలు, బీ-ఫార్మసీ, నర్సింగ్, పారామెడికల్ సంస్థలు, కేంద్రీయ విద్యాలయం వంటి విద్యాసంస్థలు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే అవసరం మరింత తగ్గేలా రాబోయే పదేళ్లలో న్యాయ కళాశాల, విశ్వవిద్యాలయం సాధించడమే తదుపరి లక్ష్యమని వెల్లడించారు. వైద్య సేవలను ప్రజలకు చేరువ చేసేందుకు బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు వెయ్యి పడకల ప్రభుత్వ ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకొచ్చామని, క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులకు చికిత్స పొందేందుకు పేద, మధ్యతరగతి కుటుంబాలు హైదరాబాద్‌కు వెళ్లాల్సిన పరిస్థితిని తగ్గించేందుకు సిద్దిపేటలోనే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను విస్తరించే దిశగా కృషి చేస్తామన్నారు. గతంలో పారిశుధ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొన్న సిద్దిపేటలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థతో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చామన్నారు. పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు వ్యవసాయం, విద్య, వైద్య రంగాల్లోనూ మార్పులు తీసుకురావడానికి కృషి చేశామన్నారు. సిద్దిపేట అభివృద్ధి వెనుక ప్రజల ఆశీస్సులు, సహకారం ఉన్నాయని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్‌కు అండగా నిలిచిన సిద్దిపేట ప్రజల పాత్రను గుర్తుచేశారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాతే జిల్లా ఆవిర్భావం, అభివృద్ధికి కొత్త అవకాశాలు లభించాయన్నారు. పదేళ్ల ప్రగతి ఏ ఒక్కరిదో కాదని, సిద్దిపేట ప్రజలందరి సమష్టి కృషి ఫలితమని పేర్కొంటూ దశాబ్ది ఉత్సవాలను జిల్లా ప్రజలకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు.

## నేటి నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

- గ్రామగ్రామాన కొలువుదీరనున్న దుర్గమ్మ
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**కొండపాక, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** కొండపాక మండలంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందడి మొదలుకానుంది. నేటి నుంచి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో దుర్గామాత విగ్రహాలను ప్రతిష్ఠించి, తొమ్మిది రోజులపాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించనున్నారు.



**గ్రామగ్రామాన అమ్మవారి కొలువు..**

నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆయా గ్రామాల్లో భక్తులు మండపాలను అందంగా అలంకరిస్తున్నారు. అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించి, ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, హారతులు, భజన కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. నవరాత్రుల్లో అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి పూజించడం ఆనవాయితీ. ఈ ఉత్సవాలతో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొననుంది.

**మరపడగ ఆలయంలో ప్రత్యేక ఉత్సవాలు..**

మండల పరిధిలోని మరపడగ గ్రామంలోని సంతాన మల్లికార్జున స్వామి ఆలయంలోనూ శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అమ్మవారి ఆశీస్సులు పొందేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉంది. దేవీ నవరాత్రుల సందర్భంగా గ్రామాల్లో భక్తి పారవశ్యం వెల్లివిరియనుండగా, అమ్మవారి నామస్మరణతో ఆలయాలు, పూజా మండపాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకోనున్నాయి.

## కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

- ఓటర్ల జాబితా నుంచి తొలగించిన ఓట్లను తిరిగి చేర్చాలి
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరి రవీందర్



**కొమురవెల్లి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):-** కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తాడూరి రవీందర్ డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా నుంచి ఓట్లను తొలగిస్తున్నారంటూ ఆరోపిస్తూ శనివారం కొమురవెల్లి మండల కేంద్రంలో సీఐటీయూ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం, ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి దిష్టిబొమ్మను దహనం చేశారు.

## సర్ నమోదు పారదర్శకంగానే కొనసాగింది

- ఓటు నమోదు మన హక్కు బాధ్యత కూడా
- ఇందిరానగర్ ఆరో నెంబర్ వార్డు కౌన్సిలర్ అనిల్ కుమార్





**తాండూరు అక్టోబర్ 10 ప్రజాజ్యోతి :** గత కొంతకాలంగా కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణలో భాగంగా సర్ నమోదు ప్రక్రియకు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అనిల్ కుమార్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డ్ నెంబర్ 6లో ఉన్న ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఒక్కొక్కరికి రెండు ఓట్లు ఉన్న ఓటర్లలో ఒకరికి ఒక ఓటు మాత్రమే అనే నినాదం ఈ ప్రక్రియతో 100 శాతం సక్సెస్ అయిందని చెప్పారు. అదేవిదంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న సర్ నమోదు విషయంలో ఏవిధమైన అవకతవకలు జరగలేదని అంతా పారదర్శకంగానే కొనసాగిందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం కొత్తగా నమోదైన ఓటర్లలో ఇదివరకు 2002 లో ఓటు హక్కు ఉన్న వారి కుటుంబ వివరాలను నమోదు చేయలని ఆదేశాలు సరైనవేనని గుర్తు చేశారు. ఓటు హక్కు పొందిన వారిలో గత 24 ఏళ్ల క్రితం ఉన్న కుటుంబ సభ్యుల సంబంధాలను ఆచరణలోకి తీసుకోవడంతోనే డబుల్ ఓటు ను నియంత్రించ గలిగారని చెప్పారు. ఇందులో సరైన ఆధారాలు లేకపోవడం మూలంగానే కొందరికి నోటీసులు జారీ చేసిన విషయం వాస్తవమని అట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సరైన ఆధారాలు బిఎల్ఓ కు అందజేయడంతో ఓటు నమోదు ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందన్నారు. అంతేకానీ సర్ నమోదు ప్రక్రియ పారదర్శకంగానే కొనసాగుతుందని గుర్తు చేశారు. ఏ ఒక రాజకీయ పార్టీతో అధికార యంత్రాంగానికో మద్దతు ఇచ్చే విధంగా సర్ ప్రక్రియ లేదని చెప్పారు.

## నడిగడ్డ తాండ సమస్యలపై సిఆర్పిఎఫ్ అధికారులతో ఎమ్మెల్యే భేటీ





**శేరిలింగంపల్లి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** మియాపూర్ డివిజన్ పరిధిలోని నడి గడ్డ తండా, సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలలో గల సమస్యలపై చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై శనివారం యూసఫ్ గూడ లోని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సి ఆర్ పి ఎఫ్) దక్షిణ విభాగం కార్యాలయంలో సి ఆర్ పి ఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ తుమ్మల విక్రమ్ ని తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో మర్యాదపూర్వకంగా కలిసి చర్చించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... నడిగడ్డ తండా, సుభాష్ చంద్రబోస్ నగర్ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరిగినది అని, నడిగడ్డ తండా లో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల ను యుజిడి పైప్ లైన్ నిర్మాణం పనులకు అనుమతులు ఇవ్వాలని పిఏసి చైర్మన్ గాంధీ సి ఆర్ పి ఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ తుమ్మల విక్రమ్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది. మియాపూర్ మెట్రో పిల్లర్ నంబర్ 600 నుండి మియాపూర్ మెట్రో స్టేషన్ వరకు సర్వీస్ రోడ్డు విస్తరణ లో భాగంగా సి ఆర్ పి ఎఫ్ అధీనంలో ఉన్న స్థలంలో రోడ్డు వేయడానికి అనుమతులు ఇవ్వాలని, రోడ్డు సగంలో ఆగిపోయింది అని, ప్రజలకు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయి అని, పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని సర్వీస్ రోడ్డు వేయుటకు అనుమతులు ఇవ్వాలని ప్రయాణికులకు, వాహనదారులకు, ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగునని, రోడ్డు అందుబాటులోకి వస్తె ఎంతో ప్రయోజనం చేకూరుతుంది అని, ప్రజలకు సమయం, ఇంధనం ఆదా అవుతుంది అని, ప్రజలకు సాంత్వన చేకూరుతుంది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.

నడిగడ్డ తండా నుండి హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ బొల్లారం రోడ్డు పక్కన మురుగు నీరు చేరి వాహనదారులకు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని, యుజిడి పైప్ లైన్ నిర్మాణం పనులకు అనుమతులు ఇప్పిస్తే వెంటనే పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, మురుగు నీరు మళ్లింపు ద్వారా కాలనీలో ప్రశాంతమైన వాతావరణం కల్పించడం జరుగుతుంది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ సందర్భంగా సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ దక్షిణ విభాగం కార్యాలయంలో సి ఆర్ పి ఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ తుమ్మల విక్రమ్ మాట్లాడుతూ... పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసినపై అంశాల పై సానుకూలంగా స్పందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ అధికారులు సీఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఎస్ ఈ శ్రీకాంతిని, ఏఈ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన పిఏసి చైర్మన్ గాంధీ





**శేరిలింగంపల్లి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆడపడుచులందరికి ఎంగిలి పూల బతుకమ్మ పర్వ దిన శుభాకాంక్షలు తెలియచేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. చందానగర్ డివిజన్ పరిధిలోని పిజెఆర్ స్టేడియం లో బతుకమ్మ పర్వదినం సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు మాజీ చైర్ పర్సన్ రాగం సుజాత యాదవ్ జయంతి సందర్భంగా రాగం సుజాత నాగేందర్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి మండల గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం అసోసియేషన్ వారు సంయుక్తంగా నిర్వహించిన మెగా బతుకమ్మ సంబరాల కార్యక్రమంలో గౌరవ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి. హనుమంత రావు, మాజీ ఎమ్మెల్యే, మాజీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ త్రిపురనేని వెంకటరత్నం, తాజా మాజీ కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, జగదీశ్వర్ గౌడ్, నార్నె శ్రీనివాస రావు, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి బతుకమ్మ వేడుకలను ప్రారంభించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... బతుకమ్మ' పండుగను తెలంగాణ రాష్ట్రంలో భాద్రపదమాసం అమావాస్య నుండి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. ఈ బతుకమ్మ (గౌరమ్మ) పండుగ లేదా సద్దుల పండుగ చివరి రోజు జరుపుకుంటారు అని, తెలంగాణ ఆడబిడ్డలందరికీ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆడబిడ్డలందరికి ఎంగిలి పూల బతుకమ్మ పర్వదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. అదేవిధంగా పిజె ఆర్ స్టేడియంలో శనివారం అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళ సోదరీమణులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 8వ వార్డులో వీధి కుక్కల పట్టివేత

ప్రజల భద్రతకు ప్రాధాన్యం.. చిన్నారుల రక్షణకు ప్రత్యేక చర్యలు






**పరిగి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా శనివారం 8వ వార్డులో వీధి కుక్కలను పట్టుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ టీ. రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్‌పర్సన్ సూచనలతో 8వ వార్డు కౌన్సిలర్ హబీబున్నీసా అయ్యూబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.

ఇటీవల వీధి కుక్కల దాడులతో చిన్నారులు, ప్రజలు భయాందోళనలకు గురవుతున్న నేపథ్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా చిన్నారులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, కాలనీవాసులకు రక్షణ కల్పించేందుకు వీధి కుక్కలను పట్టుకునే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు అన్నారు.

ఈ సందర్భంగా కౌన్సిలర్ హబీబున్నీసా అయ్యూబ్ మాట్లాడుతూ.. ప్రజల భద్రతే తమ ప్రాధాన్యమని, ప్రజా సంక్షేమమే తమ బాధ్యత అని అన్నారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వడ్డే అంజి, వడ్డే రాజు, కాశీఫ్, ముజమెల్, శంకర్, ఉమర్, వీరమణితో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును నిర్వీర్యం చేసే కుట్రను అడ్డుకోవాలి

- ఏదుల నుంచి డిండికి నీటి తరలింపు ఉత్తర్వులను రద్దు చేయాలి..

ముకుంద నాగేశ్వర్



**పరిగి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** ఉమ్మడి మహబూబ్‌నగర్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లోని సుమారు పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా ఏదుల నుంచి డిండి ప్రాజెక్టుకు నీటిని తరలించే ఉత్తర్వు లను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జలసా ధన సమితి నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు ముకుంద నాగేశ్వర్ డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్‌లో పాలమూరు-రంగారెడ్డి జలసాధన జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పరిరక్షణ, పెండింగ్ పనుల పూర్తి, రైతులకు సాగునీటి అందుబాటుపై చర్చించి పలు తీర్మానాలు చేసినట్లు తెలిపారు. ప్రాజెక్టులో భాగంగా తెలంగాణలోనే అత్యంత ఎత్తయిన ప్రాంతంలో నిర్మించాల్సిన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌తో పాటు ఉద్దండాపూర్, కరివెన, వట్టెం, ఏదుల, నార్లాపూర్ రిజర్వాయర్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ రిజర్వాయర్లను పూర్తిచేయడం ద్వారా ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల రైతులకు సాగునీటి ప్రయోజనాలు కల్పించాలని పేర్కొన్నారు. ఏదుల నుంచి డిండి ప్రాజెక్టుకు నీటి తరలింపునకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను రద్దు చేసే వరకు వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సమావేశంలో తీర్మానించినట్లు ముకుంద నాగేశ్వర్ వెల్లడించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిస్థాయిలో నిర్మించి రైతుల ప్రయోజనాలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.

## పోలీసులు ప్రజలకు ఉన్న సంబంధాలు కొనసాగించాలి

- శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పత్రే కీలకం
- తాండూర్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డిఎస్పి



**తాండూరు అక్టోబర్ 10 ప్రజా జ్యోతి :** పోలీసులు ప్రజలకు ఉన్న సంబంధాలను నిరంతరం కొనసాగించడంతోనే కేసుల విషయంలో పురోగతి సాధిస్తామని తాండూర్ డి.ఎస్.పి నర్సింగ్ యాదయ్య సూచించారు. శనివారం రోజు తాండూరు సబ్ డివిజన్ పరిధి గౌతాపూర్ గ్రామ శివారులోని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని డి.ఎస్.పి నర్సింగ్ యాదయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరణ్ కోట్, పెద్దేముల్, బషీరాబాద్, యాలాల మండలంలోని పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల పురోగతిని సాధించడంతోపాటు ప్రజలకు పోలీసులకు ఉన్న సంబంధాలు నిరంతరం కొనసాగించాలని సూచించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులకు అవసరమైన మేరకు పోలీసులు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ఎప్పటికప్పుడు కేసులకు సంబందించిన రికార్డులను నమోదు చేయడం వంటి వాటిపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని సిఐ ని ఆదేశించారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలల్లోని ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. ముఖ్యంగా కర్ణాటక రాష్ట్రం నుంచి అక్రమ రవాణాలో భాగంగా గంజాయి మాదకద్రవ్యాల నియంత్రణపై పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాకుండా ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉందని ప్రస్తుతం ప్రజలు అప్రమత్తంగా ఉండేందుకు అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వలన్నారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల రిత్యా ఇసుక తరలింపును అడ్డుకోవలసిన అవసరం ఉందన్నారు.

అత్యధికంగా ఇసుక తరలించడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి రానున్న వేసవిలో తీవ్ర నీటి సమస్య వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రస్తుతం శాంతిభద్రతల విషయంలో సక్సెస్ సాధించామని పోలీసు సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరమేష్ ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఎస్కీలో ఈవీ బ్యాటరీ సస్టైనబిలిటీ ఇంజినీర్ల

# స్నాతకోత్సవంలో పట్టాల ప్రదానోత్సవం





**శేరిలింగంపల్లి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** హైదరాబాద్‌లోని ఇంజినీ రింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆటోమోటివ్ రంగానికి చెందిన ఈవీ బ్యాటరీ సస్టైనబిలిటీ ఇంజినీర్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ లోని నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ అండ్ ఎడ్యుకేషన్ ట్రెనింగ్ ఆమోదించిన నైపుణ్య పట్టాల ప్రదానోత్సవాన్ని 2026 అక్టోబర్ 10వ తేదీన నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పుణెలోని సింబయాసిస్ ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్, సింబయాసిస్ ఇంటర్నేషనల్ (డీమ్డ్ యూనివర్సిటీ)కు చెందిన డాక్టర్ శ్రుతి పాటిల్‌తో పాటుగా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా అధికారులు ఈ సర్టిఫికేట్లను అభ్యర్థులకు అందచేశారు. భారతదేశంలోనే తొలిసారిగా ఎస్కీ ఆధ్వర్యంలో ప్రారంభిం చిన ఈ 600 గంటల నైపుణ్యాభివృద్ధి కోర్సును 2026 ఫిబ్రవరిలో ప్రారంభించారు. ఎలక్ట్రిక్ వాహనాల పెరుగుదల నేపథ్యంలో ప్రస్తుత బ్యాటరీలోని రకాలు, వాటి నిర్మాణంలో వాడిన టెక్నాలజీ, బ్యాటరీ రీ సైక్లింగ్ విధానాలు, బ్యాటరీ భద్రత, పర్యావరణ అంశాలు, బ్యాటరీలో వాడే ప్రమాదకర పదార్థాల నిర్వహణ, రీ సైక్లింగ్ అనంతర చర్యలు, బ్యాటరీల సుస్థిరత రంగాల్లో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అభ్యర్థుల్లో పెంపొందించడమే ఈ కోర్సు ప్రధాన ఉద్దేశం. ఈ కోర్సులో భాగంగా 300 గంటల ప్రాక్టికల్ శిక్షణ, 150 గంటల థియరీ, మరొక 150 గంటల ఆన్ ది జాబ్ శిక్షణ ఇస్తారు. సర్టిఫికెట్స్ ప్రదానోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పుణెలోని సింబయాసిస్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్, సింబయాసిస్ ఇంటర్నేషనల్ కు చెందిన డాక్టర్ శ్రుతి పాటిల్ మాట్లాడుతూ... స్వయం ఉపాధి, పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి నైపుణ్యాధారిత కోర్సులు ఎంతో అవసరమన్నారు. ఐటీ, సర్వీస్ సెక్టార్ సాధించిన అభివృద్ధిని ప్రస్తావిస్తూ, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్సెస్, ఏజెంటిక్ ఏఐ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల్లో నైపుణ్యాలను పెంపొందించు కోవడం వృత్తిపరమైన విజయానికి ఎంతో అవసరమని తెలిపారు. ఐఈఐ పూర్వ అధ్యక్షుడు డాక్టర్. జి. రంగనాథ్. మాట్లాడుతూ.... 2023--2024లో తాను ఐఈఐ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశామని, ప్రస్తుత ఐఈఐ అధ్యక్షుడు మనీష్ మహేంద్ర కొఠారి నిరంతర కృషి, సంబంధిత మంత్రిత్వ శాఖ నుంచి అవసరమైన ఆమోదం లభించ దంతో ఈ కార్యక్రమం 2026లో కార్యరూపం దాల్చిందని పేర్కొన్నారు. ఐఈఐ అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీ సంజయ్ సేన్ మాట్లాడుతూ... పరిశ్రమలు, సాంకేతిక రంగాల్లో మారుతున్న అవసరాలకు అనుగుణంగా మరిన్ని నైపుణ్యాధారిత కోర్సులను ప్రవేశపెట్టేందుకు ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ప్రణాళికలు రూపొందిస్తోందని తెలిపారు. కోర్సుల వివరాల కోసం ఆసక్తి గల అభ్యర్థులు, ఐఈఐ. అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. ఎస్కీ డైరెక్టర్ కల్నల్ హర్పాల్ సింగ్ గ్రేవల్ మాట్లాడుతూ... పచ్చదనం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిచ్చే భారతదేశ నిర్మాణంలో నైపుణ్యవంతులైన నిపుణులను తయారు చేయడానికి ఈవీ బ్యాటరీ సస్టైనబిలిటీ ఇంజనీర్ కోర్సు ఒక ముఖ్యమైన ముందడుగు అని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఎస్కీ ప్రాంగణంలో డిసెంబర్ 18 నుంచి 20 వరకు నిర్వహించనున్న 41వ ఇండియన్ ఇంజినీరింగ్ కాంగ్రెస్ సందర్భంగా విడుదల చేయనున్న స్ప్రింగర్ పుస్తకంలో ప్రచురణ ఏఐ ఆధారిత పరిశోధనా పత్రాలను సమర్పించాలని డాక్టర్ శ్రుతి పాటిల్‌ను కోరారు. ఈ కార్యక్రమశీలో ఐఈఐ ఉపాధ్యక్షులు శ్రీ సజ్జన్ సింగ్ యాదవ్, లోచన్ కుమార్ అధికారి, ఐఈఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రమణ నాయక్, వాసవి మోటార్స్ సీఈఓ డాక్టర్ వెంకటేశ్‌తో పాటు విద్యా, పారిశ్రామిక, ఇంజినీరింగ్ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

## అల్లాపూర్ గ్రామ అభివృద్ధే లక్ష్యం

- మురుగు కాలువలు, నీరు, విద్యుత్ సమస్యలకు పరిష్కారం
- సర్పంచ్ యువ నాయకుడు జంగం వీరయ్య



**బషీరాబాద్, అక్టోబర్ 10, ప్రజాజ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం అల్లాపూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని సర్పంచ్, యువ నాయకుడు జంగం వీరయ్య అన్నారు. గ్రామంలో మురుగు కాలువలు, తాగునీరు, విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని పేర్కొన్నారు. గ్రామంలో విద్యుత్ వోల్టేజ్ లేకుండా వాడవాడలో మురుగు కాలువల శుభ్రపరచడం దోమల మందు స్ప్రే చేయడం గ్రామంలో ప్రతి స్తంభానికి వీధిలైట్లు వేయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కే శామప్ప ప్రశాంత్ అంజిలప్ప రాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### జీవనశైలి వైద్యంతో

## బర్న్అవుట్‌కు చెక్




**హైదరాబాద్, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి) :** ఉద్యోగ ఒత్తిడిని అధిగమించి, అసంక్రమిత వ్యాధులను నివారించడంలో జీవనశైలి వైద్యం కీలకమని తెలంగాణ వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జె. చొంగ్తూ ఐఏఎస్ కన్నారు. శనివారం నగరంలోని ఓ హోటల్‌లో ఇండియన్ సొసైటీ ఆఫ్ లైఫ్‌స్టైల్ మెడిసిన్(ఐఎస్ఎల్ఎం) నిర్వహించిన 7వ అంతర్జాతీయ సదస్సు(ఐఎస్ఎల్ఎంకాన్-26)కు ఆమె హాజరయ్యారు. 'ఫ్రమ్ బర్న్అవుట్ టు బ్యాలెన్స్ : హెల్త్ త్రూ లైఫ్‌స్టైల్ మెడిసిన్' థీమ్‌తో నిర్వహించిన ఈ సదస్సులో ఆమె మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలి, పోషకాహారం, వ్యాయామం, తగిన నిద్ర, ఒత్తిడి నిర్వహణతో వ్యాధులను నివారించవచ్చని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ తెలంగాణ అధ్యక్షుడు డా. పి. కిషన్, మాజీ అధ్యక్షుడు డా. డి. ద్వారకానాథ్ రెడ్డి, ఐఎస్ఎల్ఎం అధ్యక్షురాలు డా. లక్ష్మి సుందర్ పాల్గొన్నారు.

## ఓటు హక్కు పరిరక్షణకు బీఆర్ఎస్ ధర్నా



**ఎల్బీనగర్, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి) :** ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని, ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ాx=) ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్ల తొలగింపుపై పారదర్శకత పాటించాలని డిమాండ్ చేస్తూ ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఓటర్ల జాబితాలో అక్రమాలపై వస్తున్న ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. శాంతియుత నిరసన తెలిపే హక్కును అడ్డుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని నాయకులు పేర్కొన్నారు. నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులను నిర్బంధించడాన్ని ఖండిస్తూ, వారిని క్షేమంగా స్వరాష్ట్రాలకు పంపించాలని కోరారు. ఓటు హక్కు, భావవ్యక్తీకరణ స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.

ఓటర్ల జాబితాలో అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ప్రధాని నరేంద్ర మోదీ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, రఘువీర్ రెడ్డి మహేష్ యాదవ్ విఠల్ రెడ్డి ఉద్యమకారులు, మహిళలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివ శంకర మహామాయే అలయంలో భాద్రపద మాస అమావాస్య పూజలు





**ఉప్పల్, అక్టోబర్ 10, ప్రజా జ్యోతి :** శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం, ఉప్పల్‌లో భద్రపద మాస అమావాస్య సందర్భంగా అమ్మవారి విశేష పూజలు, అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పొజి బలవంత చారి, బిక్షపతి, రాజగోపాల చారి, శ్రీనివాస్, మధు, విజయ్, చోల్లేటి శ్రీనివాస్, శ్రీధర చారి పాలేర్ల గోపి, శామీర్ పేట హనుమంత్ రెడ్డి, మామిళ్ళ మల్లేష్, సాగు నగేష్, కృష్ణరెడ్డి, ఏసురి యాదగిరి జగన్, నర్సింహా రెడ్డి అభిరామా, కృష్ణ, గురువయ్య గౌడ్, నవీన్, ముదుగొండ రావి, ప్రవీణ్ రెడ్డి, నర్సింహా చారి, తీగ విట్టల్ రావు కొత్తకొండ రమేష్ మహేష్ జగన్, బిక్షపతి, రామ్ ప్రకాష్ గోపి చారి, పసుపు నేటి రమేష్, వెంకటయ్య, కుమార్, భాస్కర్ చారి, నవీన్ గౌడ్ రాజు, సందీప్, మహేష్ కుమార్, ప్రశాంత్ కుమార్ పవన్ కుమార్, భవాని శంకర్, సంతోష్ కుమార్ లక్ష్మణ్, సంతోష్ కుమార్ బంటి, శ్రీను, శ్రీనివాస్ గౌడ్ గణేష్ గౌడ్, యది గౌడ్ వెంకటేష్, తదితర భక్తులు పాల్గొన్నారు.

## ఊటూరులో గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

### ఈ నెల 12న లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహణ

కరీంనగర్ టౌన్ అక్టోబర్ 10( ప్రజా జ్యోతి )
కరీంనగర్ మరియు రామగుండం లయన్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో, రేకుర్తి ఐ హాస్పిటల్ మరియు వెంకటాద్రి హాస్పిటల్ వారి సౌజన్యంతో ఈ నెల 12వ తేదీ సోమవారం మానకొండూరు మండలం ఊటూరు గ్రామంలో ఉచిత కంటి, దంత వైద్య మరియు జనరల్ ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నారు. గ్రామానికి చెందిన రామగుండం లయన్స్




క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ ముద్దసాని ప్రమోద్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ ముద్దసాని ప్రదీప్ రెడ్డి మరియు ముద్దసాని లక్ష్మా రెడ్డి సోదరులు తమ తల్లి కీ.శే. ముద్దసాని వసుమతి దేవి గారి స్మారకార్థం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు.
ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే శిబిరంలో నిపుణులైన వైద్యులతో కంటి పరీక్షలు, దంత చికిత్సలు నిర్వహించడంతోపాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందించనున్నారు. కంటి ఆపరేషన్ అవసరమైన వారిని రేకుర్తిలోని కంటి ఆసుపత్రికి ఉచితంగా తీసుకెళ్లి, ఆపరేషన్ అనంతరం తిరిగి ఇంటికి చేర్చే సదుపాయం కల్పించనున్నారు.
శిబిరానికి వచ్చే వారికి భోజన వసతి కూడా ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఊటూరు గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముద్దసాని ప్రదీప్ రెడ్డి కోరారు.

## అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి )
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. వావిలాలపల్లిలోని



అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ మైదానంలో అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అండ్ కాలేజెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలకు ఆయన సతీమణి డాక్టర్ వి. వనజా నరేందర్ రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి, దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు.బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతీ వైభవానికి ప్రతిబింబమని, తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు రంగురంగుల బతుకమ్మలను తీసుకురాగా, జానపద గేయాలపై నృత్య ప్రదర్శనలు, దాండియా ఆటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబురాలు

కోరుట్ల, అక్టోబర్ 10 ప్రజాజ్యోతి
కోరుట్ల పట్టణంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు రంగురంగుల




పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటాలతో సందడి చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కొప్పుల శ్వేత మాట్లాడుతూ, బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, భావితరాలకు మన సంస్కృతిని పరిచయం చేయడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## రోగుల ఇబ్బందులకు చెక్.. ఆసుపత్రిలో సీసీ ఫ్లోరింగ్



పెద్దపల్లి ప్రతినిధి 10 అక్టోబర్ 2026 ప్రజా జ్యోతి:
పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల రవాణాకు ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించిన మెడికల్ సూపరింటెండెంట్ చొరవతో సీసీ రోడ్డు తరహా పటిష్టమైన ఫ్లోరింగ్ పనులు పూర్తయ్యాయి. ఆసుపత్రిలోని సీవోటీ విభాగం నుంచి టీ–హబ్‌కు ఎక్స్‌రే కోసం రోగులను వీల్‌చైర్లు, స్ట్రెచర్లపై తీసుకెళ్లే మార్గంలో ఫ్లోరింగ్ సరిగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదురయ్యేవి. అత్యవసర సమయాల్లో రోగులను తరలించడంలోనూ జాప్యం జరిగేది. ఈ సమస్యను గుర్తించిన సూపరింటెండెంట్ వెంటనే స్పందించి, సంబంధిత మార్గంలో ఫ్లోరింగ్ పనులు పూర్తి చేయించారు. దీంతో రోగులను ఎక్స్‌రే విభాగానికి సులభంగా, సురక్షితంగా తరలించే అవకాశం ఏర్పడింది. రోగుల సౌకర్యాలకు ప్రాధాన్యమిస్తూ, ఆసుపత్రిలో సమస్యలు తలెత్తినప్పుడు తక్షణ చర్యలు తీసుకుంటామని సూపరింటెండెంట్ తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగులపై విషప్రచారం సిగ్గుచేటు

### పెన్షన్ భిక్ష కాదు.. ఉద్యోగి హక్కు: దారం శ్రీనివాస్ రెడ్డి

కరీంనగర్, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి )
ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్, సేవలపై వాస్తవాలను పక్కనపెట్టి ప్రజల్లో అపోహలు కలిగించేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులపై లోక్‌సత్తా జయప్రకాశ్ నారాయణ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్య, వైద్యం, భద్రత సహా ప్రజలకు సేవలు అందించడంలో ఉద్యోగుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఎన్నో కష్టాలు, పోటీ పరీక్షల ద్వారా ఉద్యోగాలు సాధించి ప్రజాసేవలో నిమగ్నమయ్యే ఉద్యోగుల సేవలను కించపరచడం తగదన్నారు.పెన్షన్ అనేది భిక్ష కాదు.. జీవితకాల ప్రజాసేవ అనంతరం గౌరవప్రదమైన జీవితం గడిపేందుకు అవసరమైన ఆర్థిక భద్రత అని స్పష్టం చేశారు. ఉద్యోగుల పెన్షన్లపై చర్చించేటప్పుడు ప్రజాప్రతినిధుల పెన్షన్లు సహా అన్ని ప్రజా వ్యయాలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు.తెలంగాణలో పెండింగ్ డీఏలు, పీఆర్సీ, ఆరోగ్య పథకాలు, పదవీ



విరమణ ప్రయోజనాల వంటి సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగుల పనితీరుపై నిర్మాణాత్మక విమర్శలు చేయవచ్చని, అయితే కొందరి లోపాలను మొత్తం ఉద్యోగ వ్యవస్థకు ఆపాదించడం సరికాదని పేర్కొన్నారు. ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు మానుకుని, వాస్తవాల ఆధారంగా బాధ్యతాయుతంగా మాట్లాడాలని జయప్రకాశ్ నారాయణకు సూచించారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఉద్యోగ సంఘాలు కట్టుబడి ఉన్నాయని దారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి సంగం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా నుంచి అర్హులైన వారి పేర్ల తొలగింపుపై నిరసన

### భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి

### సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వివిధ పార్టీల నాయకుల డిమాండ్

కోరుట్ల, అక్టోబర్ 10 ప్రజాజ్యోతి
ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారనే ఆరోపణలను నిరసిస్తూ వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాస్వామ్య సంఘాల నాయకులు కోరుట్ల పట్టణంలో ఆందోళన చేపట్టారు.




పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ, సమాజ్‌వాదీ పార్టీ, కమ్యూనిస్టు పార్టీలు, ఎం.పి.జె. తదితర ప్రజాస్వామ్య శక్తుల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని, భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.

– ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలి
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఓటు హక్కు భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన అత్యంత కీలకమైన ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లను సరైన కారణాలు లేకుండా ఓటర్ల జాబితా నుంచి తొలగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అభిప్రాయపడ్డారు. ఓటర్ల జాబితా రూపకల్పనలో పూర్తి పారదర్శకత పాటించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా ఎన్నికల సంఘం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

– పేర్ల తొలగింపుపై సమగ్ర విచారణ చేపట్టాలి
ఓటర్ల జాబితా నుంచి అర్హులైన వారి పేర్ల తొలగింపునకు సంబంధించి వస్తున్న ఆరోపణలపై ఎన్నికల సంఘం సమగ్ర విచారణ జరిపించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో బాధ్యులుగా తేలిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా చూడటంతో పాటు, ఓటు హక్కుకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఎన్నికల సంఘం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ప్రజాస్వామ్య పరిరక్షణకు, ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడేందుకు రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్య శక్తులన్నీ ఐక్యంగా ముందుకు రావాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ నిరసన కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్, సీపీఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, సమాజ్‌వాదీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుతారి రాములు, ఎం.పి.జె. కోరుట్ల అధ్యక్షుడు మొహమ్మద్ నసీర్, జమాతే ఇస్లామీ హింద్ కోరుట్ల అధ్యక్షుడు ఇలియాస్ అహ్మద్ ఖాన్, ఎం.పి.జె. కోరుట్ల జనరల్ సెక్రటరీ అంజద్ అలీ, అబ్దుల్ బారి, కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, రాజేష్ తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిరంకుశ ధోరణిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### ఎమర్జెన్సీ నాటి పరిస్థితులను గుర్తుచేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలు.

జగిత్యాల, అక్టోబర్ 10, ప్రజాజ్యోతి.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ ధోరణిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి టి. జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. 1975లో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించి, ప్రజాస్వామ్య హక్కులను హరించారని చెప్పే బీజేపీ నాయకులు, ప్రస్తుతం తమ ప్రభుత్వ విధానాల ద్వారా ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కలిగిస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల సంస్కరణలు, ఓటర్ల జాబితాల నిర్వహణ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) ప్రక్రియ వంటి అంశాలపై ప్రజలకు అనేక సందేహాలు ఉన్నాయని తెలిపారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ప్రజాస్వామ్య వ్యవస్థల స్వతంత్రతపై కేంద్ర ప్రభుత్వ చర్యలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.
కాక్‌రోచ్ జనతా పార్టీ (CJP) పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమాల ద్వారా రాజకీయ ప్రత్యర్థులను ఇబ్బందులకు గురిచేయడం, ఇంటెలిజెన్స్, మిలిటరీ సేవలను వినియోగించుకోవడం, దేశ రాజధాని ఢిల్లీలో ఆంక్షలు విధించడం వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ఢిల్లీలో చేపడుతున్న నిర్బంధ చర్యలు, రాజకీయ కార్యకలాపాలపై ఆంక్షలు ఎమర్జెన్సీ నాటి పరిస్థితులను గుర్తుకు తెస్తున్నాయని అన్నారు. బీజేపీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం



ప్రజాస్వామ్య సంప్రదాయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని జీవన్‌రెడ్డి ఆరోపించారు. భారత రాజ్యాంగం దేశ ప్రజలకు కల్పించిన హక్కులను పరిరక్షించేందుకు, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రజాస్వామ్యవాదులు, రాజకీయ నాయకులు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన గ్రామ సర్పంచి రమాదేవి



ఎలిగేడు, అక్టోబర్ 10: (ప్రజా జ్యోతి)
ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పనులు చేస్తున్న కూలీలకు గ్రామ సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్ మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఎండ తీవ్రతలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మజ్జిగ అందిస్తున్నట్లు తెలిపారు. ఎల్ నినో ప్రభావకు ఎండ తీవ్రతకు శరీరంలో నీటి శాతం తగ్గకుండా ఉండేందుకు మజ్జిగ, నీరు వంటి ద్రవ పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని కూలీలకు సూచించారు. గ్రామంలో ఉపాధి హామీ పనులకు హాజరవుతున్న కూలీలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి పనుల్లో కూలీలు అందిస్తున్న సేవలను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ సాగర్ వార్డు సభ్యులు ఆసంపల్లి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో బీజేపీ, బీఆర్ఎస్‌ది మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీయం

కరీంనగర్ టౌన్ అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి )
శనివారం: కరీంనగర్‌లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పరస్పర రాజకీయ ప్రయోజనాల కోసం మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీయాలకు పాల్పడుతున్నాయని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి విమర్శించారు. రెండు దశాబ్దాలుగా ప్రజలను రాజకీయ నాటకాలతో మభ్యపెడుతున్నాయని ఆరోపించారు. శనివారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పరోక్షంగా బీజేపీకి సహకరించి ఆ పార్టీ పాలకవర్గం ఏర్పాటుకు తోడ్పడిందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిపై ఇప్పుడు ఆ పార్టీ నాయకులే మాట్లాడుతున్నారని, అప్పట్లో ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. గణేశ్ నిమజ్జనానికి నీటి విడుదల అంశంలో బీజేపీ, బతుకమ్మ ఏర్పాట్లపై బీఆర్ఎస్ రాజకీయ డ్రామాలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ రాజకీయాలపై ప్రజల్లో విసుగు పెరుగుతోందని, రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై నిష్పక్షపాతంగా పోరాడే నాయకత్వానికి ప్రజలు మద్దతి స్తారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన అభివృద్ధి,




సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు వరాల నర్సింగం, పర్వతం మల్లేశం, కాంతాల జగన్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## బీర్ పూర్ మండల ఎలక్ట్రికల్, ప్లంబర్ యూనియన్ అధ్యక్షుడిగా చీర్నేని నరేష్ ఏకగ్రీవ ఎన్నిక

బీర్ పూర్, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):
బీర్ పూర్ మండల ఎలక్ట్రికల్ మరియు ప్లంబర్ యూనియన్ అధ్యక్షుడిగా బీర్ పూర్ గ్రామానికి చెందిన చీర్నేని నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో ఆయన చేసిన సేవలను గుర్తించి, మండలంలోని సుమారు 70 మంది సభ్యులు ఆయనను వరుసగా



రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తనకు మద్దతు తెలిపిన మిత్రులకు, సభ్యులకు నరేష్ కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ ఉపాధ్యక్షుడిగా బండారి శ్రీనివాస్ (తుంగూర్), ప్రధాన కార్యదర్శిగా అరిపెల్లి పూర్ణచందర్ (చెర్లపెల్లి), కోశాధికారిగా అడెపు జగదీష్ (తుంగూర్) ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## నేటితో అన్నప్రసాద వితరణకు ఏడాది పూర్తి

### ఎల్లారెడ్డిపేట: అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సేవా సమితి

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 10( ప్రజా జ్యోతి )
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సేవా సమితి వ్యవస్థాపకులు రాజు దేశ్‌పాండే ఆదేశాల మేరకు ప్రతి అమావాస్య రోజున రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని వివిధ ప్రాంతాల్లో స్థానిక అయ్యప్ప మాలధారులు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సేవా కార్యక్రమం నేటితో ఏడాది పూర్తి చేసుకుంది. ఈ



సందర్భంగా అయ్యప్ప మాలధారులు మాట్లాడుతూ, ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని, సేవాభావంతో ప్రతి అమావాస్య రోజున అన్నప్రసాద వితరణ కొనసాగిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ ఈ సేవా కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు రైజింగ్ సన్ విద్యార్థిని సహస్ర

పెద్దపల్లి ప్రతినిధి 10 అక్టోబర్ ప్రజా జ్యోతి:
పెద్దపల్లి స్థానిక రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థిని సహస్ర రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ నెట్‌బాల్ పోటీలకు ఎంపికైంది. సెప్టెంబర్ 30న పాఠశాలలో జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఆసిఫాబాద్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో సహస్ర




పాల్గొననుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయీద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు హకీమ్ ఖాన్ విద్యార్థినిని అభినందించారు. రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ చాటి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు తగురం తిరుపతి వివరాలను వెల్లడించారు.

## రైతులకు ఎస్సారెస్పీ నీళ్లు.. పంటలకు భరోసా!

### పంటలు చేతికొచ్చే వరకు ప్రయత్నాలు ఆగవు
### రాష్ట్ర ప్రభుత్వ విప్ విజయరమణారావు

పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 10 ప్రజా జ్యోతి:
ఎల్‌నినో ప్రభావంతో సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఊరట కల్పించేలా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల



చేశారు. సాగునీటి కొరతతో పంటలు దెబ్బతినకుండా కాపాడేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించాయని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు తెలిపారు. శనివారం నిజామాబాద్ జిల్లా పోచంపాడు వద్ద విడుదల చేసిన నీరు రేవల్లి డిస్ట్రిబ్యూటరీ ద్వారా డి–86, డి–83 ప్రధాన కాలువల నుంచి పెద్దపల్లి నియోజకవర్గ పంటలకు సోమవారం వరకు అందుతుందని వెల్లడించారు. వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంతో రైతులు సాగునీటి సమస్యను ఎదుర్కొంటున్న నేపథ్యంలో పంటలను కాపాడటమే లక్ష్యంగా నీటి విడుదలకు కృషి చేసినట్లు పేర్కొన్నారు. పంటలు చేతికొచ్చే వరకు తమ ప్రయత్నాలు కొనసాగుతాయని భరోసా ఇచ్చారు. రైతులు అందుబాటులోకి వచ్చిన నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. నీటి విడుదలకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబులకు కృతజ్ఞతలు తెలిపారు.

## టాలెంట్ స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



సత్తుపల్లి అక్టోబర్10(ప్రజా జ్యోతి) తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను టాలెంట్ స్కూల్, శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు రంగు,రంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి పండుగ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు బతుకమ్మ పాటలు పాడుతూ, సంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు. పండుగ ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఐకమత్యం, ప్రకృతి పరిరక్షణ వంటి విలువలను విద్యార్థులకు తెలియజేశారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణతో విద్యార్థుల్లో మన సంప్రదాయాల పట్ల గౌరవం, సాంస్కృతిక,చైతన్యం పెంపొందుతాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పులి శ్రీనివాస్ రావు, ప్రిన్సిపాల్ పులి అరుణ, పాఠశాల ఇన్‌చార్జ్ శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గీతాంజలి స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు

ముదిగొండ నవంబర్ 10 (ప్రజా జ్యోతి) ముదిగొండ మండల పరిధిలోని గోకినపల్లి గ్రామం లో ఉన్న గీతాంజలి స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. పాఠశాల హెచ్ ఎం యలిశెట్టి నాసరయ్య సార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి కోలాటం పాటలు ద్వారా ఆటపాటలతో ఉల్లాసంగా బతుకమ్మ దేవత ముందు డ్యాన్స్ చేసారు. ఈ సందర్భంగా గీతాంజలి స్కూల్ హెచ్ ఎం యలిశెట్టి నాసరయ్య మాట్లాడుతూ.. తెలంగాణ ఆడపడుచుల ఆత్మ గౌరవ ప్రతీకలు, మన సంస్కృతి సాంప్రదాయాలు వైభవానికి నిలువెత్తు నిదర్శనం. ప్రకృతిని ఆస్వాదిస్తూ పూజించే అపురూప



పండుగ బతుకమ్మ అని పూల పరిమళాలతో ప్రతి ఇల్లు ఆనందంగా ఉండాలని ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాలలో ఎమ్మెల్యే రాగమయి పూజలు

సత్తుపల్లి అక్టోబర్10(ప్రజా జ్యోతి) పట్టణంలోని గుడిపాడు లోగల శివాలయంలో, బుగ్గపాడు శివాలయం పితృ అమావాస్య సందర్భంగా, సత్తుపల్లి





శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పూజల్లో పాల్గొని అర్చకులకు స్వయంపాకం అందించి, శనివారం పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు, నియోజకవర్గ ప్రజలు ప్రతి ఒక్కరూ సుఖ,సంతోషాలతో వర్ధిల్లాలని, మహాశివుని దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, అభివృద్ధి చెందాలని కోరారు. ఆమె వెంట ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు ఉన్నారు.

## అమ్మను కొలిస్తే అంతా శుభమే

- డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల
- శివనగర్‌లో అమ్మ ఆగమనంలో పాల్గొన్న కొత్వాల



పాల్వంచ అక్టోబర్ 10. ప్రజాజ్యోతి.. అమ్మలు కన్న అమ్మ పెద్దమ్మను కొలిస్తే, పూజిస్తే అంతా శుభమే జరుగుతుందని డిసిఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శ్రీదేవి దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా పాల్వంచ



పట్టణం పరిధిలోని శివనగర్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ దుర్గా సేవాసమితి (శివనగర్ యూత్ సర్కిల్) ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవ మండపం నిర్మించారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి అమ్మవారి ఆగమనం కార్యక్రమం నిర్వహించారు. మహిళలు హారతులు పట్టుకుని ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ నిర్వాహకులు ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవాలు నిర్వాహకులు సంతోష్ రెడ్డి (బబ్లు), శ్రీరాం, సాయి, ప్రకాష్, గణేష్, బేతంశెట్టి విజయ్, చిన్నపండు, ఫణి తదితరులు పాల్గొన్నారు.

## హరిహర క్షేత్ర ఆలయ కమిటీ పాలకవర్గం నియామకం

ఇల్లందు, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి) పట్టణంలోని జెకె కాలనీలో గల హరిహర క్షేత్ర ఆలయ కమిటీని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచనల మేరకు పాలక మండలిని రాష్ట్ర దేవదాయ శాఖ నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయ కమిటీ చైర్మన్ గా రాజూరి మంజుల, పాలకవర్గ సభ్యులుగా లింగంపల్లి శ్రీనివాస్, చెరుకుమల్ల శంకర్, నల్ల సురేష్ కుమార్, బొల్లి శబరీష్, బత్తుల చెంచమ్మ లను నియమించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కరవకుండా అన్ని రకాల జాగ్రత్తలు పాటిస్తామని తెలిపారు. తనకు హరిహర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ గా దేవదాయ శాఖకు సూచనలు చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.



## హైకోర్టు ఆదేశాలను అమలు చేయని రాష్ట్ర ప్రభుత్వం

- కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలుకు సిద్ధమవుతున్న టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి రాష్ట్ర ప్రభుత్వంపై కోర్టు ధిక్కరణ (కాంటెంప్ట్ అఫ్ కోర్ట్ ) చర్యలు తీసుకునేందుకు పిటిషనర్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సిద్ధమవుతున్నారు. మీడియా అక్రెడిటేషన్ కమిటీలలో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ కు ప్రాతినిధ్యం ఇవ్వాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం జారీ చేసిన కీలక ఉత్తర్వుల గడువు ముగిసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉత్తర్వులను అమలు చేయకపోవడం పై పిటీషనర్ మామిడి సోమయ్య తీవ్ర ఆవేదన చెందుతూ, ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పులను, ఆదేశాలను నిర్ణీత కాలంలోగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగానికి ఉంటుంది. ఒకవేళ ఆ నిబంధనలను పాటించకపోతే, దానిని న్యాయవ్యవస్థను ధిక్కరించినట్లు భావిస్తూ 'కోర్టు ధిక్కరణ చట్టం,1971 (కాంటెంప్ట్ అఫ్ కోర్ట్స్ యాక్ట్ , 1971) కింద తగిన చర్యల కోసం బాధితులు కోర్టును ఆశ్రయించవచ్చు. అయితే రాష్ట్ర, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీలలో తమ టీడబ్ల్యూజేఎఫ్ సంఘానికి ప్రాతినిధ్యం ఇవ్వకపోవడాన్ని సవాలు చేస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య రాష్ట్ర హైకోర్టు ను ఆశ్రయించారు. కేసును విచారించిన హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పు పడుతూ, టీడబ్ల్యూజేఎఫ్ కు అన్ని జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ (డీఎంఏసీ)లలో ప్రాతినిధ్యం ఇవ్వాలని ఆగస్టు మూడో తేదీన హైకోర్టు ఆదేశించింది. ఈ ఆదేశాలను ఆరు వారాల్లో గా అమలు చేయాలని కూడా కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే కోర్టు ఆదేశాల అమలు గడువు ముగిసినా ఆదేశాలను అమలు చేయకుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దీంతో పిటీషనర్ మామిడి సోమయ్య తిరిగి హైకోర్టు ను ఆశ్రయించి రాష్ట్ర ప్రభుత్వం పై కోర్టు ధిక్కరణ కేసు వేయడానికి సిద్ధమవుతున్నారు. ఇటీవలి కాలంలో వివిధ ప్రభుత్వ విభాగాలు న్యాయస్థానాల ఆదేశాలను నిర్లక్ష్యం చేయడంపై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలోనే, తమకు అనుకూలంగా వచ్చిన తీర్పుపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో, బాధ్యులైన ఉన్నతాధికారులపై కోర్టు ధిక్కరణ కేసు దాఖలు చేసేందుకు పిటిషనర్ మామిడి




సోమయ్య తరఫు న్యాయవాదులు ముసాయిదా సిద్ధం చేస్తున్నారు. త్వరలోనే ఈ పిటిషన్ హైకోర్టులో దాఖలు కానుంది. కోర్టు ఆదేశాలను బేఖాతరు చేసినందుకు గానూ సంబంధిత శాఖల ముఖ్య కార్యదర్శులు,ఉన్నతాధికారులు,అన్ని జిల్లాల డీపీఆర్వోలను ఈ కేసులో ప్రతివాదులుగా చేర్చనున్నారు. ఈ ధిక్కరణ కేసు ద్వారానైనా ప్రభుత్వంలో కదలిక వచ్చి హైకోర్టు ఆర్డర్ అమలు అవుతుందా? లేక కాంటెంప్ట్ అఫ్ కోర్ట్ యాక్ట్ ద్వారా జైలు పాలవుతారా? అనేది వేచి చూడాలి.

## ఖమ్మం -నల్గొండ -వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ జిల్లా అధ్యక్షలు నాగండ్ల దీపక్ చౌదరి ల ఆధ్వర్యంలో నిర్వహించనైనది. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ,భారతదేశ మొట్ట మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి అనంతరం మన తెలంగాణ రాష్ట్రీయగీతాన్ని, జాతియ గీతాన్ని ఆలపించి సమావేశం ప్రారంభించనైనది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు , రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి , శాసనసభ సభ్యులు మట్టా రాఘమయిదయానంద్, మాలోత్ రాందాస్ నాయక్ , కోరం కనకయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రేణులు అందరు కంకణ బద్ధులై పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములై పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి



సర్వోత్తంరెడ్డి ని గెలిపించాలని శ్రేణులకు దిశా నిర్దేశం చేసినారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య,మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరావు, బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజి చైర్మన్ రాయల నాగేశ్వరరావు,హస్తకలల అభివృద్ధి సంస్థ మాజి చైర్మన్ నాయుడు సత్యనారాయణ,రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాలరెడ్డి,సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,టి పి సి సి ప్రధాన కార్యదర్శి బేబీ స్వర్ణకుమారి,రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి అంజనీ కుమార్,జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య,మాజి మార్కెట్ కమిటి చైర్మన్ మానుకొండ రాధాకిశోర్,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, బొడ్డు బొందయ్య, పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, సయ్యద్ హుస్సేన్, అసిఫ్,విప్లవ కుమార్, యాసిన్ మరియు జిల్లా, నగర కాంగ్రెస్ కమిటి కార్యవర్గ సభ్యులు, బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రేణులు అందరికి ధన్యవాదాలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి.

## ఏజెన్సీలలో రాత్రి వేళ ఊక లారీల దందా..

- ఊక లారీల తెరవెనుక ఏం జరుగుతోంది..?
- వేస్ట్ కాదు.. బంగారమే..! ఊకతో లక్షల్లో లాభాలు..
- పగలు నిద్ర.. రాత్రి రవాణా..! ఓవర్ లోడ్ తో టాక్స్ ఎగవేత..!
- ఊక చాటున పీడీఎస్ బియ్యం, అక్రమ కలప స్మగ్లింగ్ జరుగుతుందా..?
- బిల్లు లేదు.. పర్మిట్ లేదు.. అయినా లారీలు జోరుగా..!
- బాయిలర్లకు ఇంధనంగా ఊక..! ఫ్యాక్టరీలకు అడ్డగోలు సరఫరా..
- మార్కెట్ కమిటీ నిబంధనలు బేఖాతరు - యథేచ్ఛగా అక్రమ తరలింపు..
- రాత్రి 10 దాటితే చాలు.. సబ్ డివిజన్ రోడ్లపై ఊక లారీల రాజ్యం..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి. అక్టోబర్ 10. ప్రజాజ్యోతి.. భద్రాద్రి మణుగూరు సబ్ డివిజన్ ప్రాంతంలో రాత్రి 10 గంటలు దాటితే చాలు రోడ్లపై ఊక లారీలు వరుస కడుతున్నాయి. సాధారణంగా వేస్ట్ అనుకునే వరి ఊక వెనుక ఇప్పుడు లక్షల రూపాయల వ్యాపారం దాగి ఉంది. వరి మిల్లుల్లో వడ్లు మర ఆడిన తర్వాత వచ్చే పై పొట్టునే ఊక అంటారు. ఇది వేస్ట్ కాదు, బంగారంతో సమానం తెలుస్తోంది. పేపర్ మిల్లులు, స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీలు, ఇటుక బట్టీలలో బొగ్గుకు బదులుగా బాయిలర్లలో ఇంధనంగా దీనిని వాడుతున్నారు. అలాగే కోళ్ల దాణా, పశువుల దాణా తయారీలో, ఇటుకలు, ప్లైవుడ్ తయారీలో కూడా దీనికి విపరీతమైన డిమాండ్ ఉంది. ఈ డిమాండ్ నే అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. మిల్లు దగ్గర టన్ను ఊక 3000 రూపాయలు ఉంటే, ఫ్యాక్టరీలకు చేరేసరికి 6000 నుండి 7000 రూపాయల వరకు పలుకుతోంది. ఒక లారీలో 10 నుండి 15 టన్నులు పడుతుంది. అంటే ఒక్క ట్రిప్పుకే 30 నుండి 40 వేల వరకు లాభం వస్తోంది. ఈ లాభం కోసమే ఊక లారీల అక్రమ దందా మొదలైంది. పర్మిట్ లో 15 టన్నులు ఉంటే 25 టన్నుల వరకు ఓవర్ లోడ్ వేసి అర్ధరాత్రులు తరలుస్తున్నారు. దీనికి బిల్లు,జీఎస్టీ కట్టరు, దీంతో ప్రభుత్వానికి భారీగా పన్ను నష్టం వాటిల్లుతోంది.



అసలు విషయం ఏంటంటే ఈ ఊక లారీలన్నీ రాత్రి పూటే ఎందుకు తిరుగుతున్నాయనేదే అందరి అనుమానం ఏర్పడింది. పగటి పూట ఆర్టీఏ, పోలీసు చెక్ పోస్టుల్లో తనిఖీలు ఉంటాయని, పట్టుబడతామని భయంతో అక్రమార్కులు రాత్రి వేళను ఎంచుకుంటున్నారు. మరీ ముఖ్యంగా ఊక లారీల చాటున మరో పెద్ద దందా కూడా నడుస్తోందనే ఆరోపణలు ఉన్నాయి. లారీ పైన ఊకను కప్పేసి లోపల పీడీఎస్ బియ్యాన్ని, అక్రమంగా కొట్టిన అటవీ కలపను తరలిస్తున్నారనే అనుమానాలు బలంగా వినపడుతున్నాయి. పగలు అయితే ఈజీగా దొరికిపోతారనే రాత్రి సమయంలోనే ఈ స్మగ్లింగ్ ఎక్కువగా జరుగుతోంది. నిబంధనల ప్రకారం ఊకను ఒక జిల్లా నుండి మరో జిల్లాకు తరలించాలంటే మార్కెట్ కమిటీ అనుమతి, సరైన వేబిల్లు తప్పనిసరిగా ఉండాలి. కానీ ఇక్కడ తిరుగుతున్న చాలా లారీలకు ఆ అనుమతులే లేవు. ఎలాంటి పత్రాలు లేకుండా యథేచ్ఛగా రవాణా సాగిస్తున్నారు. దీనికి తోడు కొన్ని ఫ్యాక్టరీల యాజమాన్యాలు కూడా ఈ అక్రమ రవాణాను ప్రోత్సహిస్తున్నారని కొంత సమాచారం. పగటి పూట కరెంటు సమస్యలు, పొల్యూషన్ కంట్రోల్ అధికారుల తనిఖీల భయంతో ఫ్యాక్టరీలు రాత్రి పూటనే ఊకను కొనుగోలు చేస్తున్నాయని తెలుస్తోంది. మణుగూరు సబ్ డివిజన్ ఏరియాలో రాత్రి వేళ కనిపించే ప్రతి ఊక లారీ వెనుక 90 శాతం అక్రమ రవాణా, ఓవర్ లోడ్, పన్ను ఎగవేత కోణం ఉంటుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ దందాపై సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ ఎవరైనా ఫిర్యాదు చేస్తే ఆర్టీఏ, సివిల్ సప్లై, మైనింగ్ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేస్తే ఈ అక్రమ దందా మొత్తం బయటపడే అవకాశం ఉందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. పగటి పూట పొల్యూషన్ కంట్రోల్ అధికారుల తనిఖీలు ఉంటాయని, కరెంటు కోతలు ఉంటాయని, చాలా ఫ్యాక్టరీలు రాత్రి పూటనే ఊకను కొనుగోలు చేస్తున్నాయని తేటతెల్లం అవుతోంది. దీంతో రాత్రి వేళ ఊక లారీల రాకపోకలు మరింత పెరిగిపోతున్నాయి. ఫలితంగా ఓవర్ లోడ్ తో వెళ్తున్న లారీల వల్ల రోడ్లు దెబ్బతింటున్నాయని, రాత్రి వేళ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని క్లుప్తంగా తెలుస్తోంది. ఈ దందాపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే దృష్టి సారించాలని ఆర్టీఏ, సివిల్ సప్లై, మైనింగ్, పొల్యూషన్ కంట్రోల్ శాఖలతో సంయుక్తంగా రాత్రి వేళ ఆకస్మిక తనిఖీలు చేపడితేనే ఈ అక్రమ దందాకు అడ్డుకట్ట పడుతుందని స్థానికులు వాపోతున్నారు. లేదంటే ప్రభుత్వానికి ఆదాయ నష్టం, ప్రజలకు ప్రమాదాలు తప్పవని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఊక లారీలు రాత్రులే ఎందుకు పోతున్నాయి..**

**పన్ను ఎగవేత కోసమే ఈ కుంభకోణం..**

## దేవి శరన్నవరాత్రులకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలి

ఇల్లందు, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి) దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని 13వ వార్డులో వార్డు కౌన్సిలర్ దండు సారయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గ మాత అమ్మవారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని వార్డు కౌన్సిలర్ దండు సారయ్య కోరారు. శనివారం వార్డు కౌన్సిలర్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని ప్రతిరోజూ వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దుర్గామాతను భక్తిశ్రద్ధలతో ఆరాధించడం ద్వారా మనశ్శాంతి, సుఖసంతోషాలు కలుగుతాయని భక్తుల విశ్వాసమని వార్డు కౌన్సిలర్ దండు సారయ్య పేర్కొన్నారు. దుర్గామాత అమ్మవారిని కుటుంబ అనమేతంగా దర్శనం చేసుకొని, తీర్థప్రసాదాలు స్వీకరించి ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తులందరూ ఐకమత్యంతో, భక్తిభావంతో విజయవంతం చేయాలని కోరారు. అదేవిదంగా అమ్మవారు నేడు మొదటి రోజైనా శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి, 12వ తేదీ గాయత్రీ దేవి, 13వ తేదీ అన్నపూర్ణాదేవి, 14వ తేది కాత్యాయిని దేవి, 15వ తేదీ లలిత త్రిపుర సుందరి దేవి, 16వ తేదీ సరస్వతి దేవి, 17వ తేదీ శ్రీ మహా చండీ దేవి, 18వ తేదీ శ్రీ దుర్గాదేవి, 19వ తేదీ మహిషసుర మర్దిని, 20వ తేదీ శ్రీ రాజరాజేశ్వరి అలంకారాలలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు.



# నేటి నుంచే శ్రీ శరన్నవరాత్రుల వైభవం

**శక్తి ఆరాధనతో ఆధ్యాత్మిక చైతన్యం.. విజయదశమితో ధర్మానికి విజయకేతనం**

**శ్రీ వైష్ణవ సంప్రదాయంలో శ్రీ మహాలక్ష్మి ఆరాధనకు విశిష్ట స్థానం**

**మూల నక్షత్రం రోజున సరస్వతీ పూజ.. దుర్గాష్టమి, మహానవమి, విజయదశమికి ప్రత్యేక ప్రాధాన్యం**

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 10 ,( ప్రజాజ్యోతి ) సనాతన ధర్మంలో అత్యంత పవిత్రమైన పర్వదినాలుగా భావించే శ్రీ శరన్నవరాత్రులు నేటి నుంచి ప్రారంభమవుతున్నాయని ప్రముఖ జ్యోతిష్యులు, పురోహితులు, అధ్యాపకులు ఇందూర్తి ఆచార్య కళ్యాణ్ తెలిపారు. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి తొమ్మిది రోజులపాటు నిర్వహించే దేవీ నవరాత్రులు భక్తి, శక్తి, జ్ఞానం, ధర్మాచరణలకు ప్రతీకలని పేర్కొన్నారు. శ్రీ వైష్ణవ సంప్రదాయంలో శ్రీమన్నారాయణుని దివ్యపత్నియైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి అనుగ్రహాన్ని కోరుతూ, భగవన్నామస్మరణ, దివ్యప్రబంధ పారాయణం, ప్రత్యేక పూజలతో నవరాత్రులను ఆచరించడం విశిష్టమైనదని వివరించారు.

**శరన్నవరాత్రులు.. శక్తి ఆరాధనకు పవిత్ర సమయం**

శరదృతువులో వచ్చే ఈ పర్వదినాలు భారతీయ ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాల్లో విశిష్ట స్థానాన్ని పొందాయి. తొమ్మిది రోజులపాటు అమ్మవారి వివిధ రూపాలను ఆరాధించి, పదవ రోజున విజయదశమిని జరుపుకోవడం ఆనవాయితీ. దుర్గాదేవి శక్తికి, శ్రీ మహాలక్ష్మి ఐశ్వర్యానికి, సరస్వతీ దేవి విద్యాజ్ఞానాలకు ప్రతీకలుగా భక్తులు కొలుస్తారు. దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయాన్ని స్మరించుకుంటూ, మనలోని అహంకారం, అసూయ, కోపం వంటి దుర్గుణాలను జయించాలనే సందేశాన్ని నవరాత్రులు అందిస్తాయి.

**దేవీ మహాత్మ్యంలో అమ్మవారిని స్తుతిస్తూ..**

యా దేవీ సర్వభూతేషు శక్తిరూపేణ సంస్థితా।
నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః॥

అని ప్రార్థిస్తారు. సమస్త ప్రాణుల్లో శక్తి స్వరూపంగా కొలువై ఉన్న జగన్మాతకు నమస్కరిస్తున్నామని ఈ శ్లోకం తెలియజేస్తుంది.

**శ్రీ వైష్ణవ సంప్రదాయంలో మహాలక్ష్మి ఆరాధన**

శ్రీ వైష్ణవ సంప్రదాయంలో శ్రీ మహాలక్ష్మిని శ్రీమన్నారాయణుని దివ్యపత్నిగా, భక్తులపై కరుణ



చూపే తల్లిగా ఆరాధిస్తారు. అమ్మవారి అనుగ్రహం ద్వారా భగవంతుని కృపను పొందవచ్చనే విశ్వాసం శ్రీవైష్ణవ సిద్ధాంతంలో విశిష్టమైనది. నవరాత్రుల సమయంలో శ్రీ మహాలక్ష్మి ఆరాధన తోపాటు విష్ణు సహస్రనామ పారాయణం, దివ్యప్రబంధ పఠనం, భగవన్నామస్మరణ చేయడం ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తుందని ఆచార్య కళ్యాణ్ వివరించారు.

**అక్టోబర్ 16 నుంచి అమ్మవారి విశేష అలంకారాలు**

నవరాత్రుల సందర్భంగా ఆయా తిథులు, సంప్రదాయాలకు అనుగుణంగా అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి పూజిస్తారు. అక్టోబర్ 16, శుక్రవారం ఆశ్వయుజ శుద్ధ షష్ఠి సందర్భంగా శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకారంతో అమ్మవారిని ఆరాధిస్తారు. అక్టోబర్ 17, శనివారం ఆశ్వయుజ శుద్ధ సప్తమి, మూల నక్షత్రం సందర్భంగా శ్రీ సరస్వతీ దేవి పూజకు విశేష ప్రాధాన్యం ఉంటుంది. అక్టోబర్ 18, ఆదివారం ఆశ్వయుజ శుద్ధ అష్టమి, దుర్గాష్టమి సందర్భంగా శ్రీ దుర్గాదేవి ఆరాధన నిర్వహిస్తారు. అక్టోబర్ 19, సోమవారం ఆశ్వయుజ శుద్ధ నవమి, మహానవమి సందర్భంగా శ్రీ మహిషాసురమర్దిని దేవి ని పూజిస్తారు. అక్టోబర్ 20, మంగళవారం ఆశ్వయుజ శుద్ధ దశమి, విజయదశమితో శరన్నవరాత్రులు ముగుస్తాయి.

**మూల నక్షత్రం.. సరస్వతీ పూజకు ప్రత్యేకత**

మూల నక్షత్రం సందర్భంగా విద్యాదేవి సరస్వతిని ఆరాధించడం అనేక ప్రాంతాల్లో ఆనవాయితీగా వస్తోంది. విద్యార్థులు పుస్తకాలు, కలాలు, సంగీత వాయిద్యాలను అమ్మవారి సన్నిధిలో ఉంచి పూజిస్తారు. విద్య, కళలు, జ్ఞానాభివృద్ధి కోసం ప్రార్థిస్తారు. విద్యారంభ సమయంలో పఠించే ప్రసిద్ధ శ్లోకం..

సరస్వతి నమస్తుభ్యం వరదే కామరూపిణి।
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మే సదా॥

విద్యను ప్రారంభిస్తున్నానని, తన ప్రయత్నాలు సఫలీకృతం కావాలని సరస్వతీ దేవిని ప్రార్థించే ఈ శ్లోకం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని ఆచార్య కళ్యాణ్ తెలిపారు.

**★దుర్గాష్టమి, మహానవమి.. దుష్టశక్తులపై దైవశక్తి విజయం**

దుర్గాష్టమి రోజున దుర్గాదేవిని భక్తిశ్రద్ధలతో ఆరాధించి, మహానవమి రోజున మహిషాసురమర్దిని స్వరూపాన్ని పూజిస్తారు. మహిషాసురుడిపై అమ్మవారు సాధించిన విజయాన్ని స్మరించుకుంటూ ధర్మం, ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని ఈ పర్వదినాలు సందేశమిస్తాయి. ఆలయాల్లో ప్రత్యేక అర్చనలు, కుంకుమార్చనలు, పారాయణాలు నిర్వహించడం తోపాటు ఇళ్లలోనూ భక్తులు అమ్మవారిని పూజిస్తారు.

**విజయదశమి.. ధర్మవిజయానికి ప్రతీక**

అక్టోబర్ 20న జరుపుకునే విజయదశమి పర్వదినం దుష్టశక్తులపై దైవశక్తి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీక. మహిషాసురుడిపై దుర్గాదేవి విజయం, రావణాసురుడిపై శ్రీరాముని విజయం ఈ పండుగ ప్రాశస్త్యాన్ని తెలియజేస్తాయి. నూతన విద్యాభ్యాసం, అక్షరాభ్యాసం, వృత్తి సంబంధిత కార్యక్రమాలు ప్రారంభించేందుకు ఈ రోజును శుభప్రదంగా భావిస్తారు.

**శమీవృక్ష పూజ.. విజయానికి శుభసంకేతం**

విజయదశమి రోజున శమీవృక్షాన్ని పూజించడం, శమీ ఆకులను బంగారానికి ప్రతీకగా భావించి పెద్దలకు అందించి ఆశీర్వాదాలు పొందడం అనేక ప్రాంతాల్లో సంప్రదాయంగా కొనసాగుతోంది. పాండవులు తమ ఆయుధాలను శమీ వృక్షంపై భద్రపరిచిన ఇతిహాస గాథ ఈ ఆచారంతో ముడిపడి ఉంది.

శమీ శమయతే పాపం శమీ లోహితకంటకా।
ధారిణ్యర్జునబాణానాం రామస్య ప్రియవాదినీ॥

అనే శ్లోకంతో శమీ వృక్షాన్ని ప్రార్థిస్తారు. శమీపూజ శుభానికి, విజయానికి సంకేతంగా భావించబడుతుందని ఆయన వివరించారు.

**భక్తి, జ్ఞానం, ధర్మాచరణే నవరాత్రుల సందేశం**

నవరాత్రులు కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా ఆధ్యాత్మిక చింతనకు, సేవాభావానికి, సత్ప్రవర్తనకు మార్గం కావాలని ఇందూర్తి ఆచార్య కళ్యాణ్ సూచించారు. భగవన్నామస్మరణ, దానధర్మాలు, గురువుల పట్ల గౌరవం, పెద్దల ఆశీర్వాదాలు, విద్య పట్ల ఆసక్తి మనిషి జీవితాన్ని సార్థకం చేస్తాయని తెలిపారు. శ్రీమన్నారాయణుని అనుగ్రహం, శ్రీ మహాలక్ష్మి కటాక్షం, సరస్వతీ దేవి జ్ఞానప్రసాదంతో ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, విజయాలు కలగాలని ఆకాంక్షించారు.



ఆచార్య కళ్యాణ్.
నిర్మల్ ,
ప్రజాజ్యోతి స్టాపర్

## బతుకమ్మ, దుర్గా నవరాత్రుల ఉత్సవాలు సంప్రదాయంగా నిర్వహించుకోవాలి

**ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్**

ఖానాపూర్ అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి ) ఆడపడుచులకు అత్యంత ప్రీతిపాత్రమైన బతుకమ్మ ఉత్సవాలను సంప్రదాయంగా నిర్వహించుకోవాలని నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్ అన్నారు భగవంతుని ఆరాధించే పువ్వులను సైతం పూజించే సంప్రదాయం ఒక్క (హిందువుల) హైందవ మతంలోనే ఉందని ప్రకృతిని ఆరాధిస్తూ ప్రకృతిలో పూసిన తీరొక్క పూలను ఒకటిగా చేర్చి మమ్మల్ని ఆరోగ్యంగా







సుఖశాంతులతో బతికించు అంటూ జరుపుకునే పండగే బతుకమ్మ అని అన్నారు ఆడపడుచులు ప్రత్యేకంగా అత్తవారింట్లో ఉన్నవారు తల్లి గారి ఇంటికి అంటే అమ్మ వాళ్ళ ఇంటికి వచ్చి బతుకమ్మ ఆడుకోవడం సాంప్రదాయం. తెలంగాణ సంస్కృతిని అద్దం పట్టేలా పల్లె ప్రాంతాల నుండి ప్రపంచ దేశ విదేశాల్లో ఈ తెలంగాణ సంస్కృతి సంప్రదాయ పండగను జరుపుకునే ఈ పండగ మన ప్రాంతంలో ఘనంగా జరుపుకోవాలని చైర్ పర్సన్ అంకం మౌనిక అన్నారు అదేవిధంగా భక్తి శ్రద్ధలతో దసరా నవరాత్రుల్లో వచ్చే బతుకమ్మతో పాటు మరో కోరికలు తీర్చే దుర్గమ్మ దేవి నవరాత్రులు సైతం జరుపుకోవాలని దీంతో ఆడపడుచులకు బతుకమ్మ దుర్గమ్మల ఆశీస్సులు మెండుగా కలుగుతాయని, ఖానాపూర్ పట్టణంలో దుర్గా నవరాత్రులకు మండపాలు వేసి దుర్గా దీక్షలు చేపట్టి నవరాత్రుల్లో రోజుకొ విధంగా వాడవాడల్లో ప్రత్యేక పూజలతో పాటు కుంకుమార్చనలు అన్నదానాలు భక్తి భావాలతో భజనలు జరుపుకుంటూ అమ్మవారిని సైతం నిమజ్జనం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించుకొని తమ సౌభాగ్యాలకు మేలు కలగాలని కోరుకోవాలన్నారు బతుకమ్మ,దుర్గ ఉత్సవాల సందర్భంగా పట్టణంలో మున్సిపల్ శాఖ పరంగా తగు విధమైన సదుపాయాలను ఏర్పాటు చేస్తామని పండగలను అత్యంత వైభవంగా ప్రశాంతంగా నిర్వహించుకొని ఖానాపూర్ మున్సిపల్ పట్టణానికి వన్నె తేవాలని ఈ సందర్భంగా బతుకమ్మ దుర్గ నవరాత్రుల శుభాకాంక్షలు మున్సిపల్ చైర్పర్సన్ అంకం మౌనిక మహేందర్లు తెలిపారు.

## అన్ని దానాల్లో.. అన్నదానమే మిన్న

**అమావాస్య వేళ "అయ్యప్ప" భక్తుల సేవా సంకల్పం!**

నాగర్ కర్నూల్ అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి బ్యూరో) భక్తి మార్గంలో సేవా భావాన్ని పెంపొందిస్తూ, అన్ని దానాల్లో అన్నదానమే, నిన్న స్ఫూర్తితో అఖిలభారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో శనివారం అమావాస్య సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమితి ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీపురం రోడ్డులో భక్తులకు




అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. అయ్యప్ప స్వామి భక్తుల్లో ఆధ్యాత్మిక చింతనతో పాటు సేవా దృక్పథాన్నిపెంపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్నినిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆకలితో ఉన్నవారికి అన్నం అందించడం పవిత్రమైన సేవగా భావిస్తూ, భక్తి, సేవ, సమాజ శ్రేయస్సు అనే ఆశయాలతో సమితి కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు సమితి ప్రతినిధులు స్పష్టం చేశారు . అమావాస్య పర్వదినాన నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు ఎంతో నిష్ఠ భక్తి శ్రద్ధలతో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్, వైస్ చైర్మన్ బాదం రమేష్ ,సమితి జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ గురుస్వామి, తెలంగాణ రాష్ట్ర కోశాధికారి పుట్ట నరేందర్ గురుస్వామి, గురుస్వాములు అనిల్, ముచ్చింతలఆంజనేయులు, లక్ష్మణ్, సందు మురళి, మల్లిపెద్ది చంద్రశేఖర్, రవి, సునీల్ , రాజేష్, మధు, భవాని భాయి, ప్రశాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులపై ఆగ్రహించిన ఆదివాసి గిరిజనులు

**కించపరచారన్న నేపంతో దాడి... పోలీసు జీపు ధ్వం సం**

**సీఐతో సహా ఓ ఏ ఎస్ ఐ మరో ముగ్గురు పోలీసుల కు గాయాలు**

**అటవీ బేస్ క్యాంపు సి బ్బందికీ దేహశుద్ధి**

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 10,(ప్రజా జ్యోతి): పోలీసులపై ఆదివాసి గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేశారు తమపై దురుసుగా ప్రవర్తించి తమ జాతిని కించపరచాలని ఆగ్రహంతో నేరుగా దాడికి దిగారు వాహనంను పూర్తి ధ్వంసం చేసి








పోలీసులను తీవ్రంగా గాయపరిచారు. పోలీసు వహానం పై రాళ్లు, కర్రలతో దాడి చేశారు. వాహనం నుం చి లాగి చితక బాదారు. పోలీసులకు సహకరించిన ఇ ద్దరూ అటవీ శాఖ బేస్ క్యాం పు సిబ్బందికి సైతం దేహశు ద్ధి చేశారు.ఆదిలాబాద్ జిల్లా మారుమూల సిరికొండ మం డలం వాయిపేట గ్రామంలో పోలీసులపై ఆదివాసి గిరిజ నులు దాడి చేశారు. ఆది వాసి గిరిజ నులపట్ల కించ ప రిచే వ్యఖ్యలు చేసినందుకు ఈ దాడి జరిగినట్లు ప్రధాన కారణంగా తెలుస్తోంది. దా డిచేసిన వాయిపేట గ్రామ స్తుల కథనం ప్రకారం వివ రాలు ఇలా ఉన్నాయి. శుక్ర వారం గ్రామ సమీపంలో ని వసిస్తున్న ఓ మహారాజ్ ను గంజాయి సాగు చేస్తున్నా డంటూ పోలీసులు ఆయను పట్టుకొని తీసుకెళ్లారు. ఆ యన వద్ద ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకుని కేసున మోదు చేసి అరెస్టు చేసి రి మాండ్ సైతం తరలించారు. ఇదిలా ఉండగా మరుసటి రోజు శనివారం ఇచ్చోడ రూ రల్ సీఐ రమేష్ సిరికొండ ఐఎస్ఐ జాదవ్ బలిరాం, పోలీసు సిబ్బంది శివప్రసా ద్, సిఐ గన్ మెన్ గంగారాం వాయిపేట్ గ్రామానికి విచా రణనిమిత్తం వెళ్లారు. వా యిపేట గ్రామానికి చేరుకు న్న కొద్దిసేపు ఆగి సీఐ, ఏ ఎ స్ ఐ అక్కడ ఉన్న ఆదివాసి గిరిజన యువకులను గం జాయితో పట్టబడిన మహా రాజ్ గురించి విచారించే క్ర మంలో వారి పట్ల దురుసు గా ప్రవర్తిస్తూ కించపరిచే వి ధంగా వ్యాఖ్యలు చేసి మ హారాజు నివసించే ప్రాంత మైన బంగారిగూడ ప్రాంతా నికి విచారణ నిమిత్తం వె ళ్లారు. ఈ కార్యక్రమాన్ని ముగించుకొని తిరిగి వస్తుం డగా వాయిపేట లో ఆది వాసి గిరిజన యువకులు, కొందరు మహిళలు సిఐ ని నిలదీసేందుకు కాపు కాసి ఉ న్నారు. ఈ విషయాన్ని పసి గట్టిన సీఐ వాహనాన్ని డ్రై వర్ చాకచక్యంగా తప్పించు కు నేందుకు మరో మార్గం గుండా కుంటగూడా గ్రామం వైపు వాహనాన్ని వేగంగా తీ సుకెళ్లాడు. ఇది గమనించిన వాయుపేటి గ్రామానికి చెంది న మహిళలు, యువకులు వారు పారిపోతున్నారని ఆ వాహనాన్ని వెంబడించారు. కుంట గూడ గ్రామ సమీపం లో మరో దారి ఆయనకు తె లియకపోవడం వల్ల అక్కడే వాహనాన్ని నిలిపివేశారు. సీఐ, సిబ్బంది జీబు నుంచి బయటకు రాకుండా జీపు డోర్లకు లాకులు వేసి లోపలే ఉండిపోయారు. ఆగ్రహిం చి న యువకులు కర్రలతో రాళ్ల తో వాహనంపై దాడి చేసి ధ్వంసం చేశారు. దీంతో వా హనం నుంచి బయటకు వ చ్చిన సీఐ, సిబ్బంది మళ్లీ ఆ యువకుల పట్ల దురుసుగా, కించపరిచే విదంగా ప్రవ ర్తించారు. దీంతో మళ్లీ ఆగ్ర హించిన ఆ యువకులు సి బ్బంది తో సహా సీఐని తీవ్రం గా కొట్టారు. సిఐ రివాల్వర్ ను లాక్కునే ప్రయత్నం చే శారు. నన్ను చంపండి కానీ రివాల్వర్ ను ఏమాత్రం ము ట్టుకోవద్దని ప్రాదేయ పడి వే డుకోవడంతో వదిలేశారు. వారిని తీవ్రంగా కొట్టి వాయి పేట గ్రామానికి తీసుకొచ్చా రు. ఒక ఇంటి వద్ద కూర్చో బెట్టి ఎస్పీ కి ఫోన్ చేశారు. ఎస్పీ అఖిల్ మహాజన్ కు జరిగిన సంఘటనను ఆది వాసి గిరిజనులందరూ వివ రించారు. సిఐని సిబ్బందిని ఎందుకు కొట్టాల్సి వచ్చిందో పూర్తిగా వివరించారు. ఇక నుంచి అలా జరగకుండా చూస్తానని, వారిని వదిలే యండి అని అని ఎస్పీ హా మీ ఇవ్వడంతో వెంటనే వా రిని వదిలేశారు. అప్పటికే వాయిపేట్ గ్రామానికి చేరు కోవడానికి పెద్ద ఎత్తున చేరు కున్న పోలీసు బలగాలు సై తం వెనక్కి మళ్లాయి.దీంతో పరిస్థితి సద్దుమ ణిగింది. గా యాలైన సిఐ రమేష్ని, ఏ ఎ స్ ఐ జాదవ్ బలిరాం సిబ్బం ది శివ ప్రసాద్, బీంరావు, గంగారాం లను పోలీసులు ఆదిలాబాద్ రిమ్స్ కు చికి త్స నిమిత్తం తరలించారు. ధ్వంసమైన పోలీసు వాహ నాన్ని సిరికొండ పోలీస్ స్టేష న్ కు తరలించారు. ఇదిలా ఉండగా దీనికి ముందు ఆది వాసి గిరిజనుల సమాచా రాన్ని పోలీసులకు చేర వే స్తున్నారని నేఫంతో ఇద్దరు అటవీ శాఖకు చెందిన బేస్ క్యాంపు సిబ్బందికి కూడా దే హశుద్ధి చేశారు. బేస్ క్యాం పు సిబ్బంది నవీన్, సూర్య కాంత్ లను కూడా ఆ ఆది వాసి గిరిజనులు దేహ శుద్ధి చేసి వదిలేశారు.

## హైదరాబాద్ నుంచి మూడు బుల్లెట్ ట్రైన్ల కారిడార్లు



మొదటిపేజీ తరువాయి..

ప్రారంభమవుతుందని అశ్విని వైష్ణవ్ తెలిపారు. అలైన్‌మెంట్ ఫిక్స్ అయిన తర్వాత భూసేకరణ చేపడతామని స్పష్టం చేశారు. ప్రతిపాదనలు లేకుండా భూసేకరణ చేపట్టడం చట్టవిరుద్ధమని, హైస్పీడ్ బుల్లెట్ ట్రైన్ పేరుతో ఎవరైనా భూమిని సేకరిస్తే అది ఉల్లంఘన కిందకు వస్తుందన్నారు. అలైన్‌మెంట్ ఫిక్స్ అయిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతిపాదనలు పంపుతామని పేర్కొన్నారు. అయితే బుల్లెట్ ట్రైన్ మార్గానికి సంబంధించి పొలాల్లో మార్కింగ్ పనులు చేపట్టడంతో రైతులు ఆందోళనలు చేపడుతున్నారు. భూములు కోల్పోతామోనని రైతులు భయాందోళనకు గురవుతున్నారు. అంతేకాకుండా అలైన్‌మెంట్, మార్కింగ్ ప్రక్రియపై స్పష్టత లేకపోవడంతో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయాన్ని రైల్వేశాఖ మంత్రి దృష్టికి కిషన్ రెడ్డి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అలైన్‌మెంట్ ఖరారు అయిన తర్వాత ప్రభుత్వాలు, రైతులకు పూర్తి సమాచారం అందిస్తామని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అశ్విని వైష్ణవ్ తెలిపారు. అటు సూర్యాపేట మీదుగా బుల్లెట్ రైలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రాథమికంగా రూపొందించిన అలైన్‌మెంట్‌లో సూర్యాపేటను చేర్చినప్పటికీ.. ఆ తర్వాత మార్పులు చోటుచేసుకున్న విషయాన్ని రైల్వేశాఖ మంత్రికి కిషన్ రెడ్డి వివరించారు. కాగా హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు బుల్లెట్ రైలు కారిడార్ ఏపీ మీదుగా వెళ్లనుంది. దీంతో ఏపీ ప్రజలకు కూడా ప్రయోజనం చేకూరనుంది.

## కిటకిటలాడుతున్న బస్టాండ్‌లు

మొదటిపేజీ తరువాయి..

నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లేందుకు బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు అంటున్నారు. గంటల తరబడి బస్టాండ్‌లోనే వేచి ఉండాల్సివస్తోందని వాపోతున్నారు. మరిన్ని బస్సులు నడిపి తమను గమ్యస్థానాలకు చేర్చాలని ప్రయాణికులు కోరుతున్నారు. ప్రజలు ఇబ్బందులు లేకుండా 7 వేల ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.జేబీఎస్ నుంచి ఈ నెల 10 నుంచి 13 వరకు సాధారణ సర్వీసులతో పాటు రోజుకు వంద, 16, 17, 18 తేదీల్లో 300 నుంచి 400 అదనపు సర్వీసుల ద్వారా ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చనున్నట్టు పికెట్ డిపో మేనేజర్ శ్రీనివాస్‌రావు తెలిపారు. ఎంజీబీఎస్ నుంచి రోజూ 3400 సర్వీసులను ఆర్టీసీ నడుపుతుండగా పండగ నేపథ్యంలో మరో 1000 బస్సులను అదనంగా నడపాలని ఆర్టీసీ ప్రణాళికలు రూపొందించింది. ఆర్టీసీ బస్సులు సరిపోకపోవడంతో ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా వారు అందిన కాడికి దండుకుంటున్నారు.

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ

మొదటిపేజీ తరువాయి..

కనువిందు చేస్తాయ్. పెళ్లైన పడతులు పుట్టింటికి వచ్చి ఆనందంగా జరుపుకునే పండుగ ఇది. ఇళ్ల ముంగిళ్లలోనూ ఆలయాలు కూడళ్ల వద్దా, చెరువు గట్టల వద్దా బతుకమ్మలను ఒక్క చోటుకు చేర్చి పాటలు పాడి నృత్యాలు చేస్తారుహైదరాబాద్‌లోని రవీంద్రభారతి, శిల్పారామంతో పాటు వరంగల్, హనుమకొండ, సంగారెడ్డి, మెదక్, కరీంనగర్ తదితర చోట్ల పెద్ద సంఖ్యలో మహిళలు, చిన్నారులు ఒక్క చోట చేరి తీరొక్క పూలతో బతుకమ్మను అందంగా పేర్చి చప్పట్లు కొడుతూ చుట్టూ తిరుగుతూ ఆడి పాడారు. బతుకమ్మ నిర్వహణ కోసం పురపాలక, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. పండగ జరిగే ప్రాంతాలు, ఘాట్లు, మైదానాలకు వెళ్లే రహదారుల మరమ్మతుతో పాటు విద్యుత్, తాగునీరు అందుబాటులో ఉంచారు. మెదక్ జిల్లాలో పలు గ్రామాలలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ కోదండ రామాలయం, బాలాజీ మఠం, హౌసింగ్ బోర్డు తదితర కాలనీల్లో మహిళలు, చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, వాటి చుట్టూ చేరి బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా ఆడి పాడారు.

కాగా భాద్రపదమాసం అమావాస్య తో మొదలయ్యే బతుకమ్మ పండుగ ఆశ్వయుజమాసం అష్టమితో ముగుస్తుంది. తొమ్మిది రోజుల పాటూ వైభవంగా సాగే పూల పండుగలో ఏ రోజు ఏ బతుకమ్మను పూజిస్తారు, ఏ నైవేద్యం సమర్పిస్తారు. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మకు నువ్వులను పొడి చేసి పంచదార వేసి కలిపి నైవేద్యంగా సమర్పిస్తారు. 11న రెండో రోజు అటుకుల బతుకమ్మ - పేరుకితగ్గట్టుగానే అటుకులతో నైవేద్యం తయారు చేస్తారు. అటుకులను నానబెట్టి కొద్దిసేపటి తర్వాత నీరు ఓడ్చి ఓ గంట ఎండనివ్వాలి. ఆ తర్వాత ఆ పాన్ లో నెయ్యి వేసి డ్రై ఫ్రూట్స్ వేయించుకుని దాన్ని పక్కకు తీసి బెల్లం తురుము వేయాలి. అది పాకంగా మారిన తర్వాత స్టౌ ఆఫ్ చేసి అందులో అటుకులు వేసి కలపాలి. అటుకులు నైవేద్యం సిద్ధం అయినట్టే. 12న మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ - ముద్దపప్పుని నైవేద్యంగా పెడతారుయ. కందిపప్పు ప్రెజర్ కుక్కర్‌లో వేసి... నీళ్లు పోసి, దంచిన జీలకర్ర, కరివేపాకు, నూనె, పసుపు, వేసి ఉడికిస్తారు. సరిపడా ఉప్పు వేసి నైవేద్యం పెడతారు. 13న నాలుగో రోజు నానేబియ్యం బతుకమ్మ - ఈ రోజు బెల్లం పరమాన్నం నివేదిస్తారు. ఐదో రోజు అట్ల బతుకమ్మ - పేరుకి తగ్గట్టుగానే అట్లు నైవేద్యంగా సమర్పిస్తారు. ఆరో రోజు అలిగిన బతుకమ్మ - ఈ రోజు అమ్మవారికి నైవేద్యం సమర్పించరు. ఏడో రోజు వేపకాయల బతుకమ్మ - సకినాల పిండితో వేపకాయలు చేసి వాటిని నివేదిస్తారు ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ - బియ్యంపిండితో వెన్నముద్దలు తయారు చేసి బతుకమ్మకు నైవేద్యంగా సమర్పిస్తారు. బియ్యంపిండిని ఉడికించి ..వాటిని ఉండలుగా చేసి.. వాటిని బ్రౌన్ కలర్ వచ్చేవరకూ వేయించి..బెల్లం పాకంలో వేస్తారు. బతుకమ్మ పండుగలో ఆఖరి రోజైన తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ - ఈ రోజు మరింత పెద్ద పరిమాణంలో బతుకమ్మను తయారు చేస్తారు. పండుగలో ఆఖరి రోజు కావడంతో సంబరాలు మరింత వైభవంగా జరుపుకుంటారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967